Reg. No. M. 4479.

విడిపత్రిక 3 అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO.

WEEKLY EDITION

Vol. 36. | Andhra Patrika Madras, Sunday, 30-1-44. స్వభానుసం॥ మాఘ శు॥ పంచమి | No. 21

తప్పులుదిద్దుకోవలసినది ప్రభుత్వమే

రాజీ సూచన చేయవలసినది వారే

మహాత్ముడు క్రిప్పుకు చెప్పినదేమి?

శ్రీ సరోజినీదేవి ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 26:—

"ప్రధాన విషయములమీద రాజీలేదు. ప్రభుత్వం వాంఛించితే ప్రతిష్టంభనము పరిష్కారం కాగలదు. దేనుకటి తప్పిదములను దిద్దుకోటానికి ప్రభుత్వానికిది మంచి అవకాశం. మేము చేయవలసిన సూచనలను చేసినాము."

"ఆగస్టు 9-వ తేదీన అరెస్టులు జరుగుతవని మే మెవ్వరమూ అనుకోలేదు. అరెస్టులగురించి వున్న వదంతులను గాంధిజీకూడా విశ్వసింపలేదు. ఎంచేతనంటే అప్పటి కింకా ఆయన రాజీవిషయమై రాజప్రతినిధికి రాస్తూవున్నాడు. రాజీప్రయత్నములు విఫలమైన తరువాతనే ఏదైనా చర్య తీసికోవటము జరిగేది. వర్కింగుకమిటీ సమావేశంలో ఇది ఈవిధంగా చేయాలి అని మేము చర్చించలేదు." అని శ్రీమతి సరోజినీదేవిగారు గత మంగళవారంనాడు జరిగిన పత్రికవిలేఖరుల గోష్ఠిలో తెలియచేసినారు.

గత ఉపవాసానంతరం బి. సి. రాయ్‌గారు దేశంలో జరుగుతున్న ప్రచారం గురించి ప్రశ్నింపగా గాంధీజీ ఇలా గన్నారు. "యాభై సంవత్సరాల కాలం అహింసను బోధించి, సాధనచేసి, ఈ నా జీవితాదర్శములను నాశనము చేయుదునా?" అని చెప్పినారు.

ప్రసంగం వివరాలు

"కాంగ్రెసు నాయకులను విచారించండి. వాళ్లమీద మోపబడిన నేరములకు ముఖాముఖీన వారేమి సమాధానం చెప్పేదరో చూడండి" అని అడవలసిందే గాని "దయచేసి వారిని వదలి పెట్టండి" అని ప్రజల పక్షమున ప్రభుత్వాన్ని ప్రార్థేయ పడడం అవమానకరమని నేను పత్రికా ప్రతినిధుల సభలో కాంగ్రెసు వర్కింగు కమిటీ సభ్యురాలు శ్రీమతి సరోజినీదేవి ప్రకటించినది. (ఈ సభ తాలూకు కొన్ని వివరములను ఈ వరకే "ఆంధ్రపత్రిక" ప్రచురించినది).

కాంగ్రెసువాయకులు వెలుపల వున్నపుడు వారిని అంతగా వ్యతిరేకించినమిత్రులు ఇంత దయతో ఈనాడు వారిని విడుదల చేయుమని అర్థించ పలిలేదని ఆమె ఆమిత్రులను బ్రతిమాలుకున్నది.

నిష్పక్షపాతులైన బ్రిటిషు న్యాయమూర్తుల ఎదుట తను నిల్చి విచారింపబడడానికి సంసిద్ధంగా వున్నట్లు ఆమె తెలియజేసింది. ఇక్కడివారిచే విచారణకూడదనీ, అక్కడివారు పక్షపాతరహితంగా వుండురని తన విశ్వాసమనీ ఆమె ప్రకటించినది.

స్వేచ్ఛను ప్రేమించుటనేరమా?

స్వేచ్ఛను ప్రేమించుట నేరమైతే, పైనా, తెదిరిన స్వాతంత్ర్య పిపాసులను దేశములతో బాటుగా కాంగ్రెసు వర్కింగ్, కమిటీ నేరమే చేసిందని శ్రీమతి సరోజినీదేవి నుడివెను.

'ధర్మాచరణమో లేక మరణమో శ్రేయోదాయకము'ని గాంధీజీ పలికిన పలుకులకు అహింస పాలి మేరలోపుగనే ప్రజలు కర్తవ్యపరాయణులుకావలెనని మాత్రమే తాత్పర్యమని ఆమె వెల్లడించెను.

అస్థిరచిత్తుల సంఖ్య హెచ్చింది

దేశంలో అస్థిరచిత్తుల సంఖ్య హెచ్చిందనీ, అందుకు కారణం వారెన్నడూ స్థిరచిత్తులై వుండకపోవడ మేనని, దేశంలో గత పదినెలలుగా తనుజేసిన పరిశీలన తనకు బోధపడినదని శ్రీమతి సరోజినిదేవి ఒక విలేఖరిప్రశ్నకు సమాధానంగా పలికెను.

దేశంలో ఆకలి, అకాలమరణం, వ్యాధి అన్నీ తాము జైలుకు వెళ్లినప్పటికంటె చాలా అధికమైనవని ఆమెచెప్పింది. తప్పు దారిబట్టి వ్యవహర్తలు నడిచినందువల్లనే అరిష్టంగా జరిగిందని ఆమెనూహించింది.

దేశంలోని ఆహార పరిస్థితి, బ్రహ్మాండంతం అన్నీ కలిసి లోకప్రసిద్ధమై వెలసిన బ్రిటిష్ ప్రభుత్వ ప్రతిష్ఠను చాలవరకు కూలద్రోసినదని ఆమె నుడివెను.

కర్తవ్యం

మునుపటి తప్పిదములను పరిజేసుకొని సరియైనదారికి ప్రభుత్వం రావడానికి ఇదే సమయమని శ్రీమతి సరోజినీదేవి సూచించినది. ప్రభుత్వం గనక తలచుసంటే తప్పక ప్రతిష్టంభనను పరిష్కరించ గలదని ఆమె అభిప్రాయపడినది.

"మేము మాపైపునుంచి సమాధానమార్గాన్ని సూచించితిమి. గాంధీజీని ఇతరులతో కలిసి సంభాషింపనిస్తే, వర్కింగ్ కమిటీ సభ్యులతో కలిసి మాట్లాడనిస్తే, వారి అభిప్రాయములను ఆయన తెలుసుకోడానికి దేశంలో ఏ మి జరుగుతున్నదీ తన మనసుకు పట్టించుకోడానికి ఆయనకు అవకాశం ఇస్తే, తగాదా పరిష్కారానికి అనుకూల్యం ఏర్పడవచ్చును" అని ఆమె స్పష్టీకరించింది.

గాంధీజీ క్రిప్పుకు ఏమి చెప్పారు?

క్రిప్సు రాయబారాలప్పుడు గాంధీజీ క్రిప్సుగారికి ఏమి చెప్పెను, అనే విషయమై చాలా చాలా ఊహాగానం జరిగింది కాని ఇప్పుడు సరోజినీదేవిగారు అసలు సంగతిని బయటపెట్టినారు. గాంధిజీ క్రిప్సుతో ఇలా అన్నారట ఛలోక్తిగా.

"భారతీయుల మనస్సును మార్చడానికి ఈ సూచనలను తెచ్చిన మీరు చాలా క్రూరాత్ములు".

జపాన్ దాడివలని భయం కొంతవరకు ప్రజలకు తగ్గింది గాని, ప్రభుత్వంలో వారికి దివరకే మైనా విశ్వాసం వుండివుంటే, అదికాస్తా పోయిందనీ, వారి మనసులు మునుపటకంటె ఎక్కువగా కమిలిపోతున్నవనీ, వారిభావములు మరింత ద్వేషపూరితములైనవనీ ఆమె ప్రకటించింది.

కాంగ్రెసు సంకల్పం

"మమ్ములను అరెస్టుచేసినపుడు మహాత్మా గాంధికంటె ఎక్కువ చక్కితులైన వారెవరు లేర"ని శ్రీమతి సరోజినిదేవి తెలియజేసింది. ఆగస్టు 9 వ తేదీ అనంతరం అరెస్టులు జరుగుతవని కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యులు అనుకోలేదట. అరెస్టు వదంతి తెలియవచ్చిందని తన అంటే, మౌలానా ఆజాద్, సర్దార్ వల్లభాయి గారలు నమ్మలైరి. వైస్రాయికి తను ఇంకా జాబు వ్రాయలేదు గనుక, లేఖలోని సంప్రదింపులసూచన భగ్నమైన వెనకగాని కాంగ్రెసుచర్య ఇదమిత్థమని నిర్ణయం కాదు గనక అరెస్టు వదంతిని గాంధీజీ విశ్వసించలేదు. సంప్రదింపులు భగ్నమైనపిదప కాంగ్రెసు చర్యను గాంధీజీయే నిర్ణయించవలసివుండెను.

పండిత జవహర్ లాల్ నెహ్రూ, మౌలానా ఆజాద్ గార్లకు అరెస్టు అనంతరం వీడ్కోలిచ్చి పంపుతూకూడా, శ్రీమతి సరోజినిదేవి సమక్షంలో, తను యెంతమాత్రం తొందరపడి ప్రవర్తింపదలచుకోలేదని గాంధీజీ వారిద్దరితో చెప్పినాడట.

"నీవు క్రూరుడవు"—క్రిప్సుతో గాంధి

క్రిప్సుతో గాంధీజీ సంభాషించినపుడు, 'నీవు చాల క్రూరాత్ముడవు. భారతీయుల మతం మార్చడానికి ఈప్రతిపాదనలను తీసుకొచ్చావా?' అని ఆయన అన్నాడని శ్రీమతి సరోజినీదేవి వెల్లడిజేసింది. అంతే, దరిమిలాన ఎప్పుడూ కాంగ్రెసు వర్కింగు కమిటీ అభిప్రాయములను మార్చడానికి గాంధీజీ ప్రయత్నించలేదని ఆమె స్పష్టీకరించింది.

క్రిప్సు పదిమందితో పదిమాటలు చెప్పాడు; భిన్న రాజకీయపక్షవాదులైనప్పటికి భారతీయులు అందరు కలిసి ఒకరితో ఒకరు సంగతులు చెప్పకుంటారని క్రిప్సుగారనెనా? అని ఆమె ఈ విధంగా తెలియజేసింది. "ఇంగ్లండులోని రాజువలె వైస్రాయివుండి, కాబినెట్ పద్ధతితో కేంద్రప్రభుత్వం నడుస్తుందని క్రిప్సు మొదట స్పష్టంగా తెలియజేశాడు ...అతి ర్వాత అతడు ప్రకటించినదానిలో అనేక సత్యమూరములైనసంగతు లున్నవి...మొదట కాబినెట్ అని చెప్పినా చివరకు కాంటీన్లు (సోల్జర్ల వసతిగృహనిర్వహణం) అప్పజెప్పతా మన్నారు."

పచ్చి అబద్ధం

నర్మోక్తుల ద్వారాగాని, నిమేషమాత్రమున కనుసైగచేతగానీ, మరేవిధమైన చిహ్నంవల్లగానీ దౌర్జన్యమునకు గాంధీజీ ప్రోత్సాహ మివ్వలేదని ఆమె ప్రకటించింది. గాంధీజీపై అట్టిఆరోపణను చేసేవారు వ్యక్తులో, ప్రభుత్వమో, పార్టీలో ఎవరే కానియండి, పరువుమైనపలుకును పలుకవలసినస్తే, పచ్చి అబద్ధాలు చెబుతున్నారని ఆమె తెలియజేసింది.

నిరశనవ్రతం అనంతరం గాంధీజీ డాక్టర్ బి. సి. రాయ్‌తో అన్నాడట: "50 ఏండ్లు అహింసాతత్త్వంబోధించి, ఆదరించి, నా జీవితసాధనను ఇప్పుడు నాశనంచేసుకుంటానా?"

సర్ తేజబహదూర్ సప్రూ, డాక్టర్ జయకర్, శ్రీ రాజగోపాలాచారి గార్లను గాంధీజీని ఎందుకు చూడనివ్వలేదని ఆమె ప్రభుత్వాన్నుద్దేశించి ప్రశ్నించింది.

మళ్లీ గాంధీజీ నిరశనవ్రతం?

గాంధీజీ స్లూయిస్ ఇంజెక్షను పుచ్చుకొని, తీవ్ర నారింజరసం బాగా తాగి నిరశనవ్రతం నడిపాడని జరిగిన ప్రచారం కేవలం మతిచెడి ప్రేలేవారు చేసే ప్రచారమనీ, అది అత్యంత నిందాస్పదం, ఈర్ష్యాపూరితమనీ ఆమె ప్రకటించింది.

శునకముల అరుపులకు స్వరాజ్యరథం ఆగుతుందా?

మహాత్మాగాంధీ తదితరులు జైలులోలోపుండగా వాళ్లపై అసత్యారోపణలు ఎన్ని చేస్తే ఏం? శునకములు ఎన్ని అరుపులు అరిచినా స్వరాజ్యరథం కొండలెక్కి మరింత పైపైకి పోతూనే వుంటుందని శ్రీమతి సరోజినీదేవి ప్రకటించింది. శునకములు ఏరంగుకు చెందినవైనా కావచ్చును. తెల్ల, నల్ల, ఆకుపచ్చ, పసుపుపచ్చ, ఏవర్ణంగల శునకమైనా ఒకటే.

జాతీయోద్యమాన్ని భారతీయులే నిర్వహించడానికి ప్రయత్నించడం హేయమని ఆమె ప్రకటించింది.

"కాంగ్రెసుపద్ధతి గిట్టనివాడుచేసేమార్గాన్ని అవలంబించి చేరినైతే దేశీయుల మన్ననను పొందవచ్చునని ఆమె హెచ్చరించినది.

చంచలస్వభావులకు గత్యంతరం లేదని ఆమె నుడివెను.

హిందూ-ముస్లిం సమస్య: చరిత్రప్రభావం

చారిత్రకప్రభావంచేత, పరిస్థితుల ఒత్తిడి మూలంగా హిందూ-ముస్లిం సమస్య పరిష్కారం కాగలదని శ్రీమతి సరోజినీదేవి అశించింది. హిందూ-ముస్లిం తగాదా తీరకపోవడం, ఆసమస్య పరిష్కారసాధ్యంకాదనేవాదనకు బలకరంకాదా? అని ఒక అమెరికను విలేఖరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా పైవాక్యాలను శ్రీమతి సరోజినీదేవి పలికింది.

ప్రజాబాహుళ్యానికి గల ఇబ్బందులన్నీ సమసిపోవనీ, ఆహారపరిస్థితిలో ఏర్పడిన చిక్కువల్ల అది తెలుస్తున్నదనీ, పరిష్కారం కావలెననే సంకల్పంవుంటే, హిందూ-ముస్లిం సమస్య పరిష్కారం కాకపోదనీ ఆమె వెల్లడిజేసింది.

పత్రికా ప్రతినిధుల సభలో చివరకు ఒక విలేఖరి 'మీరు చాలాబలవంతులై ఉడిగి వున్నారు' అని అనగానే శ్రీమతి సరోజినిదేవి ఛలోక్తిగా ఇట్లనెనట. "నాకు గుండెజబ్బు చేసింది. నా ఆరోగ్యం గట్టిదెబ్బతిన్నది. అనాంతరం ఏదైనా జరిగిందా, నా సమాధిపై ఇలా వ్రాయమని నాకోరిక. 'ఈవిడ కాలధర్మం చెందినది. పత్రికల ద్వారా ప్రజావాణి మాత్రం పలుకుతూనే వున్నది'.

దీర్ఘకాల పరిమళమునకు

మైసూరు చందనసబ్బు

ఎల్లప్పుడు వాడుడు.

బ్రిటిష్ సామ్రాజ్యసమాఖ్యనౌక

మునిగినదానిని వైకితీయ హాలిఫాక్సు ప్రయత్నం

కనడా పార్లమెంటుసభ్యుని విమర్శ

ఒట్టావా, జనవరి 28:—

'సామ్రాజ్యసమాఖ్య' అనే మునిగిపోయిన నౌకను తిరిగి లేవనెత్తి, దానిచేత సముద్రయానం చేయించవలెనని హాలిఫాక్సుప్రభువు తలపెట్టినట్లు సూచిస్తూ కెనడాపార్లమెంటులో నేను లెఫ్టినెంట్ యల్. డి. ప్లెంట్లే గంభీరంగా దీర్ఘప్రసంగం జేసెను. కెనడాలోని ఫ్రెంచి కెనడియనుల అభిప్రాయాన్ని ప్లెంట్లే నెల్లడిజేసెనని అంటున్నారు.

సర్ విలిల్ ఫ్రెడ్ కారెల్ హయాంలో కెనడియనులు చాంబర్లేన్ సామ్రాజ్యశాంత్రమునకు లొంగిపోనట్లే, మేకంజీకింగ్ హయాంలో కెనడియనులుకూడా లార్డ్ హాలిఫాక్సు కుతంత్రములకు లొంగిపోరని ప్లెంట్లే ప్రకటించెను.

అట్లాంటిక్‌నుండి పని పెట్టుకుని కొందరు వ్యక్తులు కెనడాకువచ్చి, యుక్తాయుక్తము లెఱుగక కెనడియనులకు సలహాలను ఇవ్వడ మెందుకని ఆయన ప్రశ్నించెను. బహిత్రమైన చిత్తప్రవృత్తిగల ఈ ప్రయాణీకులలో ఇటీవల ఎవరొకరు ఎప్పుడోమునిగిపోయిన సామ్రాజ్యసమాఖ్యయను నౌకను తిరిగి లేవనెత్తి, సముద్రయానం చేయించవలెనని ప్రయత్నిస్తున్నారని ఆయన నుడివెను.

గత మహాసంగ్రామంలో పాల్గొని పేరువడసిన లిబరల్ పార్టీ ప్రముఖుడు కేప్టన్ టక్కర్ ప్లెంట్లేను బలపఱచెను.

"75 ఏండ్లనాడు, కామన్వెల్తులో సంపూర్ణ స్వాతంత్ర్య గమ్యాన్ని చేరడానికి కెనడా తొక్కిన త్రోవ వెంబడి తిరిగి వెనక్కు నడిచి వెళ్లడం కానిపని. కెనడాపుగానీ, బ్రిటిషు సామ్రాజ్యానికి గానీ అది మంచిదిగాదు" అని టక్కర్ ప్రసంగించెను.

కెనడా ప్రధానమంత్రి భావములను టక్కర్ వెల్లడించెనని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

పార్లమెంటు ప్రారంభంలో ప్రభుత్వ పీఠంనుండి వెల్వడిన ప్రసంగంలో 'సామ్రాజ్యం' అన్న ముక్క మచ్చుకైనా కనుపించదు.

కెనడా పత్రికల ఆగ్రహం

బ్రిటిషు కామన్వెల్త్ కంటికీ, ఇంగ్లండుకు, డొమినియనుల కన్నింటికీకలసి ఒకే విదేశాంగ నీతివుండవలెనని సూచించిన హాలిఫాక్సు ప్రకటనపై ఆగ్రహించి, అత్యుగ్రులై కెనడాపత్రికలన్నీ ఆప్రతిపాదనలను ఖండిస్తూ వ్యాఖ్యానించినవి.

కెనడాప్రధాని ప్రకటనపై దేశం ఎదురుచూస్తున్నది.

కాలం అసన్నమైన సామ్రాజ్యవాదమును పునరుద్ధరించే ప్రయత్నమును కెనడాపత్రికలన్నీ గర్హిస్తున్నవి.

దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా-న్యూజిలాండులు హాలిఫాక్స్ ఇంగ్లండు ఆమోదంతో సూచించిన పద్ధతికి ఇదివరకే అంగీకరించినందున, ఇక కెనడాప్రధాని ఇందు విషయమై చేయగల ప్రకటన హాలిఫాక్స్ సిద్ధాంతపు భవిష్యత్తును నిర్ణయించవలసివున్నదని 'సూంక్రేలీ'లోని ఒక పత్రికారాజము సూచించినది.

హాలిఫాక్సుకు మద్దతు

ఆస్ట్రేలియా మాజీప్రధాని ప్రకటన

కాన్‌బెర్రు, జనవరి 29:

సామ్రాజ్యంలో కలిసి బ్రిటన్‌లో చేరి ఒక విదేశంగ నీతిని అవలంబించకపోతే డొమినియనులకు ముక్తిలేదన మాజీ ఆస్ట్రేలియా-ప్రధాని నేడు ప్రజటించెను. ఒట్టావా కంటె, కాన్‌బెర్రుకంటె డౌనింగ్ స్ట్రీట్ (లండన్) ప్రధానమైనదని ఆయన నుడివెను.

మిత్రదండయాత్ర భయం

మధ్యధరాకోస్తా ప్రదేశాల ఖాళీ

జూరిక్, జనవరి 29:

మిత్ర దండయాత్రి జరగనేమో యనే భయంతో మధ్యధరా అట్లాంటికు కోస్తా ప్రాంతాలలోని ప్రజలు తమ పట్టణాలను ఖాళీచేసి పోతున్నారు. మార్సెయిల్సు నైస్ ప్రజలు అధికారులు ఉత్తరపు మేరకు తమ నివాసాలను వదలి పారిపోవుచున్నారని వార్తలు తెలుస్తున్నవి.

ఇంగ్లాండుపై శత్రువిమానదాడి

లండను, నవంబరు 29:—

నిన్నరాత్రి ఈస్టు ఆంగ్లియా, ఇంగ్లాండు ఆగ్నేయభాగములలో కొన్నిచోట్ల బర్మను విమానాలు కొద్దిగా బాంబులు చేసెనని అధికారప్రకటన తెలుపుచున్నది.

భన్సాలీ అరెస్టు

నాగపూరు, జనవరి 29:—

ప్రొఫసరు భన్సాలిగారు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున అరెస్టుచేయబడినట్లు వార్ధానుండివచ్చిన వార్తలవల్ల తెలియుచున్నది. ఆయనతోపాటు యెనమందుసరు అరెస్టుచేయబడిరి. వార్ధాజిల్లా మేజిస్ట్రీటుగారు స్వాతంత్ర్య దినోత్సవమునకు సంబంధించిన ఉత్సవములుగాని, ఊరేగింపులుగాని యేమిచేయరాదని నిషేధాజ్ఞ నిచ్చిరి.

ఆంధ్రదేశంలో అరెస్టులు

తెనాలి, జనవరి 30:—

తెనాలితాలూకా చేబ్రోలుగ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవనాడు గోళ్లమూడి రత్తమ్మగారి ఆధిపత్యమున ప్రభాతఫేరి గావించి, కాంగ్రెస్ పతాకోత్సవమును జరిపి నందులకు శ్రీమతి గోళ్లమూడి రత్తమ్మ, సూర్యదేవర హైమవతమ్మ, వాసిరెడ్డి నాగమ్మ, రావెళ్ల వెంకాయమ్మ, దేవభక్తుల సీతారామమ్మగార్లను తెనాలిపోలీసువారు అరెస్టుచేసి 28 తేది రాత్రి తెనాలి తీసుకొనివచ్చిరి. ప్రస్తుతం వారు సబ్ జెయిలులో నున్నారు.

వార్షికోత్సవని షేధం?

వొంగోలు, జనవరి 30:—

ఉప్పుగుంటూరుగ్రామంలో దేశోద్ధారక గ్రంథాలయం, గ్రామయువజన సంఘముల వార్షికోత్సవముల జరుపుటకు 25 వ తేదీన ఏర్పాటులు చేయుచుండగా, వొంగోలు సర్కిల్ ఇన్‌స్పెక్టర్, నాగులుప్పలపాడు సబ్ ఇన్‌స్పెక్టరులు వచ్చి సభను జరుపరాదనిరి. తరువాత కార్యనిర్వాహకులను అరెస్టుచేసి ఇవటి సబ్ జెయిలుకు తీసుకువచ్చారు మూడు రోజులు సబ్ జెయిలు నుండుంచి వార్ని విడుదల చేసినారు.

వెంకటగిరిలో 8 మంది అరెస్టు

గూడూరు, జనవరి 30:—

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున అరెస్టు చేయబడిన చెంగల్రాయలు నాయుడు, తిరువెంగడం నాయుడు, రామకృష్ణయ్య, పి. శేషయ్య, పి. చెంగారెడ్డి, సుబ్బాధం, గణేశబాబు, చిన్నయ్యగార్లను 129 సెక్షన్ క్రింద అరెస్టుచేసి గూడూరు సబ్ జెయిల్‌కు తీసుకువచ్చినారు.

ఇండియా పాలిమేరనుండి జపానును భారతీయులే తరిమివేయగలరు

అమెరికాలోని బ్రిటిష్ రాయబారి విశ్వాసం

వాషింగటను, జనవరి 29:—

అమెరికాలో బ్రిటిషు రాయబారియైన లార్డు హాలిఫాక్సుగారు భారతదేశంలో బ్రిటిషువారి పరిపాలనా విధానాన్నిగూర్చి మాట్లాడుచూ అట్లాంటిక్ చార్టరుయొక్క ముఖ్యసూత్రాల నిదివరకే బ్రిటిష్‌చక్రవర్తి అమలునందుంచి పరిపాలన సాగించుచున్నారని నేషనలు జగ్రాఫిక్ సొసైటీ అధ్వర్యక్రింద జరిగినసభలో ఉపన్యసించారు ఇంకాయిలా ఉపన్యసించారు.

"బ్రిటిషు కామన్‌వెల్తు క్రింద ఉండి భారతదేశము పరిపాలన సాగించుకుంటుందని నేనాశించుచున్నాను. యుద్ధానంతరము ఏకాంగీకారమైన రాజ్యవిధానము నేర్పాటు చేసుకొని బ్రిటిషు వారితో తెగతెంపులు చేసుకోవాలని నిర్ణయానికి వస్తే మేమా నిర్ణయమునకు భిన్నంగా ప్రవర్తించనని వాగ్దానముచేసినాము. మేము భారతదేశము యుద్ధమునకు బదులుగా శాంతిని, బానిసత్వమును అరాజకమునకు బదులుగా ప్రశాంతమును భారతదేశంలో స్వాతంత్ర్య బీజములను నాటినాము. అన్నిటికంటె ముఖ్యము ప్రజల్లో జాతీయభావములను రేకెత్తించి భారతదేశ సంపూర్ణ స్వాతంత్ర్యాభిలాషులనుగా చేసినాము."

భారతీయులు జపానీయులను ఇండియా పరిహద్దులనుండి తరిమివేయగలరని హాలిఫాక్సుగారు చెప్పారు.

స్పెయినుకు నూనె సప్లయిబందు

బ్రిటిషువారి ప్రోత్సాహంతో జరిగిన చర్య

లండన్, జనవరి 29:—

స్పెయినుకు నూనె సప్లయిలను అమెరికా బందు చేసిన చర్య బ్రిటిషువారి ప్రోత్సాహంపై జరిగినట్లు తెలుస్తున్నది. స్పెయిను ప్రభుత్వం జర్మనీకి తమపెసెటా నాణెములను యిటీవల బుణమిచ్చుటకు ఒప్పుకొనినందున ఆగ్రహంతో జర్మనీ స్పెయినుపందు మిత్రదేశాలకు ప్రతికూలముగా కుట్రలను విధ్వంసకచర్యలను సాగించునని తలచి యీవిధముగా బ్రిటను ప్రోత్సాహంతో అమెరికా ప్రభుత్వం చర్య తీసికొన్నది.

తక్కువవడ్డీకి రైతులకు బుణాలు

భూమితనఖాబాంకి సభ తీర్మానాలు

మద్రాసు, జనవరి 30:

మద్రాసు భూమితనఖా బ్యాంకుల సమావేశంలో నేటిఉదయం చర్చకువచ్చిన తీర్మానాలలో ముఖ్యమైన రెండు తీర్మానములు ఏకగ్రీవంగా ఆమోదింపబడినవి. ఉదయపు కార్యక్రమం మధ్యాహ్నం రెండుగంటకు ముగిసింది. తిరిగి రెండు గంటలకు మధ్యాహ్నం కార్యక్రమం ప్రారంభమైంది.

సభను ప్రారంభించుటకు వచ్చినందులకు గవర్నరు అడ్వయిజరు కొంతి వెంకటరామమూర్తిగార్కి వాడరేవు రామమూర్తిగారు వందనముల సర్పించిరి.

"గ్రామసీమలందు ఋణములు తక్కువ వడ్డీకి సులభముగ దొరుకుచున్నందున, రైతులకు భూమితనఖా బ్యాంకు లిచ్చు ఋణములపై వడ్డీ నూటికి 6 రూపాల కంటె ఎక్కువ వుండరాదని తీర్మానించుచూ, బ్యాంకివారు ఇచ్చు ఋణములు వడ్డీకినీ,పుచ్చుకొను ఋణములు వడ్డీకినీగల వ్యత్యాసమును తగ్గించవలసిందని ప్రభుత్వమును ఈ సభవారు కోరుచున్నారు" అనే తీర్మానాన్ని శ్రీ నరసింహదేవరసత్యనారాయణగారు ప్రతిపాదించినారు. ఏకగ్రీవముగా ఆమోదింపబడినది.

మరికొన్ని ఇతరతీర్మానములపై చర్చలు జరిగిన తరువాత భోగరాజు వెంకటరత్నంగారు "భూమితనఖా బ్యాంకులపనిని తనిఖీ చేయుటకు నియమింపబడిన ప్రభుత్వోద్యోగుల ఖర్చులను ప్రభుత్వమే భరించుటన్యాయం గనుక ఇకముందు బ్యాంకునుండి వసూలుచేయరాదని ప్రభుత్వంవారిని కోరుచున్నారు" అనే తీర్మానాన్ని ప్రతిపాదించినారు. సభవారేకగ్రీవముగా తీర్మానమును ఆమోదించినారు.

విజవాడ, జనవరి 30:—

అఖిలభారత కిసాన్ సభను మార్చి 14, 15 తేదీలలో ఇదట జరుపుట కేర్పాటులు జరుపుచున్నవి.

కేంద్ర కిసాన్ సంఘం మార్చి 9, 10, 11 తేదీలలోను విషయనిర్ణయసభ 12, 13 తేదీలలోనూ జరుగును.

ఇండియాలో ఆర్డినెన్సు పాలన

రక్షణ నిబంధనల దుర్వినియోగం

మితవాదనాయకుడు సిటలాల్వాడ్ ఖండన

బొంబాయి, జనవరి 29:—

బొంబాయిరాష్ట్ర పౌరస్వత్వ మహాసభకు నేడు అధ్యక్షతవహించిన బొంబాయి మాజీ అడ్వొకేటు జనరలను యం. సి. సెటిల్వాడుగారు యీ క్రింది విషయములను తమ ఈపన్యాసంలో చెప్పిరి:—

ప్రభుత్వకార్యవర్గమువారు నిరంకుశంగా జారీ చేయుచుండిన, చట్టముల న్యాయాన్యాయములను విమర్శించుటలో యీ దేశంలోని న్యాయసభలు నిష్పాక్షికంగా ధైర్యంగా ప్రవర్తిస్తున్నాయి. ఇంగ్లాండులోని న్యాయ విచారణ సభల ఉత్తమ సంప్రదాయములనే భారతదేశంలోని న్యాయసభలుకూడా అనుసరించుచున్నవి.

ఈదేశంలో ఇటీవల ప్రభుత్వమువారు అనేక ఆర్డినెన్సులను (నిరంకుశ శాసనములను అమలుపరచియున్నారు. ఇందుకు ముఖ్యకారణమేమనగా, దేశంలో ప్రజాప్రతినిధి ప్రభుత్వం సక్రమంగా లేకపోవుటయే. ప్రస్తుతం అనేకరాష్ట్రములలోను, కేంద్రమునందును ప్రభుత్వ కార్యవర్గములు అధికారమే చలాయింపబడుచున్నది.

1940 సం॥ జనవరిమాసంనుంచి ఇప్పటివరకు కేంద్ర శాసనసభా శాసితమైన చట్టములు 125 మాత్రమే అమలులోనికి వచ్చాయి. కాని గవర్నరుజనరలు జారీచేసిన ఆర్డినెన్సులు 132 అమలులోనికి వచ్చాయి. ఒక్క వ్యవహార విషయంలోనే ఏకకాలమందు రెండు అధికారవర్గములకు చట్టములు చేసే అధికార ప్రసక్తి ఉండడం ప్రపంచంలో ఏ రాజ్యాంగ విధానంలోనూ లేదు. అందువల్లనే, ప్రభుత్వ కార్యవర్గానికి చాలా విశాలమైన అధికారములను కల్పించే టటువంటి చట్టములు సంభవిస్తున్నాయి. అందువల్లనే ప్రజల స్వాతంత్ర్యములను హక్కులను కాపాడగల కట్టుదిట్టములు ఆ చట్టములలో ఉండడంలేదు.

యుద్ధం ప్రారంభం కాగానే అందువల్ల ఇంగ్లాండుకు ఏర్పడినంత ప్రమాద పరిస్థితి ఇండియాకు ఏర్పడనేలేదు. కాని, ప్రమాదకర జపాను పరిస్థితులు ఏర్పడినవనే కారణమున, ఈ దేశ ప్రభుత్వాధికారులు అనేక ముఖ్యమైన వ్యవహారాధికారములను తామే చలాయించడం సాగించారు. సభదర్శనలను ఉపక్రమిస్తూ, భారతదేశములోని జాతీయవిద్యావిధానముద్వారా జాతీయైకమత్యమును ఆధ్యాత్మిక విజ్ఞానమువల్ల పెంపొందించవలెనని చెప్పిరి.

భూలాభాయి దేశాయి గారు మాట్లాడుచూ— దేశంలోని స్థరించిన చదువులవల్ల నాలామంది మేధావంతులు తయారైనారుగాని కార్యనిరతులు తయారుకాలేదు. సహకారభావం పెంపొందలేదు అన్నారు.

ఇటలీయుద్ధంలో తాత్కాలిక మాంద్యం

లండను, జనవరి 29:—

రోంకు దగ్గరదారిని పోతూన్న బ్రిటిషు అగ్రసేనలు అంజోనుంచి ముందంజ వేస్తున్నవి. ఇంతవరకు 12 మైళ్లు పురోగమించి గస్టావ్‌కు ఒకమైలు దూరంలో వున్నారు. జరగవలసిన యుద్ధమంతా ముందే వుంది.

అష్టమసేన రంగమున వేగం చూచుటమాత్రము జరుగుచున్నది. మిత్రసేనలు దిగినచోట తీవ్రమైనవిమాన పోరాటముజరిగినమీదట జర్మనులు 49 విమానముల గోల్పోయిరి.

మామిడిపూడి వెంకటరంగయ్యగారిని ఎందుకు తొలగించారు?

ఆ॥ వి॥ ఉపాధ్యక్షులు లక్కరాజు సుబ్బారావుగారి సమాధానం

మద్రాసు, జనవరి 30:

'ఆంధ్రపత్రిక' విలేఖరి శ్రీ లక్కరాజు సుబ్బారావుగారిని నేడు కలుసుకొని "ఇంకా ఇద్దరుఉద్యోగులు వయస్సుమీరి నప్పటికీ, విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్నారుగదా, మరి వెంకటరంగయ్యగారినే బర్తరఫ్ చేయటానికి కారణం ఏమిటి?" అని ప్రశ్నింపగా వారిలా చెప్పారు.

మల్లాది సూర్యనారాయణశాస్త్రి, సీతారామశాస్త్రిగార్లను ఆంధ్రయూనివర్సిటీవారు ఉద్యోగించబోయే టప్పుడే వారి యుద్యోగకాలము పొడుగించెదమని గవర్నమెంటు సర్వీసునుండి తీసికున్నారు. అందుకని వారిని వయస్సు గడువుదాటిన తరువాతకూడా ఉద్యోగంలో ఉంచవలసి వచ్చింది. వెంకటరంగయ్యగారి నుద్యోగించే టప్పుడు అటువంటి మరతు లేవీలేవు. ఆంధ్రవిశ్వవిద్యాలయ నిబంధనల ప్రకారం యెవరి వుద్యోగకాలమూ ఉద్యోగివయస్సు 55 సంవత్సరములు దాటినతరువాత పొడిగించకూడదని కచ్చితంగావుంది. అయినా నేను వారి ఉద్యోగకాలం అయినతరువాత మూడు రోజులు నాస్వంతబాధ్యతపైన ఉద్యోగంలోవుంచి సిండికేటు మీటింగులో వారి ఉద్యోగకాలం పెంపువిషయం చర్చించుటకేర్పాటుచేసినాను. సిండికేటు యూనివర్సిటీనిబంధనల నతిక్రమించలేకపోయింది.

ఇంతవరకు వెంకటరంగయ్యగారు వారి ఉద్యోగకాలమును పొడిగించమని కోరియుండనేలేదు.

నిబంధనలను సవరించితేనే వారిని ఉద్యోగంలో తిరిగి తీసుకోటానికి వీలుండందని చెప్పారు. నిబంధనలు మార్చటానికి సెనెటుకే అధికారంఉంది.

లక్కరాజు సుబ్బారావు పంతులుగారు ఆంధ్రయూనివర్సిటీ వ్యవహారములనుగూర్చి సంప్రదించుటకు యూనివర్సిటీ ఛాన్సలరుగారైన సర్ ఆర్థరుహోప్‌గారిని పోస్టు సెంటుజార్జికోటలో శనివారం 11 గంటలకు సందర్శించిరి.

సర్వేజనా సుఖినోభవంతు

తుమ్రాలు

అహింసారాధన

అహింస యొక్క వ్యాపక మగు వస్తువు. మనము హింసాపదవాలనుండ జిక్కువడిన పామరులము. జీవుఁడు జీవుని దిని బ్రతుకు నమూట కల్లగాదు. బాహ్యహింసచేయక జీవుఁ డొక క్షణ మేని బ్రతుకఁజాలఁడు. తినుట, త్రాగుట, కూర్చుండుట, లేచుట మొదలగు సకలక్రియలయందును ఇచ్ఛచేఁగాని, అనిచ్ఛచేఁగాని మనుజుఁ డీకొంచెము హింసనో చేయుచునేయున్నాఁడు. ఎవఁ డీ హింస చేయకుండుటకు చాలఁ బ్రయాస పడునో, ఎవఁ డిట్టి యూహచే జాలిగొనునో, ఎవఁడు చీమకేని కీడు దలఁపఁడో, మఱియు దానిని బ్రతికించుటకు శక్తికొలఁది పాటు పడునో వాఁ డహింసారాధకుఁడు. అట్టి వాని ప్రవృత్తిలో నిరంతరమును నిగ్రహము వెంబొందుచుండును. ఇతనిలో నిరంతరమును కరుణ వృద్ధిఁబొందుచువచ్చును. కాని దేహధారి యెవఁడును బాహ్యహింసనుండి తప్పుకొనఁజాలఁడు.

—మహాత్మాగాంధీ

అసంగతము

తెలుఁగు తమిళ కన్నడములు ద్రవిడభాషలు. ఈభాష లొక కుటుంబమునకుఁ జెందిన భాషలు. ఈభాషలకు సహజమైన సంబంధము గలదు. ఆంధ్రభాష ద్రవిడభాషాకుటుంబమునందు ప్రత్యేకకుటుంబమునగు సర్ జార్జి గ్రీర్సన్ గారు నిర్ణయించిరి. తెలుఁగునుండి అఱవము పుట్టిన దనుటగాని, యఱవమునుండి తెలుఁగుపుట్టిన దనుటగాని - యసంగతము ఏకమాతృభాషాజన్యములైన తెలుఁగుతమిళ భాషావాఙ్మయములు స్వీయతత్త్వమునకును పరిసరములకును ననుయాయముగ వర్ధిల్లి వ్యక్తిత్వమును బడసినవి.

—కాశీనాథుని నాగేశ్వరరావు.

బ్రహ్మసమాజంలో చీలికలు

కొద్దికాలములోనే బ్రహ్మసమాజములో చీలికలు ప్రారంభమైనవి. కూచిబిహారుమహారాజునకు ఈడురాని కేశవచంద్రసేనుకొమారైనిచ్చి వివాహముచేయడమే ఈచీలికలకు మూలకారణము. ఇందువలన కేశవచంద్రసేనుని అనుచరులలో పెద్దతిరుగుబాటు బయలుదేరినది. వా రందరును కలిసి ఆనందమోహనబోసునాయకత్వమున "సధర్మసమాజ"మనే పేరుతో బ్రహ్మసమాజమతమునందు వేరొక కక్షను లేవదీసిరి. ఈ ఆనందమోహన్ బోసే తరువాత 1898 లో జాతీయమహాసభ కధ్యక్షు లగుట సంతోషకరమైన విషయము.

—భో. పట్టాభిసీతారామయ్య

మూలపల్లి :

నాది హృదయరాజ్యం

శ్రీ ఎన్. జి. రంగా

జ్యోతి, సంగదానుయొక్క చెల్లెలు, ఈబోధనంతను విని, వెంకటదాసు యొక్క "ధర్మాన్ని" గ్రహించి "రాజు కంటె బలమైనసాత్వికధర్మమార్గాన్ని సంగన్న చూపించాడు. నీమార్గం అధర్మం, అసత్యం, లోకకంటకం"అను మూడురహస్యములు ధైర్యముతో తెల్పినది. ఈమూడు సుద్దులనే గాంధిమహాత్ముని శిష్యులు, కమ్యునిస్టులకు చెప్పుచున్నారు.

వెంకటదాసునకు సమాధానం లేకపోలేదు "ధర్మానికి వ్యవస్థ" లేదు. దేశకాలపాత్రాలనుబట్టి వుంటుంది. ధర్మం నాలాగా కాలంక్రిందటనే పెడదారి బట్టింది. నేను చేసేయుద్ధం ధర్మయుద్ధం. పౌరుషమనీ, ప్రతాపమనీ, దేశాభిమానమనీ, ధర్మరక్షణమనీ, పేర్లుపెట్టి, స్వలాభప్రేరితులై, భాగ్యవంతులు, లక్షలకొలది బీదజనులను రణరంగాల్లో బలిదీస్తారు. లోభుని ప్రతినిధులైన ధర్మవినాశకులైన భాగ్యవంతుల మీద నే ధర్మయుద్ధం ప్రకటిస్తాను. రాజులు యుద్ధాలు చేసి దేశాలను నాశనంచేస్తే, నేను స్వల్పసంఖ్యాకులైన భాగ్యవంతులను నాశనంచేస్తాను. వాళ్లు సంఘాలను దోస్తే నేను కుటుంబాలను దోస్తాను. వాండ్లు అధర్మచట్టాలను ఫిరంగులబలంతో చలాయించుకుంటే, నాబాహుబలంతో నావుత్తర్వులను అమల్లోపెడతాను. భాగ్యవంతుల ధన ప్రాణరక్షణం అతడుచేస్తే, బీదలకు జీవనోపాధి నేను కల్పిస్తాను. దొంగల మయితే వుభయులూ దొంగలమే!

ఈకమ్యునిస్టుల పథానువర్తియను వెంకటదాసునుగూర్చి, లక్ష్మినారాయణగారే తన యభిప్రాయమును తెల్పుచున్నారు:—

"తమ్ముని దుర్మరణం, దానికి ప్రతిక్రియ లేకపోవడం అతని మనస్సులో నాటి, అస్వాభావికమైన ద్వేషమును పురికొల్పినవి. యింతకాలంనుంచి ప్రపంచ పరిస్థితులు క్రమక్రమంగా హీనస్థితికివస్తున్నా ధర్మసంస్థాపనకై యేసంస్కర్తా పూనుకోనందుకు విచారపడ్డాడు. నూతన పరిస్థితులకు (తన కుటుంబపు బీదతనము) తగినవిధానవర్తించుటకు అతనికి సాధ్యమైందిగాదు. రామదాసు (తనతండ్రి, గాంధిమహాత్ముని చిత్రపటము) కున్న చిత్తశుద్ధి అతనికి లేదు. దొట్టి కష్టస్థితులు వచ్చినా, కొలనిబురద తొక్కుకొని, సమదృష్టితో చూడడానికి తోడ్పడగల సంస్కారములవడ లేదు. యథాశక్తిగా లోకసంస్కరణమునకై పోరాడు వీరస్వభావం గలవాడు. అతని ఆదర్శాలెంత ధర్మబద్ధములైనా సాధనశుద్ధిలేని పరమావధులు కళంక మాపాదిస్తవని తలంచడు."

పిమ్మట, వెంకటదాసు, సంతానులదండుకు నాయకుడై, భాగ్యవంతుల దోపించి, బీదల రక్షించు కార్యమున్నదయ్యెను. ఒకనాడు రామదాసుసంతానులచే పట్టువడి, వారివలన కొంతలాభము, తలవనితలంపుగా, పొందకల్గెను. వారితో, సంతానుల ధర్మములనురించి చర్చించెను. వారికర్మకాండ 'సృష్టిక్రమము'నకే విరుద్ధమనగా, ఆదొంగలలో నొక్కరు "సృష్టిక్రమమే మేము గావలె నంటాం. మీ రవలంబించేదే, అస్వాభావికమైన పద్ధతి" యని సమాధానమిచ్చిరి.

"యీ కాలపువార్లబుద్ధులు మంచివే కాని లోకవిస్తారంగా వున్నవి. ఆచరణలో పెట్టడం సాధ్యమవుతుందా? వొకపర్యాయం భాగ్యవంతులూ స్త్రీ పంచిపెట్టి స్వల్పకాలంలో పరిస్థితులు మళ్లీ యథాస్థితికి రావా? బీదలు సోమరులై పనిపాటలు విడిచి వూరుకోరా? స్వశక్తినిబట్టి భాగ్యవంతులు కావడానికి ప్రతివాడికీ అవకాశం వుండడం న్యాయంగాని యీదోసిడిపద్ధతులు సర్వసామాన్యం అయితే కష్టపడి జీవించే వెర్రివా ళ్లెవరుంటారు?" అని రామదాసు తనలో వితర్కించుకున్నాడు. ఈనాటి ధనికులయెడ సుముఖులైనవా రెందరో యీ ప్రశ్నలనే లేవుచున్నారు. వారికి రష్యాదేశపుస్థితియే తగు సమాధానమనుచున్నదిగదా!

"నాపరమావధే నాదేవుడు"

శిక్షుబొందబోవు వెంకటదాసు తుదకు, తండ్రి రామదాసునకు కల్గిన సందేహములకు కొన్ని సమాధానముల నిచ్చెను. "దేవరాజ్యం భూమిమీద తిరిగి పునస్థాపితంగావడమే నా పరమావధి. నాపరమావధే నాదేవుడు. దానిని పొందడమే నా కానందం" అని తనకున్న, నిజమగు దైవభక్తిని సూచించినాడు.

తన రాజ్యంలో (సంతానుల పెత్తనములో) భాగ్యవంతులు తనవర్తనము మార్చుకోకపోతే, బీదలే చట్టాలు మార్చి, లోకంలో భూతలస్వర్గం స్థాపిస్తారు. ఈధర్మం నెరవేరడానికి దయాసత్యశౌచాలు సాధనంగా తీసుకొంటాం" అని చాటించినాడు.

ఐతే, తాత్కాలికంగా, ఆశాభంగం కల్గినంతమాత్రమున, దౌర్జన్యపద్ధతుల నవలంబించుట, అనవసరమే కాక, లోకకంటకమని, జ్యోతియే తెల్పినది. కార్మికోద్యమమును సాగించుమా, పంచమోద్ధరణను తనయన్న వెంకటయ్యద్వారా నడిపించుచున్న శ్రీ రామానాయుడు (చౌదరయ్యగారి రెండవ కుమారుడు, సంగదాసు మిత్రుడు) ఆమె పల్కునే బలపరచుమా, అహింసాపరమగు ధర్మపద్ధతియే ఈఎల్లరకు ఆచరణీయమని పల్కుచున్నాడు.

"ధర్మమెప్పుడూ అధర్మాన్ని ప్రతిఘటిస్తుండవలసిందే. అధర్మం వొకప్పుడు గెలిచినట్టు కనపడ్డా అగెలు పే ధర్మోద్యమానికి పూపుయిస్తుంది ధర్మం గెలవక తప్పదు. ధర్మపక్షాన పోరాటమే లేకపోతే యెప్పటికీ జయం లేదు. పురుషప్రయత్నం లేకుండా ధర్మం గెలుస్తుందని నేవూరుకోను. స్వాతంత్ర్యాభిలాష చచ్చి దాస్యం రుచిస్తే జాతికిగాని, వ్యక్తికిగాని యిక మోక్షం లేదు. బానిస యెప్పుడూ తనమోక్షానికై కలహిస్తూ వుండవలసిందే!"

(6-వ పేజీ చూడుడు)

గుంటూరులో శివాజీ నాటక నిషేధం

ఇదివరకు లేని అభ్యంతరం ఇపుడెందుకు వచ్చినదో

(ఒక విలేఖరి)

గతవారం గుంటూరులో 'శివాజీ' నాటకం స్థానికాధికారులచేత నిషేధించబడింది. శ్రీస్థానం నరసింహారావు, మాధవపెద్ది వెంకట్రామయ్య ప్రభృతులు ఆంధ్రదేశంలో ఈ నాటకాన్ని దివరకు కొన్ని తావులలో ప్రదర్శించారు.

ఇదివరకెన్నడూలేనిఆటంకం గుంటూరు స్థానికోద్యోగులకు ఇప్పుడేకారణంవల్ల కలిగిందో వూహించటానికి శక్యంగాదు. పూర్వం శ్రీకొప్పరపు సుబ్బారావుగారి చేత రచింపబడిన 'రోషనారా' నాటకాన్ని హిందూముస్లిం వైషమ్యాలకు దోహదమిస్తుందన్న నెపంపూన ప్రభుత్వంవారు నిషేధించారు.

కథా వస్తువులోగాని, కల్పనలోగాని, పాత్రపోషణలోగాని, రచనలోగాని ఆనాటకంలో ప్రభుత్వంవారికి ఆక్షేపణీయాలుగా కనిపించిన అంశాలేవీ ఈ 'శివాజీ' నాటకంలో లేవని ఈ నాటకాన్ని చదివినవారూ, ప్రదర్శించగా చూచినవారనేకులు ప్రకటించారు. మరి, గుంటూరు అధికారుల దృష్టికి ఇందులో ఇన్నాళ్లుగాలేని ఉపద్రవకారణం ఏమి కనుపించిందో వూహించలేకున్నారు. నాటకంలోని కథాంశం ఎలావున్నప్పటికీ 'శివాజీ' అన్న పేరుకే స్థానికులలో కొందరు ఆక్షేపణ తెలియజేశారనీ, కథాంశమేమా తెలుసుకొనవలసినంత శ్రమపుచ్చుకోకుండానే అధికారులు నాటకప్రదర్శనాన్ని నిషేధించారని జనవదంతిగావున్నది. వివక్షణలేని ఇలాంటి విధినిషేధాలవల్ల నాటకరంగానికి ఎంతటినష్టం వాటిల్లుతున్నదో ప్రభుత్వంవారు గమనించినట్టు లేదు. కండ్లు మూసుకొనిఅధికారు లీ విధంగా ప్రతినాటకం మీద నూ నిషేధాయుధం ప్రయోగించేట్టయితే భారత చరిత్రలో ఏ ఘట్టాన్ని గాని నాటకరంగం మీద ప్రదర్శించటానికి గానీ, భారతవీరుల నెవ్వరినీ సంస్మరించటానికి గాని అవకాశమే లేకుండ పోతుంది.

ముఖ్య గమనింపు

ఆనందసుధ:—అజీర్ణవటు, అందువలన కలిగిన సమస్తవ్యాధులకు 8 దా॥ రు. 2/8

సుధాకస్తూరివటి:—అతిశుక్లము, బ్రదరము మొ॥ వ్యాధులకు 50మా॥ అ. 8

ఆరోగ్యసుధ:—సమస్త మేహవ్యాధులకు 60 మా॥ రు. 4

శ్రీసుధ:—స్త్రీల సమస్తవ్యాధులకు 60 మా॥ రు. 3

భృంగామలకతైలం:—సమస్తశిరోవ్యాధులకు 4 దా॥ రు. 1

మాదీఫలరసాయనం:—సమస్త వైద్యవ్యాధులకు 4 దా॥ రు. 1

పైనుదహరించిన ఆంధ్రకవికి విరివిగా సద్వినియోగపడుచున్నవి. మూడవ జాబితాకు 250 రకముల మందులు కలవు.

డా॥ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రిగారు

రాజమండ్రి (M. S. M. Ry.)

పర్గో - లాక్సు

విరేచనకారి లిక్. పెద్దేగు నుండును. పిత్తము, కలరాపోట్టి, కడుపులో వాయువు మొదలైనవాటిని పూపుమాపును.

ఏ శెంట్లు కావలెను.

ఆంధ్రదేశపు ఖనిజసంపద

ఉండడం ఒకఎత్తు, ఉపయోగించుకోడం మరొకఎత్తు

శ్రీ లక్కరాజు రామచంద్రరావు

జంతు, వృక్ష, ఖనిజసంపదలు మూడూ ఏదేశానికైనా ఆర్థికస్వాతంత్ర్యాన్ని ఇస్తాయి. కాని ప్రపంచంలో ప్రతిదేశమూ కొద్దో గొప్పో ఇతరదేశాలమీద ఆధారపడవలసి ఉంటుంది. రవి అస్తమించని మహాసామ్రాజ్యాన్ని తన చెప్పుచేతలలో ఉంచుకున్న ఇంగ్లాండుదేశం అమెరికా యొక్క పరపతికోసం పాకులాడుతుంది అని ఎన్నడైనా అనుకోగలమా! స్వాతంత్ర్యాన్ని కాపాడుగోగల డబ్బు తెలివితేటలు ఉండవచ్చుకాని సహజసౌభాగ్యం సంపూర్ణంగా ఏదేశానికీ భగవంతుడు ప్రసాదించి ఉండలేదు. అందుచేతనే అన్నిదేశాల మధ్య పరపతి ముఖ్యాధారమైనది. వైవధ్యాలు వట్టేస్తే బలరంతులు, బలహీనులమీద దిగ్బంధనాయుధం తరుచుగా ఉపయోగిస్తారు.

విత్తుముందా? చెట్టుముందా?

ఈ పరపతే లేకపోతే ఆంధ్రదేశం కొద్దిపాటి క్లిష్టపరిస్థితులలో పడవచ్చుకాని, సహజసంపదల నుపయోగించుకున్నచో ఆంధ్రదేశం త్వరలో ఆర్థికస్వాతంత్ర్యము సంపాదించగలదు. పైనదాహరించిన మూడు సహజసంపదలు సమృద్ధిగా ఆంధ్రదేశానికి దేవుడు ప్రసాదించాడు. ఉండడం ఒక ఎత్తు, ఉపయోగించుకోవడం ఇంకొక ఎత్తు. అనాగ్రాతవ్యవస్థవలె, అజ్ఞాతనిధివలె సహజసంపదలు దేశంనిండా ఉన్నాయి. నడుంకట్టి పనిచేయగల నాయకులు, పనిచేయించగల మేధావులు కావాలి...వీరికి లోటులేదు... మరిఏమిటోలోటు? ...కార్యశూరత్వం. ప్రపుల్లచంద్రరాయిలాంటి కార్యశూరుల కోసం దేశం ఎదురుచూస్తూ ఉంది. "కార్యశూరులు లేకేం, చాలామంది ఉన్నారు. గవర్నమెంటు విముఖత్వం లేకపోతే, ఆంధ్రరాష్ట్రం వస్తే....."అని ఏమేమో అంటారు. ఇది "విత్తుముందా చెట్టుముందా"అనే టటువంటి చిక్కువాదం. కార్యశూరులకు అడ్డువచ్చేది ఏమీ లేదు. అడ్డు వస్తే ఆగిపోయేవాడు కార్యశూరుడు కానేకాడు.

విరివిగా వుంది; ఉపయోగించుకోవాలి

పూర్వంలో ఆంధ్రదేశపు పరకులు ప్రాచ్యపాశ్చాత్యదేశాలకు విరివిగా చేరేవి. హిందూదేశంలో ప్రథమంగా నౌకాయానం సాగించినవారు ఆంధ్రదేశపు వణిక్పుంగవులే. పూర్వాపరములు చూచుకుంటే ఆంధ్రదేశపు వాణిజ్యచరిత్ర ఒక మహావిషాదగాథవలె పరిణమించుతుంది. ఆంధ్రదేశం పొందూరు మస్లినులను, ఏలూరు కంళ్లను, బందరుకలంకారీ వస్త్రాల్ని దేశానికి ప్రసాదించడమే కాకుండా ఉత్తరసర్కారు రాష్ట్రాలలో ధాన్యపు కొరతలను, దత్తమండలంలో బంగారు, వజ్రపుగనులను మన కర్పించింది. ఇవేకాకు, బొగ్గు, ఇనుము, మాంగనీసు, గ్రాఫైటు, బరైటిసు మైకా, బాక్సైటు మొదలైనవి ఎన్నోగనులు దేశమల్లా ఉన్నాయి. ముఖ్యంగా ఖనిజసంపత్తి రాయలసీమ, నెల్లూరు, గుంటూరు, విశాఖపట్నం జిల్లాలలో విరివిగాఉంది. భూగర్భశాస్త్రప్రకారం ఈగనులు చాలా విలువైనవని తెలుస్తోంది. అంధ్రదేశం ఈఅజ్ఞాతనిధులకై సంపూర్ణంగా పరీక్షింపబడలేదు. అచ్చటచ్చటమాత్రం భూగర్భశాస్త్రజ్ఞులు పరీక్షచేసినారు. వీరు వ్రాసిన అంశములనుండి తెలుసుకోతగినదిఒక్కటియే. అది "అంధ్రదేశంలో ఖనిజసంపద విరివిగా ఉన్నది దాన్ని వెలికి, ఉపయోగించుకోవాలి" అని. ఈమహాకార్యానికి భూగర్భశాస్త్రజ్ఞులు,రసాయనశాస్త్రజ్ఞులు, ఇంజనీయర్లు ఎందరో కావాలి నిజంగా ఈపరిశ్రమలు ప్రారంభించితే ఇప్పుడున్న ఆంధ్రవిద్యార్థులు సరిపోరు. ఆంధ్రవిశ్వకళాపరిషత్తువారు దూరదృష్టితో స్థాపించిన భూగర్భశాస్త్రశాఖనుండి సంపూర్ణఫలితం పొందాల్సినబాధ్యత అంధ్రులలో ఉంది. కొద్దికాలంలో విశ్వకళాలయాలనుండి ఎందరో భూగర్భశాస్త్రవిద్యార్థులు పట్టభద్రులై రాబోవుచున్నారు. వారిజ్ఞానాన్ని వృథాపోనీయకుండా ఉపయోగించుకోవలసిన బాధ్యతకూడా అంధ్రులదే.

దౌర్భాగ్యం అంధ్రయువకులకు తప్పుతుంది

మద్రాసురాష్ట్రంలో చెప్పుకోదగిన ఖనిజపరిశ్రమ ఏమున్నా ఉన్నదా? అంటే, అది కాస్త అంధ్రదేశంలోనే ఉంది. విశాఖపట్నం,గుంటూరులమాంగనీసుఖనిజం, నెల్లూరుమైకా, కడపరాళ్లు, రాజమండ్రి గ్రాఫైటు, రాయలసీమబరైటీసుముఖ్యంగా చెప్పుకోతగిన ఖనిజపరిశ్రమలు. అమూల్యమైన ఈఖనిజాల్ని యావత్తు ఇతరదేశాలకు ఎగుమతిచేస్తున్నాం. 1937-38 సం॥లో 128 లక్షలరూప్యకుల విలువగల మాంగనీసుఖనిజం విశాఖపట్నంనుండి ఎగుమతి అయింది. ఈఎగుమతిఅయిన ఖనిజాలకు బదులు వాటితో తయారుచేసిన సరకులను మనదేశానికి దిగుమతిచేసుకుంటున్నాం. ఈ విధానంలో మనదేశం నానాటికి ఆర్థికంగా బలహీనమైపోతోంది. ఈవిధంగా ఎగుమతి చేయకుండా అంధ్రదేశంలోనే పరిశ్రమలు స్థాపించితే ఆర్థికంగా, సాంఘికంగా దేశం బలవత్తర మౌతుంది. ఉద్యోగాలకై ఇల్లువాకిలివిడిచి, దేశాలపాలైపోవలసిన దౌర్భాగ్యం అంధ్రయువకులకు తప్పుతుంది.

ఇరవైశతాబ్దిలో స్వయంకృషివల్ల అభివృద్ధిపథమని అలంకరించి ఇతరదేశాల్ని ఛిక్కబెంచే దేశాలు రెండే. అవి రష్యా జపానుదేశాలు. ఓమహత్తరకార్యశూరత్వంతో భూగర్భశాస్త్రజ్ఞులు రష్యాదేశాన్ని గాలించి బెదకి ఎక్కడెక్కడ ఖనిజసంపద ఇరికిఉందో తెలియపర్చారు. ఇంకో మహత్తరశక్తి నుపయోగించి ఆఖనిజసంపదను సంపూర్ణంగా ఉపయోగించుకుని నేడు రష్యా తనకుమించిన శత్రువుని జర్మనీని సైతం ఓడించి తరుముతోంది. ఈదేశాభ్యుదయానికి ఓపాతికసంవత్సరాలుమాత్రమే కావలసివచ్చింది. అలాగే జపానుదేశంకూడాను. ఓ అర్ధశతాబ్దులో గురువునిమించిన శిష్యుడైంది. నేటి జపానుపరిశ్రమలు తనలక్ష్యంగా తీసుకున్న పాశ్చాత్యపరిశ్రమలనే మరిపిస్తున్నాయి.

ఇదంతా అంధ్రదేశంకూడా చేయగలదు కార్యానికి పూనుకుంటే రష్యా జపానులు తీసుకున్నంతకాలంకూడా అక్కరలేదు..

నాటకరంగం ద్వారా ప్రజాప్రబోధం

ఢిల్లీ ప్రజా నాటకమండలికి శ్రీమతి సరోజినీదేవి సందేశం

న్యూఢిల్లీ, జనవరి 28:—

పూర్వచరిత్రను, వర్తమానమును, భవిష్యత్తును ప్రజలు చక్కగా అవగాహన చేసుకో గలందులకు, సంక్షిప్తమే బలమని వారికి బోధ కావలందులకు ప్రజానాటక మండలి ప్రదర్శనములు తోడ్పడ వలెనని శ్రీమతి సరోజినీ నాయుడుగారు నేడు ఢిల్లీలోని భారత ప్రజానాటక మండలికి సందేశం పంపించినారు.

నాటకరంగం ప్రప్రథమ ప్రజా విశ్వవిద్యాలయమనీ, ప్రపంచంలో ప్రజాజీవనాన్ని అతిసహజంగా వ్యక్తపఱచగలిగినది నాటకమేననీ, కాలానుగుణ్యంగా, తరతరానికీ నాటకపు కథావస్తువు మార్పుజెందుతూ వుండవచ్చుననీ ఆమె తన సందేశంలో జెబుతున్నది.

నాటకరంగమును సాధనంగా వినియోగించుకుని ప్రజల హృదంతరాళములను వృద్ధిపఱ చుటానికి భారత ప్రజానాటక మండలి ప్రశంసనీయంగా తలపెట్టిన ఉద్యమం ఫలప్రదం కావాలని ఆమె ఆశించింది.

జండు బాలామృతం

బలహీనమైనబిడ్డలకు పుష్టియు బలమును గల్గించును.

ధర బుడ్డి 1 కి రు 0-15-0

క్యాబలాసుకావలసినవారు ఈక్రిందివారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును.

మదరాసురాజధాని ఏజంట్లు:—

దామోదర్ అండు కంపెనీ,

118 పైనప్పనాయకన్ వీధి, మదరాసు.

జండు స్వచ్ఛమైన మందులను ఆంధ్రదేశములో జండు ఏజెంట్లవద్దనే కొనవలయును. ఇతర చోట్లలో కొనరాదు.

యౌవనము

మలబద్ధకము, స్వప్నస్ఖలితము వీటికి మదనమంజరిమాత్రలు శ్రేష్ఠమైన టానికం. ధాతుపుష్టివృద్ధికలిగి ఉత్సాహంకల్గును. బిల్లీ కూ 1 మదనమంజరి ఫార్మసీ, 184 పైనాలబాగు, మద్రాసు. కొరవి వీరంగ్లు:—శివనంజప్ప అండు కో. కాకినాడ:—లక్ష్మీనారాయణ అండ్ కో, యెయిస్‌రోడ్డు. బెజవాడ:—నివాస్ మెడికల్ స్టోర్సు, పాతబస్టాండు. తాడికొండ:—నేటివు డాక్టరు ఫార్మసీవారు. బళ్లారి:—ఇ. యస్. కృష్ణయ్య, కంట్రోలరారు. తిరుపతి:—లైటింగ్ మెడికల్ స్టోర్సు, గాంధీరోడ్డు. ఉరవకొండ—గట్టు నారాయణప్ప అండ్ సన్సు

నరములపటుత్వమునకు మెహతాకంపెనీవా

భాస్వరతైలము

(పైపూతకు)

శరీరములో ఏభాగమునందున్న నొప్పులనైనను నిమ్షాలించు దివ్యౌషధము. ధాతుపుష్టికి దీనిని పైపూతకువాడి, మర్దనచేసిన క్షీణించిన నరములకు పటుత్వము చేకూర్చును.

K. S. MEHTA & CO.,
Chemists & Druggists,
234, China Bazar, MADRAS

ఉచితము

ఏభాషలోనైనా, వైద్యము, హోకియ్, డాక్టరుగా అనుభవముగాని, నేర్చుకొనవ ఆసక్తిగాని యుండి తగుయోగ్యతాపత్రములు లేని యిబ్బందిగలవారు యింటిలోకూర్చుండియే తమయోగ్యతకు తగిన సర్టిఫికేట్లు బడసే పద్ధతి ఉచితముగా తెలిపెదము. మేమున్న అందరివంటిసలహానే యిచ్చెదమని ఉపేక్షింపక నేడే యొకకార్డు వ్రాసి మేలుపొందుడు.

భృగునాడినిలయం,
ఆత్మకూర్ పోస్టు (కర్నూలుజిల్లా)

పూర్ణచంద్రోదయము

అత్యద్భుత బలవర్ధక రసాయనము. క్షయ, శ్వాసకాసలు, కుక్కినట్టము, నరముల బలహీనత, పురాణజ్వరము, శరీరము ఆరిపోవుట మొదలుగనవి హరించి ధాతుపుష్టి బలము తేజస్సు కలిగించును.
60 మాత్రలు రు. 13-8-0 పోస్టేజి రు. 0-12-0

చరకాశ్రమము

92, అగ్రహారం :: గుంటూరు.

TIMES HAVE CHANGED!

TIME-KEEPERS IN

B.C.1400

and in 1944

కాలం మారిపోయింది!

తూడటానికి వింతగానే వుండవచ్చును. ఇప్పటికి 3000 సం॥క్రితం యీరోజుల్లో శాలదర్శినిగా వుపయోగింపబడేది. క్రీస్తుపూర్వం 1400 సం॥ ఈజిప్టుదేశపు గడియారం నాటిదుంచి, నేటి యాధునిక మైన, అందమగు గడియారాలమధ్యన్ని శతాబ్దాలు గడిచినవి. గడియారాలు, ఇంతగా అలవాటయ్యేటప్పటికి వాటిని అభివృద్ధి పరచడంలో శతాబ్దాలనుంచి పడ్డున్న పనితనం గురించి మరిచిపోయినాము. గడియారం గొప్ప శాస్త్రీయమైన పనిముట్టు కావడంతేత మంచి వస్తువుకనైనదానిని చూచుకొనుట అవసరం. అందులో వెస్టెండ్ ప్రశస్తమైనది.



మీడియం మీనియేచరు "ఎ"
18 క్యా॥ పాలిడ్ గోల్డు, లరుసైజు రు. 330

మీడియం మీనియేచరు "బి"
18 క్యా॥ పాలిడ్ గోల్డు, లరుసైజు రు. 310

మీడియం మీనియేచరు "సి"
18 క్యా॥ పాలిడ్ గోల్డు, లరుసైజు రు. 375

రవాణాలు సరిగా లేనందున, ప్రకటించిన రకాలన్నీ మేము సప్లయి చేయలేకపోవచ్చును. కాని మా షాపులలోవుండి పాద్యమైనదానికరకు అర్డరు ప్రకారం గడియారాలు పంపుబడుచుండును.

వెస్ట్ ఎండ్ వాచ్ కంపెనీ, బొంబాయి & కలకత్తా.

WEST END WATCH Co

BOMBAY CALCUTTA

పాన్ డ్యాన్

ఇన్‌ష్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్,

(1938 సం॥ ఇండియాలో ఇన్‌కార్పొరేటు చేయబడినది)

ప్రధాన కార్యాలయము—మధుర

బొంబాయి బ్రాంచి: లాయడ్సు బ్యాంకు బిల్డింగు, హారకబి రోడ్డు, బొంబాయి.

అహమదాబాదు బ్రాంచి: నెం. 1761, గాంధిరోడ్డు, అహమదాబాదు.

వివిధరకముల అగ్నిభీమా.

చందావేసి, చెల్లించిన మూలధనము	...	రు. 15,00,000
ఇన్‌ష్యూరెన్సు ఫన్డ్సు, రిజర్వు	...	రు. 23,94,606
		రు. 38,94,606

చీఫ్ ఏజంట్లు:

మెసర్సు ఎ. & యఫ్. హార్వి,
మధుర, తూత్తుకుడి, అంబాసముద్రము మున్నగునవి.

మెసర్సు కె. యం. యస్. లక్ష్మణయ్యర్ అండ్ సన్సు,
మధుర, దిండివనం, మదరాసు, నగరి, బెజవాడ, కాకినాడ & విజయనగరము.

వివరములకు పై ఆఫీసులలో దేనికైనను వ్రాయవచ్చును.

వేజీలు వస్తుగుణప్రకాశిక వెల 1168 5-0-0

ఆయుర్వేదభూషణ, పిటూరి వాసుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికలపేర్లను తెలుగువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగణములు, గొప్పదోషప్రయోగములు, నవీనవైద్యకమతము ననుసరించి గుణములు అభివర్ణింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషను పేరు తెలుపువెంట చార్జీలు మేమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతి పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసినది.

శతమహాదివ్యవిశేషమైన & తోడా బ్రహ్మసిద్ధదూరము

సమస్త సుఖవ్యాధులకు రాజౌషధము. స్త్రీల ఋతుశూలలు, కుసుమరోగములను మాన్పును. ఆంధ్రదేశమంతటా బ్రాంచీలు కలవు. శాస్త్రీయమైన 202 ఆయుర్వేదౌషధములు విక్రయమునకు దొరకును.

ప్రేమజంగారాడ్డి వైద్యశాల, కాకినాడ, తూర్పుగోదావరి.

స్వస్తిక్‌వారి నూతన చిల్లరధరల ప్రకటన

అల్బాయిన్సాబీ, సెల్సియర్ లేక మిలియల్ అన్నజల లేక పేస్టు హ్యాబిజలేటులు. సాధారణముగా వైద్యులవద్దనూ, మందుల అంగడులలోను మా బ్రాంచీలలో కాని దొరుకుచున్నవి. అవసరమైన వివరములకు మాకు వ్రాయగలరు.

స్వస్తిక్ టర్కిషిదాన్ బిళ్ల 1-8	....	....	రు. 0-3-0
కాంతి టాయిలెట్, పెప్పర్‌మింట్, బిళ్ల 1-8	....	....	రు. 0-4-6
కాంతి టాయిలెట్, అలిఫిల్ వైజ్, బిళ్ల 1-8	....	....	రు. 0-1-8
షేవింగ్ స్టిక్, మెబల్ కంటెయినర్సులో, స్టిక్ 1-8	....	....	రు. 0-9-0

స్వస్తిక్ ఆయిల్ మిల్సు లిమిటెడ్,
(Reduced) బొంబాయి 15.

జ్వరమునకు కార్బిస్ ఏగు మిక్చర్ ఉపయోగించండి

దాదా అండ్ కో., పి. టి. మద్రాసు.

సులభమార్గము దగ్గు, ఆయాసము నివారించుకొనుటకు

కాశ్మీర్ ఒకటిచే

శ్రీ రసముద్రం ఫార్మసీ, రాజమహేంద్రవరము.

కథలు - గాథలు

'గ్రీకుమాతృకలోనుంచి బ్రాహ్మణులుచేరినకూటసృష్టి'

శ్రీ దిగవల్లి వేంకటశివరావు

క్రీస్తుకు పూర్వం ఐరోపాదేశాలలో ఒక్క నెలను వెలిగి మాటుమణిగిన కరింథక నాగరక సామ్రాజ్యాలకాలంలో హిందూదేశముతో వాణిజ్యవ్యాపారములు జరుగుతూవుండినందువల్ల మన దేశముయొక్క ఆర్యవిజ్ఞానము నీతి మతధర్మములు సంస్కృతభాషలోనుంచి గ్రీకులాటిను భాషలలోకి ప్రవేశించి వాటిద్వారా ఐరోపా దేశంలో నలుదెసలా వ్యాపించినవి. కాని క్రీస్తుశకారంభం అయినతరువాత ఆసామ్రాజ్యాలు అస్తమించగా ఈ విజ్ఞానమున్ను విస్మృతమైపోయినది.

క్రీస్తుతరువాత అయిదారువందల సంవత్సరాలకు మళ్లీ ఈవిజ్ఞానజ్యోతిని అరబ్బీదేశీయులు గ్రహించితమ భాషద్వారా ప్రాక్పశ్చిమాలకు ప్రసరింపజేశారు. సంస్కృతి సాహిత్యము ఖగోళ భూగోళ గణితశాస్త్రములు, వైద్యవిద్య, శాస్త్రవిజ్ఞానము అరబ్బీ విద్వాంసులు అరబ్బీభాషలోని కనువదించగా అరబ్బీదేశములోనుంచి ఆఫ్రికాలోనికి పారశీకతురుష్కదేశాలకూ ఐరోపాకుకూడా అది పాకింది.

క్రీస్తుశకము 13 వ శతాబ్దము మొదలు స్పెయిను ఇటలీదేశములలోనుంచి పారశీకతురుష్కదేశములనుంచీ వర్తకులు వచ్చి హిందూదేశముతో విరివిగా వ్యాపారం చేయడం ప్రారంభించారు. ఈమార్గముల వెంబడిని మనదేశపు వస్తువులు ఐరోపాలోని దేశాలకు ఎగుమతి అవుతూవుండేవి. తురుష్కులీవ్యాపారమార్గమును అరికట్టగా ఐరోపాదేశాలవర్తకులు కష్టపడి 15 వ శతాబ్దంలో హిందూదేశానికి సముద్రమార్గములను కనుగొని వ్యాపారంచెయ్యడం ప్రారంభించారు.

అప్పటికి హిందూదేశము మొగలాయి చక్రవర్తుల పాలనములో శాంతిని అభివృద్ధిని కలిగి సుభిక్షంగా వుంటూ భాగ్యభోగ్యములతో తులతూగుతూ వుండేది. ఐరోపాలోని వివిధదేశాల ప్రజలు తమ దేశాలనుంచి యిక్కడికి వచ్చి తిరిగివెళ్లిన వర్తకులద్వారా ఇది చాలా భాగ్యవంతమైన దేశమనీ చాలయిరి విన్నారేగాని ఇక్కడి సంస్కృతి వాఙ్మయములోని ఉద్గ్రంథములను గురించిగాని వేదశాస్త్రములనుగురించిగాని వారు వినలేదు. గ్రీకు అరబ్బీభాషలద్వారా ఐరోపాలో వ్యాపించిన శాస్త్రవిజ్ఞానములో నూడువంతులు హిందూదేశంనుంచి సంస్కృతభాషలోనుంచి తమకు సంక్రమించినదేనేసంగతిని ఇక్కడికి వచ్చిన పాశ్చాత్యవర్తకులుగాని ఆదేశవాసులుగాని గ్రహించలేకపోయారు.

క్రీస్తుశకము 16 వ శతాబ్దము మొదలు ఈదేశానికి వచ్చిన మిషనరీలకు ఈదేశం యొక్క మతగ్రంథాలనుగురించీ శాస్త్రగ్రంథాలనుగురించీ తెలిసినా వారికి మన యందుగల అసూయాభావంవల్ల వాటిని గురించి ప్రచారంచెయ్యలేదు. ఆబ్రహాం రోజర్ అనే ఆతను 1651 లో భర్తృహరిసుభాషితాన్ని డచ్చిభాషలోనికి అనువదించాడు. ఇంకా కొంతమంది కొన్నివిషయాలను తమభాషలోకి అనువదించారుకాని అవి సంస్కృతవాఙ్మయంసంగతి వారికి తెలియలేదు. కొందరు స్వార్థపరులు ఈదేశాన్ని గురించి లేనిపోనిసంగతులు కల్పించి ప్రచారం చెయ్యడం ప్రారంభించారు. ఒక జెనూటు మిషనరీ పదిహేడవశతాబ్దంలో ఒకగ్రంథాన్ని రచించి. ఆచే హిందువులవేదమని ఐరోపాలో ప్రచురించగా కొందరు మోసపోయి నిజమని నమ్మారు.

ఇలాంటిస్థితిలో పద్దెనిమిదవ శతాబ్దంలో కొందరు ఐరోపాదేశవిద్వాంసులు ఈదేశానికివచ్చి సంస్కృతభాషనుగురించి నిజంగా పరిశ్రమచేసి అదియొక గొప్పభాష అనిన్నీ అందులో అనేక అమూల్యగ్రంథాలు వున్నాయనిన్నీ చెప్పేసరికి ఐరోపావ్రజలు విస్మయమొందారు. ఇది నిజమని నమ్మలేకపోయారు.

సంస్కృతభాషనుగురించీ వాఙ్మయాన్ని గురించీ కృషిచేసి దీనిని ఐరోపాదేశంలో ప్రచారం చెయ్యడానికి ఒకశతాబ్దంపట్టింది ఆఖరికి జర్మనీనుండివైన దేశాలపండితులు తమ యావజ్జీవమూ, కృషిచేసి సంస్కృతాన్ని సాధించి సంస్కృతవాఙ్మయంలో ముఖ్యగ్రంథాల నన్నింటినీ చదివి ఆయా భాషలలోకి పుస్తకాలలో ప్రచురించారు. గ్రీసురోము దేశాలరెంటిలో నూ కలిసి ఎంత అమూల్య వాఙ్మయము వున్నదో అంతవాఙ్మయము ఒక్కసంస్కృతభాషలోని పూర్వవాఙ్మయంలోనే వున్నదనేసంగతి రుజువు అయినది. ఇకా యిప్పటికి కొత్తపుస్తకాలు కనబడుతూనే వున్నాయి.

ఈకృషి జరగకపూర్వం నూటయాభై సంవత్సరాల కిందటిమొట్టమొదటిసారి సంస్కృతం ఒకగొప్ప భాష అనిన్నీ అందులో అనేకవిషయాలను గూర్చిన అమూల్యగ్రంథాలున్నాయనిన్నీ అది ఒకగొప్పవాఙ్మయమనిన్నీ ఇక్కడనుంచి వెళ్లినవారు ఐరోపాలో చెల్లడించేసరికి చాలామంది హేళన చేశారు. ఎక్కడనో మారుమూలభూమిలో ఈ హిందూదేశంలో ఒకగొప్పభాష వాఙ్మయమూ వున్నమాట సర్వాబద్ధం అన్నారు. బహుశా పొరపాటుపడి వుంటారన్నారు.

సంస్కృతలిపిని అందులో వున్న గ్రంథాలలోనివి కొన్ని విషయాలను చూపించగా ఐరోపాదేశంలో కల్లా నాగరికతకు విజ్ఞానానికి పుట్టినిల్లయిన గ్రీసుదేశంలో పూర్వకాలం ప్రసిద్ధిల్లి వర్ధిల్లిన గ్రీకుభాషనుగురించీ గ్రీకువాఙ్మయాన్ని గురించీ అలెగ్జాండరు దండయాత్ర తరవాత (అనగా క్రీస్తుపూర్వం 26 తరవాత) తెలుసుకుని తెలివితేటలు గల హిందూదేశపుబ్రాహ్మణులీ సంస్కృతభాషనూ సంస్కృతవాఙ్మయాన్నీ గ్రీకుమాతృకనుబట్టి సృష్టించారని కొందరు తెలివిగలవారన్నారు. ఇలాగ వాదించినవారిలో 'డుగాల్డుస్టీవార్టు' అనే తత్వశాస్త్రజ్ఞుడొకడు.

క్రమక్రమముగా పాశ్చాత్య విద్వాంసులు సంస్కృతంసంగతి ఐరోపాలో ప్రచారం చేస్తూవున్నా చాలాకాలంవరకూ ఈ అభిప్రాయం పూర్తిగా అంతరించలేదు. విర్లాండు దేశంలో డబ్లినునగరంలో ఒక ప్రొఫెసరుగారు 1888 లో ఉపన్యసిస్తూ చాలా హేతువులు చూపుతూ ఆవాదమును సమర్థించుటకు ప్రయత్నించాడు.

(A Histors of Sanskrit Literature A. A. Mocdonall, P. P. 1-2.)



"రాజ్యాంగచట్రం ఎంద్రోలు మనచేతుల్లోనే వుండాలి. న్యాయంగా పరిపాలన జరగాలంటే దాలా కాలంవరకూ కేంద్రంలో మంచిబలంగా వుండాలి. ఆ బలం బ్రిటిషువారిదే తప్ప మరొకరిదవడానికి వీలులేదు." ఈస్టిండియా అసోసియేషన్‌లో సర్ హెన్రీ డ్రెయిన్‌గారి ప్రసంగం నుంచి.

విఖ్యాతశాస్త్రజ్ఞుల పరిశోధనాలయం

"కాలిఫోర్నియా టెక్నలాజికల్ ఇన్‌స్టిట్యూటు" చరిత్ర

సర్ సి. వి. రామన్ మున్నగు ప్రసిద్ధ శాస్త్రజ్ఞులు అందరూ ఇక్కడ పనిచేసినారు

అమెరికా సంయుక్తరాష్ట్రముల ఆగ్నేయఖండమునందు లాస్‌ఏంజిల్స్ నగర సమీపమున విల్సన్‌శిఖరానికి పసిఫిక్‌సముద్రానికి నడుమవున్న పారవంతమైన కొండవెత్తైనమీద పసడేనావద్ద (Pasadena) నిర్మితములై యున్న తెల్లటి పాలరాతి కట్టడముల సమూహమందు అనేకజాతుల విఖ్యాత విజ్ఞానవేత్తలు మానవుని జ్ఞానసీమలను మరింత ముందుకు తోసుకొనిపోతున్నారు. (పరిశోధనల ద్వారా మానవుడింతకరకూ సంపాదించిన విజ్ఞానాన్ని అభివృద్ధి పరుస్తున్నారు.)

ఆ భవనాలు కాలిఫోర్నియా పారిశ్రామిక శిల్పకళా శిక్షణాలయానికి సంబంధించినవి. సాధారణంగా జను లందరూ దీనిని "కాల్‌టేక్" అని పిలుస్తుంటారు. సంయుక్తరాష్ట్రాల జ్యోతిర్విద్యావిదుడు డా. జార్జ్-ఇ-హేల్ మౌంట్‌విల్సన్ నక్షత్రవేధశాలను కట్టించడానికి కాలిఫోర్నియాకు వచ్చి అక్కడ వకగొప్ప వైజ్ఞానిక కేంద్రమును స్థాపించవలెననే ఉద్దేశముతో అక్కడే శిబిరవాస మేర్పరచుకొన్న పిదప గతించిన ఈ 22 ఏండ్లకాలములోనూ ఏర్పడిన ఉపన్యాసక, పరిశోధకవర్గమునందు దిపుడు 9 మంది నోబెల్ బహుమానుల గెలిచినవారున్నారు. ఈ శిక్షణసంస్థ ప్రపంచమంతటా ప్రఖ్యాతిని గాంచి అనేక విద్యాకేంద్రములలో ప్రత్యేకవైశిష్ట్యమును సంపాదించినవారిని తన సంపత్తి సౌకర్యములందు పాలుగొనడానికి ఆకర్షించియున్నది. కీర్తించియున్న భౌతిక ప్రపంచాన్వేషణ వేత్తలలో అగ్రేసరులైన 'విల్లెండీ ఇట్టన్' సర్ జేమ్స్‌జీన్స్' 'డా. ఆల్‌బర్ట్ ఐన్‌స్టీన్' మున్నగువారు ఇక్కడికి తీర్థయాత్రనుగావించియున్నారు. భూమండలమున గల మహాప్రసిద్ధ అంతర్జాతీయప్రదేశాలలో ఇదీ వకటి. ఆక్స్‌ఫోర్డు, న్యూనిచ్, కలకత్తా యూనివర్సిటీ, పారిస్‌లోని క్యూరీ విద్యాకేంద్రం,

పాల్ ఈహ్రన్‌ఫెస్ట్
రష్యా భౌతికశాస్త్రవేత్త

హాలాండునందలి జాక్ కాసిమీర్ యూనివర్సిటీ లేడెన్, క్రేంబ్రిడ్జ్, టారెంటో, ఫ్లోరెన్స్ లోనగు అనేక సంస్థలవారు తమతమ ఉత్తమోత్తమ విజ్ఞానులను ఇచటికి పంపుతుంటారు

కాల్‌టేకు కథనం కేవలం వైజ్ఞానికులకు సంబంధించిన చరితమేకాదు; వ్యవసాయవేత్తలకూ అందులో భాగముంది. కెనడా దేశంలో బుట్టి, సంయుక్తరాష్ట్రాలలో కలపవ్యాపారం గావిస్తూ ఉండిన 'ఆర్థర్ ఫ్లెమింగ్' విశ్రాంతికొరకు పసడేనాకు పోయి ఉన్నతరుణంలో అక్కడి వకమాన్యుయల్ ట్రెయినింగ్ స్కూలుకు ట్రస్టీగా వుండడానికిగాను ఆహ్వానించబడిన నాటినుండి దీని చరిత్ర ఆరంభిమవుతుంది. ఆయన ఉదారాశయాలు గల వ్యక్తి. పరిశ్రమలకు సహాయపడగల రసాయన శాస్త్రానికి వైజ్ఞానిక విద్యలను అభివృద్ధిపరచవలెననడంలో గట్టినమ్మకంగలవాడు. 64 వ ఏట ఆయన డా. హేలును కలుసుకొని కేవలం పరిశోధననిమిత్తం ఒక సంస్థ నేర్పరచవలెననే ఆయన స్వప్నగాథను ఆలకించాడు. తన శేషజీవితమునకు గాను ఒక వార్షికమును ఏర్పాటు చేసుకొని 50,00,000 డాలర్ల తన యావదాస్తినీ ఆ చిన్న పారిశ్రామిక విద్యాలయానికి ధారపోశాడు.

విఖ్యాత నాయకుల చేరుకొనుట — ప్రతిష్ఠిత భౌతికశాస్త్రవేత్తయగు 'డా. రాబర్టు మిల్లికాన్' నూరాయనిక శాస్త్ర విదుడగు 'డా. ఆర్థర్ నోయిస్'ను చేర్చుకొన్నాడు హేల్ (తన సంస్థలో). అట్టివారు అధిష్ఠాతలుగ, ఆ స్కూలులు కాలిఫోర్నియా పారిశ్రామిక శిల్పకళాశాలయను పేరు మార్పుతో ఇతర విద్వాంసులను ఆకర్షించసాగింది. ఆనువంశిక సూత్రములలో మహాపరివర్తనము గావించిన 'థామస్‌హంట్ మార్గన్' జీవశాస్త్ర (Biolgy) విభాగానికి అధిష్ఠాత. 'డా. విలియం జెన్నింగ్' రాజకీయ విజ్ఞానము నేర్పడానికి కెనడానుండి వచ్చి ఇక్కడ చేరాడు. హంగరీదేశ నివాసియైన 'థియోడర్ వాన్ కర్మన్' వైమానిక శాస్త్రంలో గొప్ప ప్రామాణికుడు- జర్మను యూనివర్సిటీలోని తన పనిని మానుకొని సంయుక్తజాతులు లాభము పొందుతున్నచోట విద్యావ్యాసంగము గావింపవలెనని ఇక్కడ చేరాడు. కలకత్తా యూనివర్సిటీయందలి భౌతికశాస్త్రవేత్త సి. వి. రామన్ డా. మిల్లీకను వద్ద సహాయకోపన్యాసకుడుగ ప్రవేశించాడు. వీరూ మరికొందరూ చేరి చేయుగడగిన పరిశోధక కార్యప్రాముఖ్యంవల్ల ఈసంస్థ ప్రపంచమునంతటినీ ఆకర్షించింది అతి శీఘ్రంగా.

ఇక్కడ జరిగే పరిశోధనలు అనేక విభాగాలు: విశ్వాత్మక కిరణాలు అణురచన, సూర్యతత్వము, ఆనువంశిక యాంత్రికులు, ప్రకాశవేగం, ఎలక్ట్రానులు, కాలాపకాశముల సంబంధం, మున్నుగాగల జీవద్ విజ్ఞానవేత్తలలో ఎవరికో కొందరికి సూత్రమే అవగాహనం కాగల క్లిష్టవిషయాలు - తుదకు మానవసంఘానికి లాభదాయకములగ పరిణమించునట్టివి-ఇక్కడ పరిశోధితము లవుతూ వుంటవి. అంతేకు కొంచెము పూర్వము.

Sage brush తో నిండుకొని వుండిన ప్రదేశంలో విలువైన, సునిశిత సాధనాపకరణ పూర్ణములైన ప్రయోగశాలలు వెలిశాయి. 10,00,000 వోల్టుల ఎక్స్-రేనాళికతో గామా కిరణాలను (Gamarays) సృష్టించడానికి డెన్మార్కునుంచి వచ్చి చేరాడు 'ఛార్లెస్ సి. లారిటు సేన్' ఎలక్ట్రానుల గమనవేగాన్ని కొలవడానికి గాను ఒక పరికిల్పష్టమైన ఉపకరణం గని పెట్టేటి నిమిత్తం 'జెస్సీ డబ్ల్యు. ఎమ్. డుమాండ్' ఫ్రాన్సు దేశాన్నుంచి వచ్చి మూడేండ్లు పరిశోధించి కనిపెట్టగలిగాడు అట్టి సాధనాన్ని. విల్సన్ శిఖరంమీద శక్తిమంతమైన దూరదర్శిని ద్వారా ఇంతవరకు ప్రవేశింపని విలుకాని మహాకాశంలో ఎంతో దూరం జొరబడడానికి అవకాశం దొరికింది, మానవుడికి.

ఈ విద్యలను అమలు పరచడంచేత సమాజముయొక్క పరిశ్రమలకూ, సంపత్తికి ఎంత సహాయం కలిగిందీ వెంటనే గోచరమైంది. మిసుల విలువైన రేడియమునకు బదులు గామాకిరణాలను సృష్టించడానికి పనికివచ్చే మంచిసమర్థవంతమైన లెజారెటు రేని గట్టిగని ఇచ్చారు దక్షిణ కాలిఫోర్నియా ఏడిసన్ కంపెనీవారు. దక్షిణ కాలిఫోర్నియాను విమాన పరిశ్రమ కేంద్రంగా ఏర్పరచుకోడానికి గల కారణాల్లో డా. థియోడర్ కర్మన్, ఆయనశిష్యులూ కలసి కావించిన వైమానిక ప్రయోగాలుకూడా ఒక కారణం. కేవలం ఈ కాలిఫోర్నియాయే పారిశ్రామిక శిక్షణాలయంలో శిక్షణము

(6 వ పేజీ చూడుడు)

వంగదేశంలో ఈతిబాధలు

వైద్యులకు డా॥ బానుగారి విన్నపం

సెన్నపురి, జనవరి 29:—

'బెంగాలులో భూమండల క్రింద నేడు 50 లక్షలమంది మరణించారు. వ్యాధులవల్ల ఈ ఏడాది కోటిమంది బాధపడుతున్నారు. అక్కడ పరిస్థితులు చక్కబడినవన్న మాటకల్ల. తుఫాను చిక్కి శల్యావశిష్టమైయున్న అక్షపంజరాలకు మలేరియా తగలటంతో రోగాన్ని తట్టుకునే ఎత్తులేక మూడు రోజుల్లో శాశ్వత నిద్రపోతున్నారు. పీడిత ప్రజానీకానికి వైద్యచికిత్స చెయ్యటానికి త్యాగబుద్ధిగల యువకవైద్యులంతా పూనుకోవాలి' అని డా॥ బి. కె. బాసు (వైద్యులకు పెల్లిన కాంగ్రెసు వైద్యదళ సభ్యుడు) వారి గౌరవార్థం వుడ్‌బ్యాండ్సులో నిన్న సాయంత్రం పురప్రముఖు లిచ్చిన విందు సందర్భాన మాట్లాడుతూ చెప్పారు.

వైద్యుల ఆదర్శాన్ని, అక్కడి తమ అయిదేండ్ల అనుభవాన్నిగూర్చి ఇల్లా చెప్పారు. జపాను దాడిమొదలుపెట్టి ఏడేండ్లయినా, విదేశాలనుంచి సప్లయిలు తగినన్నివచ్చే ఆశలు అడుగంటినా వైద్యులు ఇంతకాలం నిలచి పోరుతోరుచేస్తే వారి సంకల్పశక్తి, దేశభక్తి నిరుపమానాలు 'దేశంకోసం డబ్బుంటే డబ్బియ్యి, మేధస్సువుంటే మేధస్సును వినియోగించు, శక్తివుంటే శక్తిని ధారపొయ్యి' ఈ ధోరణిలో 45 కోట్లమంది వైద్యులు పార్టీ విభేదాలు మరచిపోయి, భాగ్యవంతులు, పేదవారు, విద్యార్థులూ, ఉపాధ్యాయులూ, వైద్యులూ, ఇంజనీర్లు సర్వులూ అమోఘసంకల్పంతో పోరుతున్నారు.

వైద్యులకు తగిన వైద్యసహాయంలేదు. 45 కోట్లమందికి 7 వేలమంది వైద్యులేవున్నారు. మన దేశంలో 40 వేలమంది వైద్యులున్నారు. వైద్యుల ఆదర్శాన్ని గమనించి మన వైద్యులు మన సోదరు లందరికీ సహాయంచెయ్యాలి. రోగాలతోనూ, ఆకలితోనూ మరణిస్తున్న ప్రజాకోటికి వుడుతాభక్తిని సేవచెయ్యాలి. అందుకోసం డాక్టరు సోదరుల సహాయాన్ని అర్థించటానికే నేను వచ్చాను. వీరంతా ఇందుకు తోడ్పడుతా రనుకుంటాను.

తొలుత మేయరు నియంతల్లా భాష్యం గారలు స్వాగతంచెప్పారు. డా॥ తిరుమూర్తిగారి అభివందనాలతో సభ ముగిసింది.

కవిశూద్రక స్మృతి

మదరాసు సంస్కృత పరిషత్తువారు ఫిబ్రవరి 22 వ తేదీన శూద్రకస్మృతి సభ జరిపెదరు. "మృచ్ఛకటికంలో హాస్యరసం" గూర్చి 10 పేజీలకు మించకుండా వ్యాసం వ్రాసి కార్యదర్శికి ఫిబ్రవరి 15 వ తేదీలోగా పంపితే ఉత్తమమైన దానికి బహుమతి ఒసంగబడును.

అక్షరాజ్య పక్షపాతులు తరిమివేయాలి

అర్జెంటినాకు ఈడెన్ హెచ్చరిక

లండన్, జనవరి 28:

అర్జెంటైనా తాటస్థ్యం వదలకెట్టినందుకు బ్రిటిషుప్రభుత్వం సంతసిస్తున్నదే కాని, అక్షరాజ్య పక్షపాతులను దేశీయులను జర్మనీ, జపాను ఉద్యోగులను వీలైనంత త్వరలో దేశంలోనుండి అర్జెంటైనా ప్రభుత్వం తరిమివేయవలెనని బ్రిటిషు విదేశాంగ మంత్రి ఈడెన్ నిన్న కామన్సుసభలో ప్రకటించెను.

అర్జెంటైనా ప్రధాన నగరమగు బ్యూనోస్ ఏర్స్‌లోని అక్షరాజ్య రాయబారుల కార్యాలయములు శత్రు గూఢచారుల చర్యలకు కేంద్రస్థానములై వుండెనని ఈడెన్ వెల్లడిచేశెను.

అక్షరాజ్యాలతో ఆర్జెంటైనువిడిపోయింది

బోనైర్సు, జనవరి 28:—

అక్షరాజ్యాలతో అర్జెంటైను రాజ్యం ఆర్థిక, వర్తక వ్యాపారసంబంధములను విడగొట్టుకొన్నదని అర్జెంటైను ప్రభుత్వం నేడు అధికారికత్వా ప్రకటించింది.

జపానుతో రాయబార సంబంధములను అర్జెంటైను విడగొట్టుకున్నదని జపాను విదేశాంగ సహాయకార్యదర్శియను ఘూనిచీ మట్సుమోటోగారితో నేడు జపానులోని అర్జెంటైను రాయబారి తెలియజేశెను. ఈ విషయమును జపాను వార్తాసంఘం ప్రకటించెను.

మిత్రరాజ్యాల అంతర్జాతీయ సమితి

వాషింగటన్, జనవరి 29:—

ప్రపంచశాంతి రక్షణకొరకున్నూ, ప్రస్తుత సంగ్రామంలో మరింత ఎక్కువ సామరస్యంతో పరస్పరము తోడ్పడుటకొరకున్నూ, యుద్ధానంతర వ్యవహారవిధానములను గ్రహించుటకున్నూ మిత్రరాజ్యాల ప్రతినిధులు గల అంతర్జాతీయ సమితిని ఏర్పాటు చేయాలని అమెరికా సెనెటు సభ్యుడు బర్టనుగారు సూచించిరి.

సి. ఆర్. గారికి డాక్టరుబిరుదం

హైదరాబాదు, జనవరి 27:—

ఉస్మాని యా విశ్వవిద్యాలయ పట్టప్రదానోత్సవసభలో చాన్సలరు సర్ట్టారి నవాబుగారు యీ దినం సాయంకాలం శ్రీ సి. రాజగోపాలాచారియార్‌గారికి డాక్టర్ ఆఫ్ లాస్ గౌరవ బిరుదం యిచ్చారు.



అందమైన చర్మమునకు నేను ఆవలంబించే మార్గమని
నీనా చెప్పుచున్నది



సౌందర్యమైన చర్మమునకు రూపవతియగు నీనా అనుసరించు మార్గము. ప్రతి స్త్రీకిని ఇది మిక్కిలి ఆవశ్యకము. ఆ మార్గమును ఆవలంబించుట "నా చర్మము మృదువుగాను, నునుపుగాను యింటిలోను లక్స్ టాయిలెట్ సబ్బునేనమ్మియున్నాను. నేను దానివినుగువచ్చునట్లున చర్మముపై రుద్దుకొనుచున్నాను. ఇరిశరీరముపై మచ్చలు గలిగిందు మురికిని పోగొట్టుచున్నది. తరువాత నేను చల్లని నీటితో స్నానము చేయుచున్నాను. ఇట్టి సులభమైన మార్గమును అవలంబించుటవలన నాచర్మము అందముగాను మృదువుగానుయున్నది."

లక్సు టాయిలెట్ సబ్బు

UTS. 84-172 TL LEVER BROTHERS (INDIA) LIMITED

పూర్వం పీఠిభాగవతము

లాడినరోజులలో టికెట్లు అనేవి లేవు. ఎంత మందిజనం వచ్చినా దమ్మిడీ ఖర్చులేకుండా చూచి ఆనందించేవాళ్లు. భాగవతంకూడా బాగా తెల్లవారేవరకూ ఆడేవాళ్లు ఒకసారి భామవేషం మా ఊళ్లో వేస్తే, తెల్లవారి 4 గంటలైంది. ఇంకా "తకథింతకథిం" అని సత్యభామ నృత్యంచేస్తూనే ఉంది. సత్యభామకు అలసట అనేది జన్మలో లేదు. కాళ్లకు కండబలంకూడా ఎక్కువే. లేకపోతే, శ్రీకృష్ణులవారిని ఆవిడ తన్నడం ఎట్లా సంభవిస్తుంది? ఆయనతోకలిసి నరకాసురవధకై యుద్ధరంగానికి ఎంగుకు వెళ్లుతుంది? పత్తాగలది సత్యభామ. కాని, ఆ భామవేషం దూసేవాళ్లందరూ, రాత్రి అంతా రాతిస్తంభాలలాగున, ఓపికపట్టి చూడవలెనంటే, సాధ్యమవుతుందా? కొంతమందికి ఓపిక ఉండేదికాదు. ఒకపెద్దమనిషి లేచి ఈ భామవేషం ఎప్పటికి పూర్తి అవుతుంది? అన్నాడు. ఇంకొకడు లేచి పేషనీల్లు చల్లితేనేగాని భామవేషం తెరలోనికి పోదన్నాడు ఆమె సాధుత్తు శ్రీ కృష్ణులవారి భార్యకదా! అమ్మవారి వేషాన్ని అవమానిస్తూ అట్లా అనవచ్చునా? అని సభలో ఓపెద్దమనిషి మందలించాడు. నాను అన్నదానిలో తప్పులేదని సమర్థించుకుంటూ, ఊరిలోనివారు శ్లేషరూపగా గుమ్మాలలో పేడకలాపిచల్లుకుంటూ ఉండేసమయంలోనేగాని, అమ్మవారు తెరలోకి వెళ్లరని మనవి చేసుకున్నానని తనభావం సభవారికి తేటపరిచాడు. అయితే, తప్పులేదన్నారు

ఊళ్లోముచ్చట్లు

అందరూ. ఆరోజులలో భామకలాపం ఒక్కటే కాదు; బోగంమేళం ఆడించినప్పటికీ, పైము లెక్కగాని, నియమప్రమాణంగాని, ఉండేదికాదు. కాలముయొక్క విలువ అప్పటివాళ్లకు తెలిసేదికాదు. ఏవస్తువైనా ఆరోజులలో కారుచవుకగాఉండేది. అన్నివస్తువులతోపాటు కాలంకూడా ఆరోజులలో చౌకగా ఉండేది. అందుకనే దానిని గుబారాగా వాడుతూ ఉండేవారు.

కాని, యీయుద్ధంరోజులలో అన్నివస్తువులకూ గిరాకీ అమితంగా హెచ్చింది. వానితోపాటు కాలముయొక్క విలువకూడా అమితంగా హెచ్చింది. తెల్లవారి నిద్రలేచేటప్పటికే 8 గంటలవుతోంది. గడియారాన్ని వెనక్కితిప్పడానికి ఎవడికీతరమూ కాదు. గడియారపుముళ్లను ఇంగ్లీషులో గడియారపు చేతు లంటారు. మనబ్రతుకు అంతా దాని చేతులలోనే ఉంది. దానిచేతులు పట్టుకున్నా, దానికాళ్లు పట్టుకున్నా ఆకాలచక్రమనకోసం ఒక్కనిమిషమైనా ఆగనంటుంది. పోనీ! దాని దోవను అది ఒక్కక్షణమైనా ఆగకుండాపోతేపోయింది! దాని వెంట మనము కూడా ఎందుకు పరుగెత్తాలి? కాలమీద కాలు వేసికొని కడుపులో చల్ల కదలకుండా కూర్చోకూడదూ? ఎట్లా కూర్చోగలం?

గోజుకు లక్షగజాలనుద్దేచ స్వదేశ ఫ్యాక్టరీలో తరూరు చేస్తూంటే, గోజుకు పయ్యి బన్నాలఖర్చు దండి ఫ్యాక్టరీలో బియ్యం చేస్తూంటే, రాట్నంతో సెలగోజుల కొకకోక తరూరు చేస్తానన్నీ, గోకలితో రోజు కొక బస్తావడ్లు దంచుతా నన్నీ, ఉన్నకాలం, ఉన్నవ్యవధి యీ విధంగా వినియోగించుకుంటూ కాలక్షేపం చేస్తానంటే, సాధ్యమవుతుందా? రాత్రి అంతా ఒక్క భామవేషంలోనే కాలక్షేపం చేస్తే, మనం కళ్లు నలుపుకొని నిద్రలేచేసరికి, తెల్లవారుసరికి తెల్లవారు పేడ కలాపిచల్లుతూ ఉంటారు. మన భాగవతం మనం కట్టిపెట్టి తెరవెనుకకు అంతర్ధానం కావాలి. తప్పదు.

ఇది యంత్రయుగం, విద్యుచ్ఛక్తియుగం. ఒక్కక్షణంకూడా కాలం వృథా కూడదు. జరుగనలసినకార్యాలాదం యావత్తూ లెక్కప్రకారం పూర్తికావాలి. ఈవయస్సు వచ్చేటప్పటికి యీపని పూర్తికావాలి అనే పట్టుదలతో యావజ్జీవకర్మలూ నియమనిష్ఠగా చాలాకాలంనుంచీ చేస్తూ ఉండే అభ్యాసం మనకుకూడా ఉంది "అష్టవర్షా భవేద్బాలే నవవర్షాతు గోపినీ, దశమే కన్యకా ప్రోక్తా అతఊర్ధ్వం రజస్వలా" అనే ప్రమాణం ఒకటి ఉన్నదనే కారణంచేత ఆడపిల్లను కన్యాదానం చేయవలెనంటే, దశవర్షములు (10 సంll లు) రాగానే వివాహం చేయకతప్పదన్నారు. దశవర్షములు దాటకపూర్వమే వివాహం ఆడపిల్లలకు పట్టుదలగా చేశారూ? లేదా? ఆపైన వయస్సు దాటకుండే ఆడపిల్లకు "గజస్వల" అనే పేరువస్తుంది గనుకనూ, గజస్వలా వివాహంచేస్తే మహాపాతకమనిన్నీ వెంటనే దశవర్ష ప్రాయం వచ్చేసరికి పెళ్లిళ్లు చేశారా లేదా?

ఇప్పుడు శారదాఆక్టు వచ్చింది. 15 సంll ల వయస్సున్నదేనేకాని కల్యాణానికి యీడు కాదన్నారు. పంచదశవర్ష ప్రమాణిక ఇప్పుడు అనుపనించాలి. దేశాని కిది శుభప్రదమన్నారు. దేశం బాగుపడా లంటే దేశలక్ష్మికూడా పంచదశప్రమాణిక తప్ప మరొకటి లేదు. 15 సంll లలో 10 నేలకోట్లు ఖర్చుపెట్టి దేశంలోని కృషి వాణిజ్య పరిశ్రమ లన్నీ కల్యాణప్రదమైన పరిపూర్ణ వికాసంలోకి తీసికొనిరావాలని బొంబాయిలోని వాణిజ్యవిశారదు లందరూ నిర్ణయించారు. పరిశ్రమలతోపాటు సన్నులు కూడా వృద్ధికావాలి. ఈ విశారదులు నిర్ణయించిన దేశకల్యాణప్రమాణికకూడా పంచదశవర్ష ప్రమాణమే నిర్ణయించింది. వాణిజ్య విశారదులుసూచించిన కొత్తవిశారదాచక్రం ఇది. ఈ విశారదానిబంధనవల్ల మన సంసారం బాగుపడుతుందా? కే టి. సాగారికి సంతోషంగానే ఉంది గాని, కోటేశ్వరులకు సంతోషంగా లేదు. యంత్రాలతో పనుగట్టితే లోకానికి శాంతి అనేది ఉంటుందా? బంగారుపళ్లకీ బిల్లుభాగం దక్కితే, మోసే కార్మికప్రసంగం ఏంకావాలి? కర్మకాండలలో కర్మయోగి కరంచందుగాంధి. ఆయన కాలంగారంలో ఉంటే, మనయంత్రాగారాలు దేశాన్ని ఉద్ధరిస్తాయా? అయినా, యిదంతా, ఆయిరోజాలంవెళ్లిపోయిన విజయానంతర విషయం. మన దేశనాయకబంధనవిమోచనానంతరవిషయం. అంతేవరకూ యీసమస్య విషమం:

భావసంచారి.

పంచదశవర్ష ప్రమాణిక

నిర్ణయించిన కారణాలు

పంచదశవర్ష ప్రమాణిక ఇప్పుడు అనుపనించాలి. దేశాని కిది శుభప్రదమన్నారు. దేశం బాగుపడా లంటే దేశలక్ష్మికూడా పంచదశప్రమాణిక తప్ప మరొకటి లేదు. 15 సంll లలో 10 నేలకోట్లు ఖర్చుపెట్టి దేశంలోని కృషి వాణిజ్య పరిశ్రమ లన్నీ కల్యాణప్రదమైన పరిపూర్ణ వికాసంలోకి తీసికొనిరావాలని బొంబాయిలోని వాణిజ్యవిశారదు లందరూ నిర్ణయించారు. పరిశ్రమలతోపాటు సన్నులు కూడా వృద్ధికావాలి. ఈ విశారదులు నిర్ణయించిన దేశకల్యాణప్రమాణికకూడా పంచదశవర్ష ప్రమాణమే నిర్ణయించింది. వాణిజ్య విశారదులుసూచించిన కొత్తవిశారదాచక్రం ఇది. ఈ విశారదానిబంధనవల్ల మన సంసారం బాగుపడుతుందా? కే టి. సాగారికి సంతోషంగానే ఉంది గాని, కోటేశ్వరులకు సంతోషంగా లేదు. యంత్రాలతో పనుగట్టితే లోకానికి శాంతి అనేది ఉంటుందా? బంగారుపళ్లకీ బిల్లుభాగం దక్కితే, మోసే కార్మికప్రసంగం ఏంకావాలి? కర్మకాండలలో కర్మయోగి కరంచందుగాంధి. ఆయన కాలంగారంలో ఉంటే, మనయంత్రాగారాలు దేశాన్ని ఉద్ధరిస్తాయా? అయినా,

కావలెను

ఆంధ్రదేశమంతటా ఆర్గనైజర్లు కావలెను. కష్టపడి పనిచేయువారికి మంచి లేకము కమీషను యివ్వబడును.

ఇంతవరకు ప్రూత్రిమేముబడిన వ్యాపారం 3½ కోట్లకు మించినది.

వివరములకు :

పీపీఖ్సు ఇన్సూరెన్సు కంపెనీ, లి॥ 30, మౌంట్ స్ట్రీట్, జ. టి. మద్రాసు.

ఎస్. ఎస్. కొట్లు. వి.ఎస్. మూర్తి.

ఎఫ్.ఆర్.ఇ.ఎస్ (అండన్) వప్పల పిల్లి, బెనవాడలోనూ లభించుచున్నవి. రాజమండ్రి.

ధరలు తగ్గినవి

క్రొత్తగా వచ్చినది

బాటా షూ కంపెనీ

లిమిటెడ్ వారు

అమ్మకపు డిపో

మద్రాసు, బ్రాడ్వేకు

మార్చబడినది.

బేకర్ స్ట్రీట్‌నుండి ప్రవేశము.

REMENSTRUATION

"REGULATOR" instantly reopens any nature of stopped menses quite safely and easily most positively within 2-3 hours, Stamp guaranteed—100 per cent success. Absolutely harmless. Highest references. Rs. 10/9.
GANGA PRASAD LABORATORY,
(Estd. 1872) Dept 100, Dacca (Bengal)

బహూప్షు—నెలలుతరలడిగా నిలిచిపోయిందో "కు మా రి" (రిజస్టర్డ్) తీసి రేటుండా, యథానకారం ఋతుస్రావమునుచేకూర్చును. సంతానవతిగోధానికికూడా పనిచేస్తుంది. రూ. 3/-, పోస్టేజి 12 అ. చేరు. మొండ్యాన్యులకు ప్రత్యేక కుందు రూ. 5/- వి. పి. అ. 12 చేరు.
Mrs. P. DEVEE, F. D. S., (M. A.)
Tollygunge, Calcutta.
స్టాకిస్టులు:—మెడికల్ స్టోర్సు, సంటూరు.

గొప్పరకము గడియారములు

గడియారాల విషయమలో పూర్తిగా నిరాశపోయిన మేము ఇవి నమ్మదగినవి అని అమ్ముచున్నాము. ఇచ్చిన మైన బాలం మాకును. 5 సం॥లు గ్యారంటీ. క్రోమియం కేసు లక్షణము రూ. 15/8. గోల్డన్ రూ. 16/8 కెరీడియం రూ. 20/- రోల్డ్‌గోల్డు రూ. 25/- రోల్డ్‌గోల్డు సూపర్ రూ. 30/- శ్రేష్ఠమైనది 6 జాయింట్సు గలది రూ. 35/- రోల్డ్‌గోల్డు 10 సం॥ గ్యారంటీ రూ. 38/- పోస్టేజి అ. 10/- పి రెంటికి అర్డరు చుర్చిన పోస్టేజి ఉచితం. ఆర్డరు ఇండ్లిపుడోగ్రాము కు, క్రొత్త అర్డరుకు ఒక పోస్టుకార్డుపై వివరము.
CALCUTTA CLOCK CO. (Sec 396 B)
Post Box No. 12203, Calcutta.

మదనకామేశ్వర లేహ్యం



మేహము, నిశ్శక్తి, నిస్తేజత్వం, శుక్ర క్షయము, అతిమూత్రము హరించి బుద్ధి వృద్ధిని, బలమును, ధాతుపుష్టిని కలిగించును. 2 డబ్బాల కాలము. 20 తులముల డబ్బి రు. 1/12. వి. పి. రు. 0-9-0 వ్యాధులకు ఉచితము.
పి. శి. ఏ. అండ్ కంపెనీ.
ఆయుర్వేదసమాజం, పెరిదేపి, (నెల్లూరుజిల్లా)
మదరాసు బ్రాంచి:—7, సీనుమొదలియిక్షి, జార్జిటౌన్. సెలెక్ట్ టాకీస్ ఎదురుగ.

శిరోజముల అలంకరణమునకు దీనికన్న వేరేలేదు

ప్రతి మెడికేటెడ్ హెయిర్ ఆయిల్ బ్లాక్ లేబుల్‌కంటే పనిచేస్తుబడిన ప్రక్రియ ననుసరించి శాస్త్రీయముగా తయారు చేయబడినది. అని యిప్పుడు సంద్రుగల మానిక్కులలో శ్రేష్ఠమైనదిగా నున్నది. ఆది శిరోజములను చక్కబడచి బాగుగా పోషించును. కుర్రవాళ్లను బలపరచి నెమ్మదులు దట్టముగా పెరుగునట్లు చేయును.

ప్రతి కోకోనట్ హెయిర్ ఆయిల్ గూడ విలయిన ప్రతి సీసాలలో యిప్పుడు కొలదిగా.

ప్రతిచోట దొరకును.

FLORY LIMITED,
P. O. Box No. 875, Bombay.

"లివర్ పిల్"

కాలేయపు పోటుకు ఔషధము

ఆంధ్రపత్రిక

ఓరు లేయవి యెఱుపరించిన, నరవర! యప్రియము తన మనంబున కగు దా, నొరులకు నవి నేయకునికి, వరాయు ణము పరమధర్మ పథముల కెల్లన్.
(మహాభారతము)

1944-వ సం॥ జనవరినెల 30-వ తేది ఆదివారము

సమాధాన మిష్టంలేదా?

భారతప్రభుత్వ రాజధాని ఢిల్లీ పట్టణంలో ఈవారం శ్రీ సరోజినీ దేవి చేసిన ప్రకటన, నిశ్చలముగాను, నిశ్శబ్దముగానూ కనపడే రాజకీయ సరస్సు జలమును కలచునట్టి భావోద్రేకసంకలిత మయినదికాదు. ఆమెప్రకటన భారత రాజకీయ చరిత్రయందు శాశ్వత స్థానమును పొందగలిగిన ఒక మహాసంఘటన. నేటి రాజకీయప్రతిష్టంభనను తొలగించి, జాతినంతను ఆవరించియున్న నిస్పృహను, నిశ్చేష్ట, విషాదభావములను పోగొట్టి దేశమును జీవవంతంగాచేయుటకు, బ్రిటిషుప్రభుత్వమునకు స్నేహపూర్వకమైన సూచన. 1942 ఆగస్టులో నాయకుల అరెస్టు అనంతరము జరిగిన అల్లరులకు కాంగ్రెసుకు ఏమాత్రము బాధ్యతలేదని నిరూపణ.

ఆగస్టు తొమ్మిదవనాడు జరిగిన అరెస్టులు తమ కాశ్చర్యము కలుగజేసినవనీ, అరెస్టుచేసెదరన్న నదం తినికూడ కాంగ్రెసు అధ్యక్షుడు గాని, వల్లభాయిగాని, చివరకు గాంధీజీకూడ నమ్మలేదనిరి. ఎందువల్లనంటే "రాయబారముల నడుపుటకుగాను గాంధీజీ రాజప్రతినిధికి ఉత్తరము వ్రాయుచుండెను. ఈ రాయబారములు భగ్నములైనపుడే ఏదోకార్యము చేయదలచినది, చేయవలసినది. అది గాంధీజీ నాయకత్వమున వదలివేయబడినది." "ఇదిగో ఇది, ఈవిధంగా చెయ్యాలి అని మేము కార్యవర్గసభలో చర్చించలేదు. మేముగాని, గాంధీజీగాని, ధ్వని రూపకంగాగాని, సూచనగాగాని, చివరికి కనురెప్పపాటువలనగాని, దౌర్జన్యానికి కార్యవిధానంలో స్థానం ఉంటుందని చెప్పినట్లు ఇపుడు ఎవరన్నా అంటే,—ఆవ్యక్తి ప్రభుత్వముగాని, ఆముఠాగాని, పచ్చిప్రచారకులు అని చెప్పవలసియున్నది. అమర్యాదగా చెప్పవలెనంటే అబద్ధాల కోరులని అనవలెను." గాంధీజీ దౌర్జన్య పద్ధతికి అంగీకారమిచ్చియుండే వాడనిగాని, ఇచ్చేవాడనిగాని ఆయన జీవిత ప్రమాణములను, పరిణామమును గమనించినవా రెవరును అనడానికి సాహసింపరు. గత ఉపవాసాంతమున డా॥ బి. సి. రాయిగారి ప్రశ్నలకు "యాభై సంవత్సరముల కాలము అహింసను బోధించి, సాధనచేసి ఈ నాడు నాజీవితాదర్శమును నాశనము చేయుదునా?" అని గాంధీజీ చెప్పిన సమాధానము, సహృదయంతో ఆలోచించినట్లయితే ఎవరికైనా ఎప్పుడైనాతోచేది. కాని ప్రభుత్వానికి ఆ సహృదయత లేకపోయినది. అక్కరలేకపోయినది. ఏదో ఒకసాకు చెప్పి గాంధీజీని, కాంగ్రెసును అణచివేయదలచినది. అందువల్లనే అపరక్రీస్తుగాను, బుద్ధదేవుడుగానూ పరిగణించబడుచున్న గాంధీజీ, తాను రాజప్రతినిధికి వ్రాసి, మాట్లాడికాని ఏమి చేయతలపెట్టలేదని ఆయన బహిరంగంగా తన ఉపన్యాసమునందు చెప్పినప్పటికీ కూడ ఆయనమాట నమ్మక, లెక్కచేయక, ఒక్కుమ్మడి నాయకులను అరెస్టుచేసి, దేశమును ఆర్డినెన్సులతో ముంచి, ప్రజలకు పిచ్చినెత్తించిరి. ప్రభుత్వము తన మాట నమ్మునని గాంధీజీ ఆశించెను. ఆయన రాజప్రతినిధి లార్డు లిన్‌లిత్‌గో ప్రభువును చూసేవరకు ప్రభుత్వము తాళియున్నట్లయితే భారత, ఆంగ్ల దేశ బాంధవ్యములు, నేడున్నట్లు గాక మరొక విధముగ నుండెడివి. కాని అయినదేదో అయిపోయినది. ఇప్పటికి కాంగ్రెసుప్రభుత్వములమధ్య సంధికిఅవకాశమున్నది. గాంధీజీ తన అహింసా సిద్ధాంతమునను సరించి పరపక్షుల ఎడల కూడ ద్వేషభావము వహింపజాలడు. ఆయన అనేక పర్యాయములు ఉద్ఘాటించినట్లు ఆయన జీవితము "రాజీల సంపుటి." అంతేకాక శ్రీమతి సరోజినీదేవి కూడ జైలునందున్న నాయకులు ఎపుడూ రాజీకి సుముఖులేనని చెబుతూ "ప్రభుత్వమునకు ఇచ్ఛయున్నట్లయితే ప్రతిష్టంభన తొలగగలదని" కూడ అనిరి. ఇంతేకాక "సవ్యమైన సూచనచేసి వెనుకటి తప్పులను దిద్దుకొనుటకు ప్రభుత్వానికిది మంచి తరుణము. మా సూచనను మేము చేశాము. గాంధీజీతో మాట్లాడటానికి ఎవరికైనా అనుమతిస్తేనూ, ఆయనను కాంగ్రెసు కార్యవర్గసభ్యులను కలిసి పరిస్థితులను గురించి వారేమనుకుంటున్నారో, తెలిసికొడానికి, దేశంలో ఏ మిజరుగుతున్నదో గమనించడానికి అవకాశం కలిగించినట్లయితే కొండకు గండికొట్టవచ్చున"నిరి. ఉపవాసదీక్షా ప్రారంభానికి ముందు గాంధీజీ రాజప్రతినిధికి వ్రాసిన ఉత్తరములో ఇదే విధముగ కోరియుండెను. కాని రాజప్రతినిధి పెడచెవిని పెట్టెను. ఇపుడు కూడ ప్రభుత్వమునకు రాజీ చేసికొని, ప్రతిష్టంభనను అంతమొందించవలెనన్న ఇచ్ఛఉన్నట్లు కనపడుటలేదు. పైన చెప్పినట్లు శ్రీమతి సరోజినీదేవి ప్రకటన సంధిసూచన. కాని దానికి ప్రత్యుత్తరముగ ప్రభుత్వము ఆవిడ సభలలో పాల్గొనకూడదని, పత్రికలకు వ్రాయకూడదని ఆంక్ష పెట్టారు! కాంగ్రెసుతో రాజీకి రానిచ్ఛలేకపోవచ్చుగాక. పత్రికలతో కూడ సంబంధ ముండకూడదను ఆంక్ష ఉద్దేశము, కాంగ్రెసుపైన జరుగుచున్న దుష్ప్రచారము నిర్నిరోధంగా సాగిపోవాలనీ, దాన్ని కాదనే వారుండకూడదనా? ఈ విధమైన అవివేక చర్యలవల్ల తమకుపయోగముగా నున్న ప్రస్తుత ప్రతిష్టంభనము తొలిగే రోజును దూరము చేయగలుగవచ్చు. కాని ప్రజలలో ఎంత అసంతృప్తి ప్రబలుతుందో గ్రహించునట్లులేదు. అంతేకాదు. ప్రజలకు కాంగ్రెసుమీద గాని, గాంధీజీ ఎడగాని భక్తి ఈ క్షణమాత్రం కూడా కొరతపడదు? ఇహ కాంగ్రెసు, గాంధీజీలు దేశంలోని అల్లరులకు బాధ్యులన్న ప్రచారానికి ప్రతిక్రియ ఏమిటన్న దానికి సరోజినీదేవిగారు చెప్పనే చెప్పినది. "మహాత్మాగాంధి తదితరులు కారాగృహంలో ఉన్నంత కాలము, అసత్యమైన అభిప్రాయములను వారి కంటగడితే ప్రమాదమేగా లేదు. కుక్కలు మొరుగుతూనే ఉంటాయి. కాని స్వాతంత్ర్య రథము, స్వాతంత్ర్యమార్గమున పడి శిఖరమును చేరగలుగును. ఆ కుక్కలు, తెల్లవయితే నేమి, పచ్చవయితేనేమి, ఆకుపచ్చవయితే నేమి, ఊదారంగు వయితేనేమి"!

మద్రాసురాష్ట్ర భూమితనఖాబ్యాంకుల మహాసభ

వడ్డీరేటు తగ్గింపు అవసరమని అధ్యక్షుని విన్నపం

శ్రీ కొంతి రామమూర్తిగారి ప్రారంభోపన్యాసము

మద్రాసు, జనవరి 30:—

నేడు మద్రాసులో మద్రాసురాష్ట్ర భూతనఖాబ్యాంకులసభ సమావేశమైనది. ఈ సభను ఉపక్రమిస్తూ మద్రాసుగవర్నరు సలహాదారు యస్. వి. రామమూర్తిగారు, ప్రారంభోపన్యాస మొసంగిరి. దివాను బహదూరు సి. యస్. రత్నసభాపతి మొదలియారు, సి. బి. ఇ గారు సభాధ్యక్షోపన్యాసము నొసంగుచు ఇట్లు చెప్పిరి:—

ఈ కేంద్రభూతనఖాబ్యాంకు ప్రతిష్ఠింపబడిన నాటినుండియు, యీ బ్యాంకు తాలూకు శాఖా ప్రతిష్ఠాపనలకు ప్రాతిపదిక బ్యాంకుల ప్రతినిధులందరూ ఏడాది కొకమారు సమావేశమగుట చిరకాలాచారముగా నున్నది. అట్టి సమావేశములలో ఇది 14 వ సమావేశం.

ఈ యుద్ధకాలంలో పంట ధాన్యములధరలు హెచ్చినవి. అందువల్ల రైతుకు యెక్కువ ఆదాయము లభించుచున్నది. కాని, వ్యవసాయావసరములైన పశువుల యొక్కగాని, చిత్తనాలు, పనిముట్లు వగైరాల యొక్కగాని ధరలుకూడా రైతుకు హెచ్చుగానే ఉంటున్నది. ధాన్యంధరలు అన్నిగ్రామాలలోను ఒక్కరీతిగా ఉండడంలేదు. రవాణాఖర్చులున్నూ సరకు మంచిచెడులవల్లకలిగే ధరలతేడాలున్నూ లెక్కచూచుకొన్నప్పటికీ, ధాన్యంధరలు సర్వత్ర ఒక్కప్రమాణంలో ఉండడంలేదు. అట్టి వ్యత్యాసములు లేకుండా గవర్నమెంటువారు కట్టుదిట్టము చేయవలసియున్నది. భూభామందులు చాలాసందర్భములలో స్వయంగా వ్యవసాయంచేయరు. వారు బజీస్టీలలోఉంటారు. సాగుచేసేరైతుకు భూమిని బాగుచేయవలెనన్న శ్రద్ధలేదు. అందువల్ల భూమియందు పండవలసినంతపంట హెచ్చుగా దేశంలో పండింపబడుటలేదు. ఈలోపములను సంస్కరించుటకు తగిన నూతనవిధానమును నిర్ణయించి శాసింపవలసియున్నది.

ప్రస్తుతం యీరాష్ట్రంలో 119 భూతనఖాబ్యాంకులు కలవు. 15,364 గ్రామాలకు యీ బ్యాంకులు వర్తించుచున్నవి. భూతనఖాబ్యాంకులు ఏర్పడిన ప్రాంతాలలో యీ భూతనఖాబ్యాంకులు తక్కువ వడ్డీరేట్లకు అప్పులిచ్చుచుండుటవల్ల ప్రయివేటు వడ్డీవ్యాపారస్తులుకూడా ఆప్రాంతాలలో తమ వడ్డీరేట్లను తగ్గించారు.

ఈ రాష్ట్రంలో గ్రామవాసులైన ప్రజలందరికీన్నీ ఉన్నటువంటి వెరశి ఋణభారము రమారమి 210 కోట్ల రూపాయిలవరకు లెక్కతేలుచున్నదని ఇదివరలో సత్యనాథన్ కమిటీవారు నిరూపించియుండిరి. ఈ రాష్ట్రంలో ఉన్న మొత్తం గ్రామాలు 85,703. కాని, యీ భూతనఖాబ్యాంకులద్వారా 7,695 గ్రామాలలోని ప్రజలకు మాత్రమే ఋణము లీయబడెను. ఇంతవరకున్నూ యీ భూతనఖాబ్యాంకుల ద్వారా వెరసి రూ 4 కోట్లు మాత్రమే ఋణము లీయబడెను.

ఈరాష్ట్రములో 61 లక్షల 70 వేలమంది పట్టాదారులు కలరు. వీరిలో 48 లక్షలమంది పట్టాదారులు చిన్న ఆసాములు. సాలీనా రూ 10 లు గాని అంతకు తక్కువగాని రెవిన్యూ శిస్తు చెల్లించునట్టి వారైయున్నారు. కనుక వీరికిగల భూమిస్వల్పము. భూతనఖాబ్యాంకులు అప్పులిచ్చుటకు వారి భూవసతులు తగినంత హామీగా ఉండజాలవు. ఈ భూతనఖాబ్యాంకు ఏర్పడిన నాటినుండియు 1943 సంవత్సరాంతమువరకు 23,337 అప్పు దరఖాస్తులను మాత్రమే మంజూరుచేసియుండెను. జమీందారీగ్రామాలలో భూములు సరిగా సర్వే చేయబడలేదు. అట్టి గ్రామాలలోనివారు అప్పుకై యీతనఖాబ్యాంకులకు దరఖాస్తు చేసినప్పుడు వారిభూములకు సరియైన సర్వే లెక్కలు నమోదై లేకపోవుటవల్ల ఋణములు యీబ్యాంకుల ద్వారా యివ్వబడుట లేదు. చాలా సందర్భములలో భూములు పట్టాలు జాయింటు పట్టాలుగానే ఉంటున్నవి. ఆ సాములు పట్టా విభజనలు చేయించుకోవలెనంటే అట్టి పని శీఘ్రంగా నెరవేరుటలేదు. ఇట్టిలోపములను అగ్రామాలవిషయములో గవర్నమెంటువారు తొలగించాలి.

1942-43 సం॥లో వ్యాపారం తగ్గింది

1942-43 సం॥లో 1,714 అప్పు దరఖాస్తులమీద వెరశి రూ. 23,65,000 మాత్రమే అప్పు లివ్వబడెను. కాని, తత్పూర్వమైన 1941-42 సం॥లో 2,968 అప్పు దరఖాస్తుల మీద వెరశి రూ. 40,32,000 ఇవ్వబడెను. 1942-43 సం॥లో రూ. 37,84,000 బ్యాంకుకు బాకీ తీర్మానంగా వెరశిపైకం చెల్లింపబడెను. ఇందులో రూ. 24,44,000 లు వాయిదా గడువురాక పూర్వమే ముందుగా చెల్లించి వేయబడిన మొత్తంగా ఉంది. రైతు విషయం ఆలోచిస్తే ఇది శుభసూచనగానే ఉంది. ధాన్యం ధరలు బాగా హెచ్చుగా ఉన్నాయి. రైతులు తమ బాకీలను తీర్చివేసుకుంటున్నారు. అదిన్నీగాక మరొక ముఖ్యకారణం కూడా ఉంది. గ్రామాలలో రైతులకు అప్పు కావలెనంటే స్వల్పవడ్డీకి సులభంగా లభిస్తోంది. భూతనఖాబ్యాంకులో సాలుకు నూటికి రూ 6 ల వడ్డీ. కాని ప్రయివేటు ఆసాములేకప్పుడు భూముల తనఖాలమీద నూటికి రూ 3 లు, నూటికి రూ 4½ వడ్డీ రేట్లకు అప్పు లిస్తున్నారు. తాకట్టుపెట్టిన భూమిమీద బ్యాంకువారిచ్చిన దానికంటె ప్రయివేటు ఆసామి లెక్కువపైకం అప్పు ఇస్తున్నారు. బ్యాంకులో అప్పుకోసం దరఖాస్తుపెట్టిన 2 నెలలకు మంజూరు అవుతుంది. కాని ప్రయివేటు వడ్డీ వ్యాపారస్థులవడ్డీ కొలహరణం లేకుండానే అప్పులభిస్తుంది. బ్యాంకువారికి భూమితనిఖీ ఫీజు దస్తావేజుల తనిఖీఫీజు చెల్లించాలి. కొంతసేగు పైకంకట్టాలి. ఈలంపట్టులన్నీ ప్రయివేటువడ్డీ వ్యాపారస్థులవద్ద తీసులు బడికాపు. ఈ కారణాలవల్ల భూతనఖాబ్యాంకులను విడిచిపెట్టి రైతులు ప్రయివేటు వడ్డీ వ్యాపారస్థులవద్దనే అప్పులతెచ్చుకొని, బ్యాంకు తనఖాలు రద్దుచేసికొని ఎత్తివేస్తున్నారు.

"భూతనఖాబ్యాంకువారు తమడిబెంచర్ల మీద యిచ్చే వడ్డీరేటు తక్కువగా ఉంటున్నది. డిబెంచర్లమీద యిచ్చే వడ్డీరేటు తక్కువగా ఉంటున్నది. డిబెంచర్లవల్ల వచ్చిన పైకాన్ని రైతులకు హెచ్చురేటుకు అనగా నూటికి 6 లు రేటుకు అప్పుతిస్తున్నారు. ఈ రెండు రేట్లకు ఉండే తేడా రూ 3 లు ఉండాలని గవర్నమెంటు పట్టుదలగా నిర్ణయించారు. అందువల్ల నూటికి రూ 6 లు వడ్డీరేటుకంటె తక్కువ రేటుకు రైతులకు అప్పులు యివ్వలేకుండా ఉన్నాము. డిబెంచరురేటుకు, అప్పురేటుకూ మధ్య ఉండే వ్యత్యాసప్రమాణం కొంతవరకు తగ్గించడానికి గవర్నమెంటు ఒప్పుకోవాలి. ఆ రీతిగా ఒప్పుకుంటే, రైతులకిచ్చే అప్పుల తాలూకు వడ్డీరేటును నూటికి రూ. 6 ల రేటునుంచి నూటికి రూ. 5½ వరకైనా తగ్గించగలము. ఈ మాత్రమైనా బ్యాంకు వడ్డీరేటు తగ్గించాలి.

కేంద్రభూతనఖాబ్యాంకుకు ఒక స్థిరమైన భవనము ఇంతవరకూ లేదు. ఈ కేంద్ర బ్యాంకు యేర్పడి 14 ఏండ్లయినది. రిజర్వు ఫండులోను సింకింగుఫండులోను చేర్చవలసిన బ్యాంకు లాభములను న్యాయతః ఎంతచేర్చవలెనో అంతవరకూ చేర్చగా ఇంకా హెచ్చుగా ఉన్నద్రవ్యంలోనుంచి ఒకలక్ష రూపాయలను బ్యాంకు బిల్డింగుఫండుగా ప్రత్యేకించితిమి. కాని, యీబిల్డింగుఫండు మొత్తమును ప్రత్యేకింప వీలులేదనియు, దానినికూడా రిజర్వుఫండులోనే చేర్చవలసిన దనియు గవర్నమెంటువారు ఉత్తర్వుచేసిరి. గవర్నమెంటువారు యీరీతిగా ఎక్కువ జోక్యమును కలుగజేసికొని బ్యాంకువారు స్వయంగా, న్యాయసమ్మతంగా చేసిన నిర్ణయములను కూడా తారుమారు చేస్తున్నారు.

శ్రీ యస్. వి. రామమూర్తిగారి యుపన్యాసము

ఈ బ్యాంకు అభివృద్ధికై కృషిచేసిన మొట్టమొదటి ప్రెసిడెంటగు కీ॥శే॥ మోవర్ల రామచంద్రరావుగారును, వారి యనంతరము ప్రెసిడెంట్లుగా నున్నవారును సంకల్పించిన యీ బ్యాంకు ప్రయోజనములు కొంతవరకు నెరవేరినవి.

యుద్ధానంతరము యీదేశములో వ్యవసాయాభివృద్ధి చాలాప్రధానాంశంగా ఉండగలదు. కొలదిమంది ధనవంతులై మిగిలిన జనం పేదరికం అనుభవించడం యీ కాలములో ఎవరూ హర్షించరు. అటువంటి ఆర్థిక పద్ధతిని యుద్ధానంతరం అనుసరింపజాలము. నూతన భౌతిక శాస్త్ర పద్ధతుల ననుసరించినట్లయితే, ఇప్పుడు ఒక యకరం భూమిలో పండింపబడే పంటకు నాలుగైదు రెట్లు పంటను పండించగలము. పండింపబడిన పంటసరకు లన్నియు సరాసరి ఫ్యాక్టరీలకు పోతూ ఉండాలి. వరులలోని నీరు పంటపొలాలకు పోతూ ఉండాలి. నదీజలపాతముల విద్యుచ్ఛక్తి ఫ్యాక్టరీలకు పోతూ ఉండాలి. బంజరు భూములను బలపరచాలి. వ్యాధిబాధితులైన ప్రజలను ఆరోగ్యవంతులను బలిష్ఠులను చెయ్యాలి. భూమి, నీరు, సూర్యుని తేజస్సు యీమూడున్నూ ప్రకృతిలోని శక్తులు. పృథివ్యాపన్నేజములతో వ్యవసాయాభివృద్ధికి ఆహారకొళము లున్నాయి. శాస్త్రజ్ఞులు ఇంజనీర్లు, ఇందుకు పూనుకోగలరు. వారితోకలిసి భూతనఖాబ్యాంకులు కూడా తోడ్పడాలి.

వాయిదా రాకపూర్వమే వసూలైన పైకమును వినియోగించుట విషయములో మీరు చెప్పిన పద్ధతి సహేతుకముగా ఉంది. రిజర్వుబ్యాంకువారు యీ విషయంలో చేసిన నియమనిర్ణయములను మార్చుటకు పునఃపరిశీలన జరుగుచున్నది. అప్పుల వడ్డీరేటు తగ్గించవలెననే విషయంకూడా ప్రస్తుత పరిస్థితులనుబట్టి బాగా ఆలోచించవలసినదే. మెట్టభూముల తాకట్టుమీదకూడా బ్యాంకులు అప్పు లివ్వవచ్చునన్నదే విషయం బాగా ఆలోచించదగునను. బ్యాంకు వ్యాపారం తగ్గిన యీ సమయంలో బ్యాంకుల తనిఖీదారులైన సూపరువైజరులు జీతాలను గవర్నమెంటువారే భరించవలెనని కోరుట సవ్యంగానే ఉంది. ఈకేంద్రబ్యాంకును భవననిర్మాణంచేయుట కిప్పుడు కట్టడపుసామానులు గిరాకిగా ఉన్నాయి. కాని, బిల్డింగుఫండును ఏర్పాటు చేయుట విషయమై మీనిర్ణయమును ఆమోదించవలసినదిగా మరొకమారు గవర్నమెంటువారికి చెప్పవలసియున్నది. ఈసభవారి కోరికలను ప్రభుత్వమువారు ఆదరణాయత్తచిత్తులై ఆలకిస్తారు.

మలబారుకి బియ్యం ఎగుమతి

పంజిల హృదయనాథ సంగ్రాహకారిత్రక టనపు బదులుగా మదరాసు ప్రభుత్వంవారొక ప్రకటన గావించుచు, మలబారునకు ప్రభుత్వమునుండి 1౯,000 టన్నుల బియ్యం ఎగుమతి చేయబడుచున్నవని దెలిపిరి.

మిత్రరాజ్యాల సమస్యలు

యుద్ధరంగాలలోను, రాజ్యతంత్రంలోనుగూడ, మిత్రరాజ్యాల కీలకం చాల జయప్రదంగా జరిగింది. ఇటలీలో, రోమునగరానికి దక్షిణముగా దిగిన మిత్రసేనలమీద జర్మనులు మొదటిలోవిజృంభించియున్న చాల ప్రమాదమైయుండెడిది. కాని, జర్మను లేకారణముచేతనో ఇంతవరకును, తమసేనల సమీకరించుకొని మిత్రసేనలదిగిన నెట్టురేవుపై బడలేదు. ఈవారము రోజులలో మిత్రసేనలు, అపారమగు ఆయుధములను, మందుగుండు సామగ్రిని దింపుకొని తమస్థావరమును బలపరచుకొనుటయె చాలవిస్తరింపజేసుకొనినవి. ఇకమీద జర్మనులు కొత్తబలములతో వచ్చి పైబడినను కూడ మిత్రబలములకదలబ్బాట రుస్సాధ్యము. రష్యారంగమున, సోవియటు సేనలీవారము ఉత్తరరంగములయందు అందుముఖ్యముగ లెనిన్‌గ్రాడు ప్రాంతమున, అపూర్వసంరంభముతో విజృంభించి, మరికొన్ని అద్భుత విజయములు సాధించినవి. వీని ఫలితముగ లెనిన్‌గ్రాడు ప్రాంతమున, చుట్టుపట్ల 30 మైళ్లలోపున జర్మనుసేన లెచటను లేకుండ తరిమివేయబడెను. రెండు వత్సరముల యనంతరము లెనిన్‌గ్రాడు ప్రజలకు శత్రుముట్టడి పూర్తిగ తొలగిపోయినది. ఇదిగాక లెనిన్‌గ్రాడు-మాస్కోనగరమున, ఇంకను అచ్చటచట నిలచియున్న జర్మనుసేనలన్నియు తరిమివేయబడెను. ఆరైలుమార్గ మిపుడు పూర్తిగ మరల రష్యనులస్వాధీనములోనికి వచ్చివేసినది. లెనిన్‌గ్రాడునుండి పడమరగ విజృంభించుచున్న సోవియటు సేనలను, ఇల్మన్ సరస్సు ప్రాంతమునుండి వాయవ్యముగ చొచ్చుకొనిపోవుచున్న సోవియటు బలములను, ఎస్తోనియాసరిహద్దులకు 85 మైళ్ల సమీపములోనికి వచ్చినవి. జర్మను సేనలు పాధ్యమైనంతవరకు నిలచిపోరాడుచు, అవసరమైనపుడు వెనుకకు ఉపసంహరించుకొనునుసేయున్నవిగాని, ఎక్కడగూడ, "ఇకవెనుకపోరాదను" కృతనిశ్చయమును గన్పరుచుటలేదు

జర్మను లెంతవరకిటుల ఉపసంహరించుకొనెదరు? ఎక్కడనైన నిలచెదరా లేక ఈ పూర్యన మంత్రమును జర్మనీలోనికి పోవువరకును పఠించుచునే యుందురా? ఈ ప్రశ్నలకు సమాధానమొసగుటంత సులభము గాదు. జర్మను లీపుడొచటనుగూడ తమశక్తినంతను వినియోగించిగాని, మాతన ఆయుధసామగ్రినంతను ఉపయోగించిగాని పోరాడుటలేదు. వాని నన్నిటిని బ్రిటను అమెరికాలు ప్రారంభించు రెండవ రంగమునకు రహస్యముగ దాచి యుంచుకొనుచున్నారు. రెండవరంగమును భగ్నపరచుచో జర్మనీపని తేలికయగును. అది కంటముపై కక్షివలె వ్రేలాడుచున్నంతవరకు జర్మనీకి ఆశలులేవు. ఆరెండవరంగ ప్రయత్నములు భగ్నమైన యెడల ఇతరరంగములలో యుద్ధముగూడ సులభముగనే తేలిపోవును. అందుచే, అంతవరకు, జర్మను ఉపసంహారములు తప్పవు.

ఈలోపుగ జర్మనులు మధ్యరంగమున బాలండులోనికిని, ఉత్తరమున మా ప్రత్యేక అంతర్జాతీయ విలేఖరి

బాల్టిక్ రాష్ట్రములలోనికి కూడ ఉపసంహరించుకొనవచ్చును. ఇటలీలో రోము నగరమునకును, అవసరమగుచో ఆ నగరమునకు ఉత్తరమునకును-కూడ, ఉపసంహరించుకొనవచ్చును. అంతమాత్రమున, రోమునకు దక్షిణముగనున్న ప్రాంతమునంతను వెంటనే వదలివేసి, తమసేనలను ఉత్తరమునకు తీసుకొనిపోయెదరని అర్థము గాదు. ఈ ప్రాంతమునుండి జర్మనుల వెనుకకు నెట్టుటకు, మిత్రసేన లింకను అనేక కష్టములు కోర్చి భీకరముగ పోరాడవలసియే యుండును.

ఇక రాజకీయరంగమున, పోలండు రష్యా వివాదము, అమెరికా బ్రిటనులలో కొందరిపై సోవియటుపత్రికల ఆరోపణలును, మిత్రరాజ్యములకు పెద్దదెబ్బయేయని ఇదివరకు దెలిపియుండెని. పోలండు-రష్యా వివాదమున అమెరికా మధ్యవర్తిత్వమును-సోవియటు ప్రభుత్వము అంగీకరించుట సంశయమని కొందరివరకు సూచించియుండిరి; అదేవిధముగ నీమధ్యవర్తిత్వమును నిరాకరించుచు, సోవియటుప్రభుత్వము జవాబునంపెనని, అమెరికను అధికారులు వారము ప్రకటించిరి. పోలండు-రష్యాల నిరోధములను, బ్రిటను అమెరికా ప్రభుత్వములు 1920 సం॥ నుండియు పోలండుయెడల గన్పరచుచున్న అభిమానమును గాంచిన యెడల, రష్యను లీటుల అమెరికను మధ్యవర్తిత్వమును నిరాకరించుటయం దాశ్చర్యములేదు. అదిగాక 25 వత్సరములలో, అందు ముఖ్యముగ గత 5 వత్సరములలో బ్రిటను, అమెరికా మొదలను మిత్రరాజ్యములకును-సోవియటు ప్రభుత్వమునకును జరిగిన రాజ్యతంత్ర చర్యలు, ముండ్లకంటివంటివి. ఇంతకాలముగ వ్యాపించియున్న పరస్పరానుమానములు ఒక్కరోజులో తొలగునవి గాదు. వాని చేనీ యుభయవర్గములకు, పరస్పర అపోహలును భయములును ఎటుల అధికమగుచున్నవో ఇదివరకు వివరించియుండెని.

ఒక్క రష్యాతోనే గాదు. బ్రిటను అమెరికాలమధ్య నేర్పడుచున్న విభేదములు గూడ త్వరలో తొలగించుకొనవలసి యున్నది. వీనిలో ముఖ్యమైనది సంగ్రామానంతరము ప్రపంచ వాణిజ్యమునుగురించి; రెండవది వివిధప్రాంతములపంపిణీనిగురించి. ఈసందర్భమున, ఆస్ట్రేలియా-న్యూజిలాండు ప్రధానుల ఒడంబడికయు, పోలిఫాక్సు ప్రభుని ఉపన్యాసమును, అమెరికను అనుమానములనుపశమింపచేయనవగి లేవు. న్యూజిలాండు-ఆస్ట్రేలియాల ఒడంబడికయందు, దక్షిణ పసిఫిక్ దీవులయందు జపాను పాలనయందున్న దీవుల నన్నిటిని తమ ధర్మకర్తృత్వమునకు అప్పగింపవలెనని కోరిరి. తమ ఆమోదము లేనిది ఆప్రాంతమునగల దీవులరాజ్యాంగాధికారము ఇతరులకు మారరాదని, ఒక విధముగ 'మన్రోసిద్ధాంతమును ప్రకటించిరి. యుద్ధకార్యములకుగాను ప్రస్తుత మాప్రాంతములం దెవరెట్టి సైనిక విమానస్థావరములను నెలకొల్పుకొన్నను వానినిబట్టి ఆప్రాంతములలో తమకు రాజ్యాంగాధికారము సంప్రదింపవలెనని కోరరాదని దెలిపిరి. వీనిలో చివరమరుతు అమెరికాపైను నేరిశింపబడెనని చేరుగ చెప్పనక్కరలేదు. అమెరికా ఇపుడు నైరుతి పసిఫిక్ దీవులను జయించి పలుచోట్ల విమానాశ్రయములను నౌకాశ్రయములను నెలకొల్పుకొనుచున్నది. ఆద

వార్తావళి

పరిస్థితులు మారినయ్యనీ, ముమ్మందు సాంకేతిక విద్యానిపుణులకు మంచి అవకాశం వుంటుందనీ కనుక ముస్లింయువకులు వాణిజ్య విద్యయందు నైపుణ్యం సంపాదించగలరనిపించిన జిన్నాగారు 28 వ తేదీ బొంబాయి మహమ్మదీయ కామర్స్ కమ్మర్షియల్ స్కూల్‌లో బహుమతుల ప్రసాదించుతూ చెప్పారు.

లండన్‌లో 28 రాత్రి విమానదాడి హెచ్చరిక జరిగింది. వెదురుమాటుగా కొన్ని శత్రువిమానాలు వచ్చాయి.

కేసీగారు బెంగాల్ గవర్నర్‌గా నియమింపబడినందున వారిస్థానాన మధ్యప్రాచ్యాలలో లార్డ్లమోయిన్‌గారు మినిస్టర్ ఆఫ్ స్టేట్‌గా నియమింపబడినారు.

శత్రువు దండయాత్ర ప్రారంభించకముందే 'శరణాగతి' అన్నందుకు ఏడుగురు ఇటాలియన్ జనరల్స్‌ను, అయిదుగురు అడ్మిరల్సూ దేశద్రోహానేరం క్రింద విచారణ చేస్తారని రోమ్ రేడియో ప్రకటించింది.

బాంక్ ఆఫ్ ఇంగ్లండ్ గవర్నర్ మాంటేగూగారి ఆరోగ్యస్థితి వృద్ధి సంతృప్తికరంగానే ఉందని 28 వ తేదీ వార్త.

ఇండియా కార్యదర్శికి సలహాదారుడుగా ఉన్న సర్ హస్సన్ సుహ్రావార్డీగారు మధ్యప్రాచ్య జిల్లాల్లో 8 మాసాలు సంచారంచేసి 28 మధ్యాహ్నం కరాచీ వచ్చారు.

రాయల్ ఏషియాటిక్ సొసైటీ కార్యదర్శి ఎ. వి. హాల్‌గారు ఫిబ్రవరి 1 వ తేదీ కలకత్తా వెళ్లి అక్కడ ఒక వారంరోజులుండి శాస్త్రపరిశోధన విషయమై పరిశోధకులతో పరిశోధనాస్థలాలలో సంప్రదించుతారు.

దేదీప్యమానంగా ప్రకాశించుతూ ఉన్న ఒక తోకచుక్క 27 రాత్రి ఆకాశంలో చాలాసేపు విహరించుతూ ఉన్న దృశ్యం యెలోమలోలో కన్పించింది. కొంతసేపున్న తరువాత పశ్చిమంగా అస్తమించింది. అస్తమించే సమయాన ఏదో శబ్దం వినిపించింది.

బి. బి. సి. ప్రాంతీయ ప్రసారశాఖకు అసిస్టెంటు డైరెక్టరుగా ఉన్న డా॥ సాక్సిస్టీఫెన్సన్‌గారు ఢిల్లీలో ఏర్పడిన బి. బి. సి. శాఖకి డైరెక్టర్‌గా వస్తారు.

అఖిలభారత ముస్లింలీగ్ కేంద్ర పార్లమెంటరీబోర్డు 28 వ తేదీ సమావేశమై వివిధ శాసనసభల్లోని ముస్లింలీగ్ పార్టీలు ఎలా ప్రవర్తించుకోవాలో సూచిస్తూ కొన్ని చిష్టనిబంధనలను తయారుచేసినారు.

వీహెచ్ గవర్నర్‌గారికి పూర్ణియా వెళ్లిన సందర్భంలో రెడ్‌క్రాస్ నిధికిగాను లక్ష పద్నాలుగువేల రూపాయలు ఇచ్చారు.

బెంగాల్ డా॥మండల్ల నిమ్నజాతులవారే దారుణంగా దెబ్బతిన్నారనీ, నిమ్నజాతుల నాయకులు బెంగాల్‌లో సంచారంచేసి పరిస్థితులు అవగాహన చేసుకోవలసిందనీ హెచ్చరిస్తూ బెంగాల్ పార్లమెంటరీ కార్యదర్శి ఆర్. యల్. విశ్వాస్‌గారు, నిమ్నజాతుల సంఘ కార్యదర్శి రాజఖోడ్‌గారి కొరకజాబు వ్రాసినాడు.

లక్ష్మీ బ్రాండు
(తిరుపతి)
భగవా అయిల్
అన్ని నొప్పులను
శీఘ్రముగ పోగొట్టును
అమరదంపతులు, P. T. Madras.

దుష్టుల మాయం

బొంబాయిలో మూజిక్ నేర్పరుల మోసం

బొంబాయి, జనవరి 28:—

ఇద్దరు దగాబాజీ మూజిక్ నేర్పరులు ఒక నావికుని మోసపుచ్చి బంగారు దుద్దులను తీసుకపోయిన సంగతి ఈ వేళ ప్రెసిడెన్సీ మేజస్ట్రేట్ కోర్టులో వెల్లడయినది.

'మంచి బాయిత్తు ఇస్తాం' అని చెప్పి నావికుని ముద్దాయి లిద్దరు పిలిచారట. నావికుడు నమ్మి భారీవద్దకు వెళ్లగానే, చెవుల బంగారు దుద్దులు తీయించి, చేతిగుడ్డలో కట్టించి క్రింద పెట్టించారు. నావికునికి బాగా విశ్వాసం కలిగించడానికి, రెండవ ముద్దాయి తన పర్సుకూడా తీసి నావికుని దుద్దులమీద ప్రక్కనే వుంచాడు.

ఆ తర్వాత కొంచెం వాసనమాని లేవలసిందని ముద్దాయిలు నావికుని ఆజ్ఞేశారు.

నావికుడు మూసెకై జల్లి తిరిగి వచ్చేలోపల బంగారుదుద్దుల చేతిగుడ్డ మాటతో, ముద్దాయిలు మాయమై పోయినారు.

కేసు విచారణ పూర్తికాలేదు.

తమలపాకుల కోసం

పూరీ, జనవరి 27:—

తుంటరులెవరో కొందరు తమలపాకులను తోటలోనుంచి దొంగిలిస్తుండగా పట్టుకున్నందున పట్టుకున్నవానిని నంపివేసినని తెలియుచున్నది. ఇంతకు ఆ తమలపాకుల ఖరీదు 15 అణాలు మాత్రమే.

దా॥ ఆఫ్రికాలో భారతీయులకు ప్రాతినిధ్యం

కేప్‌టౌన్, జనవరి 28:—

యూనియన్ అసెంబ్లీ ప్రశ్నలకాలంలో దేశాంగమంత్రి క్లార్క్‌సన్‌గారు సమాధానం చెబుతూ నేటాల్ మున్సిపల్ అసోసియేషనులో గానించిన ప్రసంగం కాబినెట్‌తో సంప్రదించి చేసినదిగాదనీ, అది తమస్వంతం అభిప్రాయమనీ చెప్పారు. మున్సిపల్ కౌన్సిళ్లలో భారతీయులకు ప్రాతినిధ్యమిచ్చే విషయం ప్రొవిన్షియల్ కౌన్సిళ్లలోనూ, పార్లమెంటులోనూ, ప్రాతినిధ్యం మాట పార్లమెంటువారిదే నని చెప్పారు.

దక్షిణాఫ్రికాలో హిందూ దేవస్థాన సభ

డర్బాను, జనవరి 28:—

బ్రిటిషు దక్షిణాఫ్రికాలోని హిందూ దేవస్థాన సభ మొట్టమొదటిసారిగా డర్బానులో సమావేశమైనది. ఆనాటి హిందూ మహాసభాధ్యక్షులను యస్. ఆర్. పాండరు గారు సభకు వచ్చిన ప్రతినిధులకు స్వాగతమొసంగుచు ఉపన్యసించిరి. అచటి దేవస్థానములను సమర్థంగా నిర్వహించుట కొక కమిటీ ఆ సభవారిచే ఏర్పాటు చేయబడెను. హిందూ మహమ్మదీయ విద్వేషములను దక్షిణాఫ్రికాలో తలయెత్తకుండా చూచవలెనని ఆయకాజీగారు హెచ్చరించిరి.

డా॥ యాత్రల ప్రదర్శనము

కలకత్తా, జనవరి 28:—

బెంగాలు డా॥మలక్షణము లన్నిటినీ వర్ణిస్తూ ఉన్న చిత్రముల ప్రదర్శనమును డా॥ శ్యామప్రసాద ముఖర్జీగారు కలకత్తా కార్పొరేషను కమ్మర్షియల్ మ్యూజియమునందు తెరచిరి. డా॥మన్ని తెలుపుచూ శాశ్వతంగా కొన్ని ఉండాలని చెబుతూ పత్రికా రచయితలు, గ్రంథకర్తలు వ్రాశారనీ, చిత్రకారులు చిత్రములు వ్రాయుట కూడా అవసరమనిరి.

సోల్జర్లకు జ్వరం ఇంజెక్షన్లు

ఫిరోజ్‌పూర్ హాస్పిటల్ కాంపౌండర్‌పై కేసు

లాహోర్, జనవరి 28:

సోల్జర్లు సర్వీసుకు పనికిరాక జ్వరపడగలందుకని జ్వరం ఇంజెక్షన్లు ఇచ్చిన ఒక కాంపౌండరుపై నేడు అసెంబ్లీలో లాహోర్ హైకోర్టులో క్రింది కోర్టు తీర్పునే న్యాయమూర్తి ఖాయపరచెను. శిక్షమాత్రం 5 ఏండ్లనుండి 3 ఏండ్లకు తగ్గించెను.

ముద్దాయి ఫిరోజ్‌పూర్ కంటోన్మెంట్ జనరల్ హాస్పిటల్‌లో కాంపౌండరుగా నుండెను. ముద్దాయి చర్యలను మిలిటరీ అధికారులు కనిపెట్టి ఒకనాడు పదిరూపాయల కరెన్సీ నోట్లిచ్చి ఇద్దరు సోల్జర్లను కాంపౌండర్ వద్దకు పంపిరి. యథాప్రకారం పదిరూపాయల కొక ఇంజెక్షన్ వంతున ఇద్దరికీ చెరి ఒక జ్వరం ఇంజెక్షన్ ఇచ్చి ముద్దాయి సోల్జర్లను పంపివేసెను. ఇద్దరు సోల్జర్లు ఇచ్చిన కరెన్సీ నోట్లపై మిలిటరీ అధికారులు కొన్ని గుర్తులు పెట్టివుండిరి. సోల్జర్లు తిరిగి రాగానే హాస్పిటల్ పరీక్షచూడడానికి మిలిటరీ అధికారులు వెళ్లి, గుర్తుపెట్టిన కరెన్సీనోట్లను పట్టుకవచ్చి, దరిమిలాన కేసు బాధలు చేయించారు.

బెంగాలు వ్యవసాయాదాయ పన్నుబిల్లు

కలకత్తా, జనవరి 28:

రెండువేల రూపాయల ఆదాయము నుండి కాకరు 3500/- నుండి, పైనబడే వ్యవసాయ ఆదాయముమీద పన్నువేయవలెనని, బెంగాలు వ్యవసాయ ఆదాయ పన్ను బిల్లునుగురించి సెలెక్టు కమిటీవారు సూచించిరి. 20 ఎకరాలు లున్నవారికి ఈ పన్ను వర్తింపకూడదనిరి. వచ్చే రాష్ట్ర అసెంబ్లీ సమావేశంలో ఇది చర్చకు రావచ్చును.

నందుల కంట్రోలు ఆర్డరులో కొన్ని మార్పులు జరుగవలెనని, నేడు కలకత్తా మందుపర్తకుల సంఘ ముఖ్యులు కొమర్య కోరినట్లు సభ్యునివద్దకు డెప్యుటేషను ఇటలి తెలిపిరి.

హర్తాలకు - పోలీసులకు పోరాటం

కరాచీ, జనవరి 28:—

ముఖ్ అనబడు హర్తాలు దాగేస్థలం. అనేక హత్యా సందర్భంలో కావలసిన హర్తాలను పట్టుకోటానికి చేతుకుతు ఈ అబద్ధ ప్రాంతానికి పోలీసులు కొంతమందిలక్ష్యి పరికి హర్తాలువారి మీద పడిరి. ఇరు పక్షాలవారు తుపాకులను కాల్చారు. కాని ఎవరు మరణించలేదు. చివరికి హర్తాలు అడవిలోకి పారిపోయారు.

యూదులకు అమెరికా సహాయం

వాషింగుటను, జనవరి 28:—

అయిరోపా ఖండములోని యూదులను నాజీ క్రూరచర్యలనుండి రక్షించుటకున్నూ, వారికి అన్నివిధములైన సహాయము చేసి మృత్యువునుండి కాపాడుటకున్నూ ఇరవై దేశంలోని అమెరికను రాయబారులందరిని అమెరికా ప్రభుత్వం కోరింది. కొందరికి రక్షణమండలి అనునది అమెరికాలో ఒకటి ఏర్పడింది. కాన్సెలుహాల్లు, పౌరగ్రంథాలయాలు, క్లబ్బులు యీ కొందరికి రక్షణమండలిలో చేరియున్నారు. వారుముగ్గురు అమెరికా ప్రభుత్వ కార్యదర్శులు యూదులకు చేయవలసిన రక్షణసహాయ విధానమును 22-1-44 తేదీని ప్రెసిడెంటు రూజవెల్టుగారు విపులీకరించిరి. ఆ విధానమునకు తోడ్పడవలసినదిగా మిగిలిన రాజ్యాలను కూడా కోరడమైనది.

26 జపాను విమానాల నష్టం

నైరుతి పసిఫిక్కు, జనవరి 28:—

సాలమను దీవులలోనున్న అమెరికను విమానాలు లాకువా విమానాశ్రయంమీద దాడిజరపలేదు. 60 జపాను విమానాలు ఎగిరినట్లే వానిలో 22 పడగొట్టబడెను. అమెరికను విమానాలు 4 మాత్రం నష్టమైనవి.

ఆరకాను యుద్ధం

ఢిల్లీ, జనవరి 28:—

బాబూ పర్వతాలయిలో ఆహర్తా అనే ప్రదేశానికి ఉత్తరంగా జపాను సైనికేమం లేకుండా జైనానేన మూసుమాసినది.

మాయూచుగ్వతి పంక్తిపద్ద మన సేనలు రాజాబిలు ప్రాంతానులో కొంత ముందంజ వేయగల్గెను.

ఆ॥భా॥ ఫార్టరీదార్ల సభ

బొంబాయి, జనవరి 27:

అఖిలభారత ఫార్టరీదార్ల మహాసభ నాగపూరులో రాబోవు ఫిబ్రవరి 26, 27 తేదీలందు సర్ యం. విశ్వేశ్వరయ్యగారి అధ్యక్షతన జరుగును.

మిత్రరాజ్యాలతో పరిషియా సఖ్యత

ఇరానుప్రధాని ప్రకటన

టెహరాను, జనవరి 28:—

ఇంగ్లాండు-రష్యా-ఇరాను (పరిషియా) రాజ్యాలుకలిసి ఒక ఒడంబడికను ఇదివరలో వ్రాసికొనియుండెను. ఆ ఒడంబడిక పత్రము వ్రాసికొనినవారి వార్షికదినసందర్భమున పర్షియాప్రధానియగు ఆలీ సోహేలీగారు యీక్రింద కీలకగా తమ అభిప్రాయమును ప్రకటించిరి.

రష్యా - ఇంగ్లాండు - పరిషియా అనబడు మూడురాజ్యాలకు ఏర్పడిన సఖ్యతను నెమ్మగొట్టవలనని జర్మనువాజీల ఏజెంట్లు చాలా దుష్ప్రచారం పరిషియాలో చేశారు. కాని పరిషియా పార్లమెంటు ఈ స్వతంత్రయొక్క ఆవశ్యకతను బాగాగ్రహించినప్పటి పరిషియా దేశశాంతి స్వాతంత్ర్య భద్రతలను కాపాడుటకు యీ ఒడంబడిక ముఖ్యమని అంగీకరించెను.

'సన్మానసభలు'

ఖమ్మవరం: శతావధాని కృత్తి వెంకట సుబ్బారావుగారి జన్మదినోత్సవం 27 వ తేదీన పత్తి కృష్ణమూర్తిగారింటివద్ద జరిగింది. కవిగారికి ఖద్దరువస్త్రముల నిచ్చి సన్మానించిరి.

గుంటూరు: క్యాపిటల్ హోటల్ (సేవనల్ వార్ స్ట్రీటు) గారి గౌరవార్థం 26 వ తేదీన సేవనల్‌వార్ స్ట్రీటు ఆర్గనైజరు డి. ఎస్. సాలస్ గారు తేనీటివిందు నొసగిరి. పురప్రముఖులు, ఉద్యోగస్థులు చాలామంది హాజరైరి.

కపర్లె పంచాయితీబోర్డుకు స్పెషల్ ఆఫీసరుగా నియమింపబడిన కె. సత్యనారాయణగారిని గౌరవించుటకు సత్తెనపల్లి, గుంటూరు పంచాయతీబోర్డు అధ్యక్షులు జిల్లా బోర్డు భవనములో 26 వ తేదీ తేనీటి విందొసగిరి.

యమ్మిగనూరు: శివభారత గ్రంథకర్త గడియారం వేంకటశేషశాస్త్రిగారిని సన్మానించుటకు స్థానిక ఉన్నత పాఠశాలా భవనమున గొప్ప బహిరంగసభ 24 వ తేదీన ఏర్పాటు చేయబడింది. కవిగారు ముక్తిని గురించి మాట్లాడిరి. సభకు గురుజాజారావుగారు అధ్యక్షత వహించారు.

కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు సభ్యుల సమావేశము

22 తేదీ మధ్యాహ్నం 1 గంటకు గుంటూరుజిల్లా కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు జనరల్ బాడీ సమావేశము తెనాలి సత్యనారాయణ టాకీసు హాలులో శ్రీ అబ్బరాజు వెంకటసుబ్బారావుగారి అధ్యక్షతను జరిగింది. సభకు డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ కె. నాగరత్నం దేవర, స్పెషలాఫీసరు జి. చంద్రశేఖరన్ గార్లును వచ్చిరి. 1942-43 సంవత్సరమునకు పరిపాలనానివేదిక, 1943-44 సంవత్సరపు బడ్జెట్టును ఆమోదించిరి. ప్రస్తుతము బ్యాంకు యొక్క సూపర్ సెషనును రద్దుపరచి బ్యాంకుయొక్క పరిపాలనను డైరెక్టర్ల పరమొప్పి శిక్షి ఎన్నికలు జరుపవలెనని ప్రభుత్వంవారిని కోరుచు తీర్మానించిరి. బ్యాంకుభవనమునుమీద మీటింగులు పేయుటకునూ, బ్యాంకు వుద్యోగస్థులందరికి కరువుభత్యముల నిచ్చుటకును కూడా తీర్మానించిరి.

శ్రీ శారదా ఫోటోటైప్ ఇన్‌స్టిట్యూటు రజతోత్సవము

సర్వాపురం, జనవరి 22:

ఈ రోజున ఇన్‌స్టిట్యూటు రజతోత్సవము మధ్యాహ్నం 2 గంటలు మొదలు 6 గంటలవరకు సైలన్ బ్రాంచిస్కూలులో శ్రీ పి. నరసింహారావుపంతులు, హైస్కూలు ప్రధానోపాధ్యాయుల యగ్రాసనాధిపత్యమున జరిగెను. అధ్యక్షులు తమ ఉపన్యాసములో "కమర్షియల్ స్కూళ్లలో పైపు, షార్టుహాండులేగాక, దస్తూరి, వ్యాసరచన, స్పెల్లింగు, డిటేట్ మొదలగు వాటిలో విద్యార్థులను తర్ఫీదు చేసినచో విద్యార్థులు చాలమంది బ్యాసగుటకును, త్వరలో అభివృద్ధి పడుటకును వీలగునని చెప్పిరి.

విశాఖపట్టణం విద్యార్థి సభ

విజయనగరం, జనవరి 22:

విశాఖపట్టణంజిల్లా విద్యార్థి సంఘం తృతీయమహాసభ ఈ నెలలో విజయనగరములో శ్రీ ఎం. రాధాకృష్ణమూర్తి బి. ఏ. బి. ఎల్. గారి అధ్యక్షతన సమావేశమైనది.

కాశీ ఆంధ్రమహాసభ

కాశీ నివాసులగు ఆంధ్రులందరు పిలిచి కోతి జిల్లాబజారు సమావేశము "కాశీ ఆంధ్రమహాసభ" స్థాపించిరి. కాశికి అధ్యక్షులుగ డా॥ పి. దక్షిణామూర్తి జి. ఎస్. వి. గారును, ఉపాధ్యక్షులు డి. సుబ్రహ్మణ్యం, వల్లా సుబ్బరావుగార్లును, కార్యదర్శిగ జి. వెంకట్రావుగారును మరి ఏడ్గురు కార్యవర్గ సభ్యులును ఎన్నుకొనబడిరి.

స్వాతంత్ర్యదినోత్సవం

తీగెలు తెంపినందుకు రెండేండ్ల శిక్ష

అహ్మదాబాద్, జనవరి 28:—

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో దండులాల్ పురుషోత్తంగారికి టెలిగ్రాఫ్ తీగలు తెగగొట్టినందుకని రెండు సంవత్సరముల శిక్ష విధించారు. పురుషోత్తంగారితో కలిసి కొందరు యువకులు తీగెలు తెంపుతూ వుండగా కనిపెట్టి పోలీసులు నుపాకులు ప్రేల్చారు. పురుషోత్తంగారికి గాయాలైనవి. వారి వంటవున్న ఇతర యువకులు పరుగెత్తి జారారు.

కరాచీ

కరాచీ, జనవరి 28:—

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో ఆందోళనకు ఇద్దరు కాంగ్రెసు వలంటీర్లకు కోర్టులో 75 రూపాయలు జరిమానా విధించారు. జుల్మానా కట్టడానికి నిరాకరించి వలంటీర్లు జైలుకు వెళ్లారు.

సూరత్

సూరత్, జనవరి 28:—

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో కూఖానాక్ అను కాంగ్రెసువాడిని అరెస్టు చేశారు.

23 గుర్రపు జరిమానాలు

సాల్టా, జనవరి 28:—

స్వాతంత్ర్యదినం జరిపినందుకని 23 గుర్రపు 50 మొదలు, 100 రూపాయలవరకు జరిమానాలు, ఆరు నెలలవరకు జైలు శిక్షలు విధించబడినవి.

బాంబుకేసులో శిక్షలు

నాగపూర్, జనవరి 28:—

సయన్స కాలేజి బాంబుకేసులో ముగ్గురు ముద్దాయిలలో, ఒకరికి బి. సి. వర్మగారికి రెండేండ్ల కఠినశిక్ష విధించబడినది. మిగిలిన ఇద్దరిని విడుదల చేయబడినది. 1942 సెప్టెంబర్ 15 వ తేదీన సయన్సకాలేజి మరుగు దొడ్డిలో ఒక బాంబు కనిపించింది. దరిమిలాను దర్యాప్తు జరిగి, ఈకేసు నడిచింది.

ఏడుగురి కాంగ్రెసువాదులవిడుదల

అహ్మదాబాద్, జనవరి 28:—

సాబర్ సెంట్రలు జైలునుండి ఏడుగురు కాంగ్రెసువాదులు నేడు బేషరతుగా విడుదలైరి.

జెల్లాంజిల్లా వాసులకు 135 గురు డిటెన్యూల విడుదల

హుబ్లీ, జనవరి 28:—

బెల్లాంజిల్లావాసులు 135 గురు డిటెన్యూలను విడుదల చేయవలసిందని బొంబాయి ప్రభుత్వం ఉత్తరువు చేసింది. ఈ వరకే 62 ద్దరు విడుదలైరి.

సింధు కాంగ్రెసునాయకుని విడుదల

కరాచీ, జనవరి 28:—

సింధుశాసనసభ కాంగ్రెసుపార్టీ నాయకుడగు శ్రీ ఆర్. కె. సిధ్వాగారి విడుదలకై రాష్ట్రీయప్రభుత్వం ఉత్తరువు చేసింది.

1942 ఆగస్టునుండి శ్రీ సిధ్వా గారు నిర్బంధితులై వున్నారు.

బొగ్గు దొంగనిల్వకు ఇద్దరు వర్తకుల అరెస్టు

అహ్మదాబాద్, జనవరి 28:—

బొగ్గును దొంగనిల్వచేసినందుకని ఇద్దరు వర్తకులను పోలీసులు అరెస్టుచేసిరి.

రాట్టము చేట్టునని ఆస్పాము ప్రధాని హెచ్చరిక

షిల్లాంగ్, జనవరి 26:—

గ్రామస్థులు కనుక స్వయంపమృద్ధిగా వుండక ఉంటే స్వరాజ్యం వస్తుందనీ ప్రజలందరు రాట్నము చేపట్టి నూలుతీసి తాము బట్టలు నేసికోవలెననీ ఆస్పాము ప్రధాని, డబ్ల్యు. సాంగ్మాగారు నేడు నలువైపుల గ్రామస్థులు మాన్యమున జరిగిన సభలో విజ్ఞప్తి చేశారు. ప్రజలందరూ నేడు నలువైపుల గ్రామములలో చేరవలెననికి.

దివితాలూకా కైకులంఘము

ది 19-1-44 సాయంత్రము 3 గంటలకు కృష్ణాజిల్లా కైకులంఘ ప్రధానకార్యదర్శి ము, దివితాలూకా కైకులంఘ ఏజెంటును అగు శ్రీయుత గొట్రాపాటి వెంకటసుబ్బయ్యగారిచే నల్లపల్లి గ్రామములో బంగారులో దివితాలూకా కైకులంఘమును పునరుద్ధరింపబడినది. ఆ సమావేశమునకు సభ్యులు కైకులపక్షాన్ల, కైకులప్రముఖులు హాజరైరి. శ్రీయుత కోసూరి రత్నయ్యగారు అధ్యక్షత వహించిరి. శ్రీ వల్లభనేని కాశీవిశ్వనాథంగారు అధ్యక్షులుగా, యేలేశ్వరపు కృష్ణమూర్తి బి. ఏ., ప్రధానకార్యదర్శిగా మరి 30 మంది కార్యనిర్వాహక వర్గంగా ఎన్నుకోబడినారు.

సురాజమల్స్
వజ్రములు
నమ్మకమైన నగల వర్తకులు,
313, ఎస్ప్లనేడ్, మద్రాసు.

'శ్రీ గణపతిస్'
జ్వరహరి
చలిజ్వరము, వంతుజ్వరము (మలేరియా) పట్టువిడుపుగల సర్వజ్వరములకు, రెండు, మూడు డోసులకే తగ్గుదల్చు ఔషధరాజము. వెల: 1 ఔన్సు సీసా 1-కి రు. 1/-. వి. పి. ఛార్జీలు ప్రత్యేకము. ప్రతిపూటకి ఏడంట్లు కావలెను. వివరములకు నేడే వ్రాయండు.
డాక్టరు పూట్ల పాపయ్య,
శ్రీ గణపతి ఔషధాలయము,
జేబ్రోలు, గుంటూరుజిల్లా బ్రాంచి: చీరాల

ఆరోగ్యమందిరము
సర్వసుఖమైదానము
గవర్నరుపేట — బెజవాడ.
ఈ యుద్ధము ముగిసే వరకు ఇచ్చట మేము చికిత్సాలయము తెరచియున్నాము. డాక్టరు ఆచంట లక్ష్మీపతి, బి.ఏ., ఎం.బి.సి.యం., ఫిషగ్రత్నగారు ఇచ్చట చికిత్స చేయుదురు. రోగులు నివసించుటకు చక్కని పడుపాయములు గలవు.

ఉచితము
గాఢంగా నిద్ర పట్టుటకు
అద్భుతమైన శాస్త్రీయ పరిశోధన
మా "జెట్టన్" వాసన మాచిసచో గాఢంగా నిద్రపట్టుతుంది. రెండుగంటలవరకు మెలకువరాదు. రెండుగంటలలోపుగా మేలుకోవాలంటే "యూక్షన్"నువాసన చూపాలి. ఇది హాని చేయదు.
"జెట్టన్", "యూక్షన్" కొనువారికి అందమైన యువతుల ఆర్టుబోర్డుల పెట్టు పంపబడును. జెట్టన్ సీసా రూ. 2-15-0. యూక్షన్ రూ. 2-15-0. పోస్టేజి వేరు.
3 (2-69).
AMERICAN MAGIC HOUSE,
(A. P.) Halqa No. 22, Amritsar.

శ్రీపతీస్ ★ సమస్తగర్భాశయ వ్యాధులను అద్భుతముగా కుదిర్చి బలమొసంగును
సుధ
అత్యవసరము
బా॥ సీసా రు. 2/14/- పోస్టేజ్ ప్రత్యేకము.
శ్రీపతి ఫార్మసి, రేవల్లి.

సి ప్రా
వెక్కిటబుల్ టాయిలెట్ సబ్బు

దీని మృదువైన మరుగు, సుగంధము, ఇందులో చేరిన వస్తువులయొక్క పరిశుద్ధత దర్శనము ఎంతో మోదముగా నుంచు. సుకుమారమైన చర్మమునకు గూడ పనిచేయును.
BENGAL CHEMICAL
CALCUTTA : : BOMBAY.
ఏజెంట్లు: ఎన్. కేలాయ్ గాంధర్ & కో.
41, బదర్ స్ట్రీట్, మద్రాసు.

సౌశల్యకరణి (పుత్తూరు) తైలము.
సర్వ నొప్పులకు, వరిచాలములకు, ఎముకలు విరిగిన ఇది దివ్యమైన పైపూతి మందు. వ్రయం రు. 1-4 సౌశల్యకరణి కిపో, పుత్తూరు, P. O. చిత్తూరుజిల్లా.
34 ఏ, గిడ్డంగివీధి, మద్రాసు.

ఆతంకనిగ్రహ
మాత్రలు
దేనికివినియోగపడునో మీకు తెలియునా?
వీర్యనష్టము, అకాలములోనే నీరసము, శరీర, మానసిక దౌర్బల్యము, నుండెదడ, ఆకలి లేకపోవుట, మంద్రకము, అజీర్ణము మున్నగు దోషముల నీమాత్రలు నిర్మూలించును.
పైన ఉదాహరించిన దోషములతో మీరు బాధపడుచున్నారా? అలాగైన యీమాత్రలు నేవించి బాధనివారణచేసుకొనుడు. ఒకసారివాడి, సంతృప్తిపొందుడు
32 మాత్రల డబ్బీ ఖరీదు రు. 1/4.
ఆతంకనిగ్రహ ఫార్మసీ,
26, బ్రాడ్వే, మదరాసు.
ఏజంట్లు:—శ్రీనివాస మెడికల్ స్టోర్సు, సాక్సు రోడ్డు, బెజవాడ. నీలం & కో, బ్రిడ్జిరోడ్డు, విశాఖపట్టణము. ఆర్. వి. సాన్, కర్నూలు, గాజులపేంద్రరము. గు

a quick remedy for FILARIA
ARSENO-TYPHOID has been successfully used since 1928 in FILARIAL FEVER, ELEPHANTOID LEG, HAND and every form of FILARIA
ARSENO TYPHOID
Particulars Free Here
CALCUTTA CLINICAL RESEARCH
CHOWRINGHEE ROAD, CALCUTTA.

ఔషధములు, హోయిల్ ఆయిల్సు, సిరాలు, స్నో వస్త్రాలకు
అన్ని రకాల గాజుసీసాలు ముఖ్యముగా తైలములకు
'పద్మ' సీసాలు
మైసూరులో తయారు కానుము.
జనరల్ ఏజన్సీస్,
61, పిల్లర్ బాబ్జీ మార్కెట్ రోడ్, బెంగుళూరు సిటీ.
Agents for:— SRI DURGA GLASS WORKS,
(Mysore State & Nizams Dominions)

బెజవాడ, ఏలూరులలో బ్రాంచీలు
మా భాగస్వామ్యపు వర్తకులు బెజవాడ, ఏలూరులలో మా కార్యాలయపు బ్రాంచీలు తెరచినట్లు ప్రకటించుటకు సంతోషించుచున్నాము. అన్ని రకాల సరకులు, ఆంధ్రదేశపు వస్త్రాలలో మా వైపు మీరులకై వ్యాపారము చేయగలము. వివరములకు:—
THE INDUSTRIAL & COMMERCIAL CORPORATION.
Share & Stock Exchangers, H. O. Masulipatam.
Branches —
Gowri Stalls, Bhavanarayana Street, Bezwada.
Upstairs: Bharat Boarding & Lodging Home, Powerpet, Ellore.

లక్ష్మీ బ్రాండు
(తిరుపతి)
భగవా అయిల్
అన్ని నొప్పులను
శీఘ్రముగ పోగొట్టును
అమరదంపతులు, P. T. Madras.

ఏషియన్ అస్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్
1943 లో పూర్తిచేసిన వ్యాపారము
రు. 1,11,39,370
ఆస్తులు
రు. 1,45,00,000
మించినవి.


జీవితము - అగ్ని - మోటారు భీమాలు
హెడ్ఆఫీసు:—
ఏషియన్ బిల్డింగ్సు, బెజవాడ యెస్టేటు,
బొంబాయి.
బ్రాంచి ఆఫీసు:—గాంధీనగర్, బెజవాడ.

స్వస్థిక్ ఆయిల్ మిల్స్, లిః (Reduced) మద్రాసు, బొంబాయి 15. సెల్సుకిపోః 21 జేకబ్ స్ట్రీట్, ఎ. 3. మద్రాసు

"నా కుమార్తె బో॥ భాషయని, 20 సం॥ముల వయస్సుగలది. గత రెండు సం॥లనుండి క్షయతో బాధపడుచుండెను. 103 డిగ్రీల జ్వరముండెడిది. మద్రాసు, త్యాగరాయనగర్, నాగేశ్వరరావురోడ్డు నందున్న కల్ప పండిట్ ఇ. శ్రీనివాసాచారిగారి **కల్పచికిత్స** పొందినవిరువాత దాదాపు గత సంవత్సరాలనుండి ఆమెకు జ్వరము రాకపోయి, ఆరోగ్యంకూడా బాగుపడింది.

(సం.) కె. ఎం. రంగయ్యచెట్టి, ప్రొప్రయిటర్,
12-10-43. అన్నూర్ భాగ్ బగవత్, అన్నూర్.

జాబులు యింగ్లీషులో వ్రాయవలెను.

శోచనీయమైన విషయము.

కోటా, తెలతెల నిర్బంధాల వల్ల దైర్యులకు, ప్రజలకు ఏంతియగ్ను ఎమల్లను Angler's Emulsion స్టాకు తక్కువకావడం శోచనీయమైన విషయం.

మార్కెటులకు సరకు సరఫరాచేయుటకు మా శాయశక్తులూ పాటుపడుతున్నామని మా ఖాతాదారులందరు తెలిసికొనగోరెదము. కాని యీ యుద్ధ పరిస్థితులవలన, ఒక్కొక్కప్పుడు సరఫరాలు చాలినంత ఉండకపోవచ్చును.

వర్తకులను నిందింపకద్దు—వారు మా సరకులతోపాటుకూడా పరిందకపడిన, 'ఏంజిలర్సు ఎమల్లన్' 'Angler's Emulsion' సరఫరాలను పొందటానికి, మానవ మాత్రులు చేయగల్గినదంతా వారుచేశారంచే, మీరు నమ్ముతారని మంచితనము. యుద్ధపరిందకముల వలన సప్లయిలు మితపరుపబడినవి.

ANGIER'S Emulsion



MICHELIN TYRES

వాటిని సక్రమంగా ఉపయోగించు కొనుటవల్ల,
యుద్ధకృషికి తోడ్పడినవారయ్యెదరు

MICHELIN TYRE (INDIA) LTD.

Distributers for South India :—
Messrs : PARRY & Co, Ltd. MADRAS.

No. 21

వారఫలాలు

దైవజ్ఞులు శ్రీ రావినూతల ఆంజనేయులు

జన 31-తేదీ మొ॥ ఫిబ్ర 6-తేదీ వరకు

[లగ్నములకును లగ్నములకు, చంద్ర (గురార) లగ్నముల ననుసరించి గ్రహింపవలెను. జన్మభుక్తుల ననుసరించి ఫలితములు మారవలెను గావ పరమప్రమాణములు కావలెను.]

గమ్యస్థితి

రవి (మకరం), కుజ, శనులు (వృషభం), బుధ, శుక్రులు (మీనస్సు), గురువు (4 నుండి కటకం), చంద్రుడు (మేష, వృషభ, మిథునములు)

ధరలు

(గ్రహబలమీక్షణముల ననుసరించి వ్రాయబడినవి. కేవలము అనుసరణీయములు కావు)

పట్టు, ప్రత్తి, (నూలు)

పట్టు నిలిచియుండును. ప్రత్తి (జారిల్లా) కొంత మార్పు 2 నుండి కలుగుటకు వీలున్నది. నూలు కొద్దివారలతో నిలిచియుండును.

వెండి - బంగారాలు

బంగారునందు స్వల్పముగనూ, వెండియందు కొంచెము హెచ్చుగనూ చలామణి యుండును. (31 కొని 3,4 లలో అమ్ముట లాభకరము)

వాటాలు

చలామణి అస్థిరముగ నుండును.

ధాన్యములు — ఆహారవస్తువులు

క్రయవిక్రయములు సమానముగ నుండుటచే ధరలు స్వల్పవారలలో నిలిచియుండును. వేరుశనగ అవిశె మొదలగు నూనెగింజలు స్వల్పలాభము పొందును.

ముహూర్తములు

8 వ తేదీ గురువారం ఉదయం గ 10-15 లకు విద్యాధ్యాపనమునకు రహితం.

లగ్నఫలాలు

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1పాదం,)

ఈ వారంలో మీ వివిధ ఉద్యమాదుల్లో 2 మొదలు 4 వరకూ ఆటంకాలుకూ, ఆర్థికంగా ఒత్తిడికీ, మనోజాడ్యమూ వీలుంటుంది. పట్టుదల చూపడంవల్ల వారాంతంలోపుగా వృత్తి వ్యాపారాదుల్లో కార్యక్రమం ముగించ కలుగుతారు. ఉత్తర ప్రత్యుత్తరాలూ, స్పెక్యులేషన్ అనుకూల ఫలితం ఇవ్వకలవు. కంట్లు చేడేవల్ల మంటగా వుంటవి. 4 ఆగ్రహం 5, 6 శుభవార్త.

వృషభం (కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈ వారంలో ముఖ్యంగా రోహిణి తృతీయ, చతుర్థ, మృగశిర ప్రథమ పాదాల వారు తమ పరిస్థితులను జాగ్రత్తతో గమనించడం అవసరం. ఒకే లగ్నంలో రెండు క్రూరగ్రహములు ఎరుగనవకే (జనన కాలవళా భుక్తుల మంచి ఫలితంవల్ల కొంత పద్దు బాటు కలిగించినా) తాత్కాలికంగా కాని, ఉత్తరోత్తరా కొలదివారాల్లో నైనా ఆరోగ్యభంగాన్ని కాని, వృత్తి వ్యాపారాల్లో గొప్ప పొరపాట్లు కాని కలిగిస్తుంది. లగ్నాధిపతి అనుకూల్యంవల్ల ప్రమాదా లేమీయుండవు. 31, 1 క్రమ. 6 దుస్వప్నం.

మిథునం (మృగశిర 3,4 పాదాలు, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈవారంలో ముఖ్యకార్యక్రమం చాలా వరకు 31 1 తేదీల్లో ముగించవలసి యుండు. 2, 3, 4 తేదీల్లో స్వల్ప ఆరోగ్యభంగానికీ, వృత్తి, వ్యాపారాదుల్లో కొంత పొరపాట్లకూ, ఆర్థికంగా కొంతఒత్తిడికీ వీలుండే సూచనలున్నవి. సప్తమంలో శుభబలం తాత్కాలికంగా సహాయపడదు. కాని త్వరలో శుభకార్యనిర్వహణాన్ని సూచిస్తుంది. ప్రయాణం సాగదు. స్పెక్యులేషన్ పద్దు 5, 6 శుభవార్త.

కర్కాటకం (పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేష)

ఈవారంలో 5 6 ల్లో కొంత ఆటంకాలకు వీలుండడంవల్ల మీవృత్తి వ్యాపారాల్లో ముఖ్యకార్యక్రమం ఆలోపుగానే ముగించ ప్రయత్నించండి. ఉద్యోగంలో అభివృద్ధి ప్రయత్నాలు అనుకూలంగా కాన్పించకలవు. ప్రయాణం 2 తర్వాత సాగదు. కోర్టు వ్యవహారాలూ, ముఖ్యవ్రాత పరిష్కారాలూ ఈవారంలోనే ముగించుకోండి 2, 3 శుభవార్త.

సింహం (మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదం)

ఈవారంలో గురుచలనం 4 5 తేదీల్లో కొంతమార్పులు సూచిస్తుంది. వక్రంవల్ల గురువు వ్యయంలో చేరినా పెద్దమార్పులు ఏమీ తాత్కాలికంగా కాన్పించవు. చదువులూ, ఆధ్యాత్మిక, ఆచారవ్యవహారాలూ వెనుకబడుతవి. ప్రయాణం 3, 4 తేదీల్లో లాభకరం. ఉత్తరప్రత్యుత్తరాలూ, మిత్రులూ, కోర్టువ్యవహారాలూ కొంత ప్రాముఖ్యం వహించవచ్చు. వారాంతంలో శుభవార్త, యత్నలాభం.

కన్య (ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈవారంలో మీ ఉభయకేంద్రాధిపతి గురువు వక్రంచేత లాభంలో ప్రవేశించడం గమనించడం అవసరం. అల్పఉద్దేశ్యాలూ, అనవసర సంకోచాలూ, అనుకున్న దానికంటా కలిగేఆటంకాలూ ఇక రావు. మీ పురోవృద్ధికి పునాదులకు మంచిఅవకాశాలు కలుగుతవి. ప్రయాణోద్యోగం లాభిస్తుంది. ప్రయాణం 31. 1 ల్లో తప్పకూడదు. వారాంతంలో శుభవార్త.

తుల (చిత్త 3, 4పాదాలు, స్వాతి,విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈవారం అష్టమంలో శనికుజుల ఎదురు ప్రయాణం ఆర్థికంగా కొంత ఒత్తిడి కలిగిస్తుంది. రవి (లాభాధిపతి) కేంద్రత్వంవల్ల పద్దుబాటుకు వీలుంటుంది. కాని రోజువారీలెక్కల్లో కొంతగమనించడం అవసరం. గురుచలనం మీ కేమీ మార్పులు ప్రస్తుతం కలిగించదు కాని త్వరలో సమాజ, సంఘాల్లో ఔన్నత్యాన్ని సూచిస్తుంది. 2,3, 4 ప్రయాణంవల్ల లాభం 4, 5 లో స్పెక్యులేషన్‌లో వృద్ధి.

వృశ్చికం (విశాఖ 4 పాదం, అనూరాధ జ్యేష్ఠ)

ఈవారంలో సప్తమంలో కుజ, శనిసంబంధం తప్ప ఇతరగ్రహబలం ప్రోత్సాహాన్ని సూచిస్తుంది. గురుచలనంవల్ల శుభకార్యాలు అనుకున్నట్లు నెరవేరుతవి. కుటుంబస్థితి ప్రోత్సాహకరంగా వుంటుంది. వ్యాపారంలో భాగస్తులతో అభిప్రాయభేదాలకు అవకాశం ఇవ్వకద్దు. ప్రయాణం, కోర్టువ్యవహారాలేలూ 4 వరకూ మంచిఫలితం ఇవ్వకలవు. వారాంతంలో స్వల్పఆరోగ్యభంగం.

ధనుస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదం.)

ఈవారంలో వృత్తివ్యాపారాల్లో, ఉద్యోగంలో కొంత పట్టుదలా, ఓర్పు చూపుడే లాభంలేదు. ఉత్తరప్రత్యుత్తరాలూ, మిత్రులూ, ఇంటిపనులూ కొంత ప్రాముఖ్య పొందకలవు. చదువూ, పరిశోధనప్రయత్నాలూ సరిగా నడవవు. ప్రయాణం వారాంతంలో లాభకరం. 3, 4 ల్లో ఆస్తిపరిష్కారాలూ, కోర్టురాజీలూ అనుకూలంగా సాగుతవి.

మకరం (ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు శ్రవణం, ధనిష్ఠ 1,2 పాదాలు)

ఈవారాన్నుండి గురువు సప్తమంలో చేరినా మీవిషయంలో గొప్ప అనుకూలం ఏమీ కలగదు. రాహుసంబంధం సప్తమంలో శుభత్వాన్ని తగ్గిస్తుంది. కాని మీకు విజ్ఞాన సంపద ఉంది. సమయజ్ఞతకుకూడా లోపం లేదు. అందువల్ల ఏమాంటి క్లిష్టపరిస్థితులను కూడా దక్కుకోకలుగుతున్నారు. ప్రయాణం, పరిష్కారాలూ వారాంతంలో లాభకరం.

కుంభం (ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వభాద్ర 1, 2, 3 పాదాలు)

ఈవారంలో గ్రహబలం మీకు సరిగా లేదు. గురువుకూడా సప్తమాన్నుండి, ఆరవ ఇంటికి వస్తాడు. ఉద్యోగాల్లో ఉండే వారికేగాని, వ్యాపారస్థులకూ స్పెక్యులేషన్‌వల్ల జీవనం జరిపేవారికి క్షుణ్ణత క్రమేణా వెనకకు నెడుతుంది. అవకాశాలు కలిగినంతవరకే మితంగా గ్రహించడం అవసరం. పట్టుదలా, సాహసమూ వదలండి. ప్రయాణం, పరిష్కారాలూ ప్రస్తుతం వద్దు.

మీనం (పూర్వభాద్ర 4 పాదం, ఉత్తరభాద్ర, రేవతి)

ప్రస్తుతం తృతీయలాభాల్లో క్రూరబలానికితోడు పంచమరాజ్యాల్లో శుభబలం మీ ఉద్యోగ వ్యాపారాది ఉద్యమాల్లో మీ మార్గాన్ని సుగమం చేస్తుంది. అవకాశాన్ని గ్రహించడం మీ తాహత్తునూ, సాహసాన్ని అనుసరించి యుంటుంది. స్పెక్యులేషన్‌లో గొప్ప అవకాశాలు మీకు కలుగుతవి. ప్రయాణం ప్రస్తుతం అనుకున్నట్లు సాగదు. 3,4 శుభవార్త. 1,2 తలనొప్పి, తిగాదా.

సోగసోక్వెల్ అన్ని సెగలకు (మండుల స్టోర్సులలో)

మాలపల్లి

(2-వ పేజీ తరువాయి)

లోకచరిత్ర పారజూస్తే సత్పథం పొందినా సత్పురుషుల రక్తస్నాతులయ్యే, రామానాయుడుకి కనపడ్డది. యిది మహాయజ్ఞం. యజ్ఞపురుషుడు యీ మహాహోమంలో తన్నొకయింధనంగా (ఖైదీగా) స్వీకరించినందుకు ఆనందపడ్డాడు. కార్మిక పంచమోద్యమాలు రెండూ వృద్ధిపొందినప్పుడే మనదేశంలో నిజమైన ప్రజాప్రభుత్వం యేర్పడుతుందని తెలుసుకొన్నాడు. తనయూస్తి నంతే నుపయోగించి, కార్మిక కళాశాలాభివనాలను కట్టించదలచుకొన్నాడు.

వెంకటదాసుని అంత్యోపదేశము

ఇక వెంకటదాసు "ఒగ్గడన" మారుపేరున సంతానుల సైన్యమును ఏర్పరచి, సంతానుల రాజ్యము సాగించి, ధర్మపద్ధతిని కొనసాగించి, గుడిపకు బలమగు గాయములు తిని, ప్రభుత్వముచేతిలో పడెను. అప్పటికాతనికి, దౌర్జన్యపద్ధతులు, లాభకారి కావని తెలిసివచ్చెను. కనకనే, తన్ను చూడవచ్చిన సంతానుని జూచి "ఇకమీద పాత పద్ధతులు ఆపి కొత్తపద్ధతు లవలంబించండి. మీరందరూ కార్మికసంఘాల సభికులుగా చేరి పనిచెయ్యండి. త్వరలో మనకు స్వరాజ్యం వస్తుంది. విద్యా, వృత్తులూ, తప్పక అభివృద్ధిబొంది, బీదలస్థితి తప్పక బాగుపడుతుందని నానమ్మకం. మీరు పార్లమెంటుకు సభికులను బంపి అక్కడ మన సంఘముయొక్క స్థితి బాగుచేయడానికి ప్రయత్నించండి. సంతానులందరూ సమాన ప్రతిపత్తి గలవారే.

కార్మికుల మేలుగోరినవారెల్ల, ప్రజాసామాన్యపు కష్టనిష్ఠూరముల తొలగించనాతురజెంది కష్టించినవారెల్ల సేంకటదాసు యొక్క, తుదిప్రకటనయందంతర్గర్భితమగు, కార్మికయోధ్యమ ధర్మసూత్రముల విజయసిద్ధాంతమందు దృఢనమ్మకము కల్గియున్నారు కనుకనే, గాంధిమహాత్ముడు, కరాచీయందు "గాంధి చనిపోయిన చానచ్చును. కాని, గాంధితత్వము జరామరణముల నెరుగదని" ప్రకటించిరి. రష్యాదేశపు కార్మికులరక్షకుడగు శ్రీ లెనినుగారు, చైనాదేశపు కార్మిక, కర్షకులను స్వాతంత్ర్యము ప్రసాదించి జీవితాసువులవీడిన శ్రీ సన్ యట్ సేనుగారు, మిగతా వేలకొలది సంఘసేవకు లిట్టి దృఢనమ్మకముననే కల్గియుండిరి"

"నాది హృదయరాజ్యం. నారాజ్యం పరించదు. నేబోయినతరువాతకూడా, అదనిలిచే వుంటుంది. జనులహృదయపీఠాలలో నాసింహాసనం నిలిపాను. నాధర్మాళు అనులలోకి రాకతప్పవు. పాలనాపద్ధతులు అవసరాన్నిబట్టి మారుతుంటవి" ఎంతటిగంభీరమగు ప్రకటన! ఎట్టిరిరుపమానమగు ధర్మవిశ్వాసము!

ఇదియ, లక్ష్మీనారాయణగారి సాంఘికతత్వము. ఇయ్యది తనంతట తాను, భారతీయ ప్రజాసామాన్యపు కష్టపరంపరలగూర్చి కరుణాధిరితమగు శ్రీలక్ష్మీనారాయణగారి హృదయము, సత్యమార్గ మన్వేషించుటలో, కన్పడిన సందేశము. శ్రీలక్ష్మీనారాయణగారికి, అటు పాశ్చాత్యదేశములందలి సాంఘికవాదము తెలియును; ఇటు మనదేశపు ప్రజల మానసికతత్వము, అవసరములు తెలియును. మధ్య గాంధిమహాత్ముని దివ్యబోధ వారి హృదయమందు పీఠము గొనియుండెను. వీరి దీర్ఘవిచారపుఫలితమే మీ, దూరదర్శకమగు, సూక్ష్మదర్శకమగు సాంఘికతత్వము. ఇయ్యదియే యీకాలపు మనదేశమునకు అవలంబనీయము. రామదాసు, సంగదాసు, జ్యోతివగైరాల ధర్మపథము ననుసరించి, వెంకటదాసుయొక్క కార్యచతురత, ఉత్సాహప్రోత్సాహపరంపరల నుపయోగించి, రామానాయుడుగారి కార్యకారితనము చేయూతగా గొని, కార్మికులకు తనునేవచేసినట్లే, "నాదిహృదయరాజ్య"మని భారతీయ సాంఘికసేవకుడు పలుకగలడు.

కాలిఫోర్నియా పరిశోధనాలయం

(3 వ పేజీ తరువాయి)

నంకితమగూరైన 'కార్ల్‌జేండ్ అండర్‌సన్' అనే విద్యార్థి 1936 లో భౌతికశాస్త్ర విషయంలో నోబిల్ బహుమతిని సంపాదించాడు. దేశమందలి గొప్పగొప్ప వ్యాపారసంస్థలు ఇక్కడనుండి నెలవడిన గ్రాడ్యుఏట్లను మహా ఆప్యాయంగా తీసుకొంటూ వుంటవి. సంయుక్తరాష్ట్రముల స్టీల్‌కంపెనీకి కెందిన యువక వైస్ ప్రెసిడెంటు వకడు కాల్‌టేకులో విద్య నభ్యసించడానికి వచ్చాడు.

మూలధన సహాయకాలు

ఫ్లెమింగ దానమిచ్చిన 50,00000 డాలర్లూ మంచి ఆరంభకమే కాని అది చాలలేదు. ఇక్కడ చదివే 750 మంది ప్రాతక విద్యార్థులూ ఉపప్రాతక విద్యార్థులూ ఇచ్చే జీతాలద్వారా పారిశ్రామికసమస్య-సంవత్సరానికి - ప్రపంచఖ్యాతి నందిన ఉత్తమ విజ్ఞాననిధుల జీతాలకూ వారి సాధనోపకరణముల ఖరీదునకూ సరిపోయేది కాదు. మంచి రమణీయమైన ప్రదేశంలో, లోపల జరిగే పరిశోధనాలకు దీటువచ్చే సుందర మందిరాలను గట్టించాలని తలపెట్టారు కాల్‌టేక్ సంస్థాపకులు. పూర్వము సంయుక్తరాష్ట్రముల నౌకావ్యాపార సంఘంలో మెంబరుగా వుండిన 'హెన్రీ రాబిన్‌సన్' 1928 లో ఒకబిందు ఏర్పాటుచేసి దానికి లాస్‌ఏంజిల్సులోని అనేకవ్యాపార ప్రముఖులనూ, ఔద్యోగికనాయకులనూ ఆహ్వానించాడు. ఈ మీటింగులోనుంచి వచ్చారు కాలిఫోర్నియా విద్యా సంస్థ సహాయక సహయోగులు- అందులో మెంబరుగా చేరడానికి ఒకభద్రపురుషుడు సాలుకు రూ 1000 డాలర్ల చొప్పున పదియేండ్లవరకూ ఈ కాల్‌టేకుకు చందా ఇవ్వడానికి అంగీకరించాడు. అందువల్ల ఈయనకు కలిగిన ప్రతిఫల మేమనగా ఉన్నత వైజ్ఞానికసమారంభాలను దలపెట్టి వాటివల్ల లాభించే విజయాలలో స్వయం ప్రేమాభిమానాలుగల కొందరు వ్యక్తుల సమాజంలో ఖాళీ మెంబరుకావడం (వేరే ఏవిధమైన పనిపాటులు లేకుండా).

100 మంది మెంబర్లతో ఆరంభమైన ఈ సమాజమం దిపుడు 160 మంది వున్నారు. వీరిలో బ్యాంకర్లూ, గొప్పగొప్ప డిపార్టుమెంటు స్టోరుల అధినాయకులు, పారిశ్రామికనేతలు, కర్మకరులూ, తైలికులు, విశ్రాంతిదీసికొనే లక్షాధికారులూ, ప్రచురణకర్తలు, డాక్టరులూ ఉన్నారు. 'ఫ్రిట్జ్ లిప్పిక్' అనే పేరుగల ఒక స్విస్ పార్వతీయ భౌతికశాస్త్రవేత్త జగద్రచనావిధానాన్నిగురించి చెబుతూ సమస్త ఘనపదార్థాలకూ ఆణవికసమాహుతులే మూలమని నిర్ణయించియున్నారు. ఉపర్యుక్త సమాజంవారీవాదమును నుత్తరుగకుండానే అందువల్ల లోపశుద్ధికి ఎంతటి లాభిమకులిగేదీ వాసనపట్టియున్నారు. హాలెండునుంచి వచ్చిన 'డా. ఫ్రిట్స్ వల్లియా, వెంట్' అనే యువకుడు గానించినజీవశాస్త్ర పరిశోధనలూ, కాలిఫోర్నియా వ్యవసాయికి ఎంతటిసంబంధమున్నదీ గనిపట్టారు. (ఉపర్యుక్త సామాజికులు). రష్యానుంచి వచ్చిన 'డా. పాల్ ఎప్ స్టేన్' వంటి భౌతికశాస్త్రవాదులు గనిపెట్టే అన్వేషణఫలితములమీద పారిశ్రామిక ప్రయోగశాలలు ఎంతగా ఆధారపడియుండేదీ గ్రహించ గలిగారు. ఉత్పాదక జీవకణాల విజ్ఞానంలో విప్లవం గలుగజేస్తున్న 'డా. మార్గన్' కనిపెట్టిన ఫలమక్షికాలను గూర్చి తెలుసు కొనగోరుతున్నారు.

సంయుక్తరాష్ట్రాలు యుద్ధంలో ప్రవేశించింది మొదలుకొని ఈసంస్థయొక్క ఉత్పత్తిపదార్థాలన్నీ గవర్నమెంటు వశముగావింపబడివున్నవి. లెక్చరర్లూ, పరిశోధకులూ గత ప్రెసిడెంటు 'మసరిక్' మిత్రుడు నూ, ప్రేస యూనివర్సిటీలో హిస్టరీ ప్రొఫెసరునూ అయిన 'న్లాస్టిమిల్. కెబాల్' 'లాస్ జ్లో జెక్‌మస్టర్' హంగరీవాసి- నూ గలరు. ఉపన్యాసకులలో ఇంచుమించుగా యుద్ధంలో దిగివున్న ప్రతిదేశాన్నుంచి వచ్చినవారూ గలరు; న్యూజీలాండునుంచి 'స్పయిరో క్రైలో పాలూస్' 'సైటోవానోసీ' 'డబ్ల్యు. హెచ్. పికరింగ్' లు; కెనడానుంచి 'విలియం బెన్నెటు మక్రో ఇంగ్లండునుంచి 'గ్రాహం ఏ. కెయింగ్ ఫిక్‌లాండులోని అబో అకాడమీనుంచి 'ఆల్ఫరీమ్స్' జర్మనీ యూనివర్సిటీనుంచి అనేకులూ, ఇండియానుంచి కొందరూ వచ్చినవారి రిచట గలరు.

చదివి ఉచితంగా వాడి చూడండి!

ప్రొఫెసర్ జేమ్సు ఎలక్ట్రోటానిక్ బెరల్సు (రిజిస్టరు)

ఉచితంగా వాడి చూడండి.

సరాల బలహీనత, గుండెదడ, తల తిరుగుట, గుండెలోపొట్లు, పక్షవాతము, పల్చని రక్తము, నడుమునొప్పి, ఆకలి లేకపోవుట, యిత్యాది చిహ్నాలేమైనా మీకు కనిపించిన ప్రొఫెసర్ జేమ్సు ఎలక్ట్రోటానిక్ బెరల్సు (రిజిస్టర్డు) ఉచితప్రాకేటిపోస్టేజికి గాను నాల్గణాల స్టాంపులుపంపి కొని 2 రోజులు వాడి దానియొక్క అద్భుతమైన గుణాన్ని గమనించండి. No C

ఆంగ్లోఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ, బొంబాయి 2.



ఆ విందు భోజనం

మీ కడుపులో బాధవల్ల చూడవలసిన అవసరంలేదు.

పండుగలలోను, శుభకార్యాలలోను, సుందరమైన పదార్థాలను తిని, కడుపులో నొప్పివల్ల ఫలం దక్కకుండా పోకుండా వుండేటందుకు శ్రద్ధతీసుకోవాలి. భోజనానంతరం కడుపులో మంట, ఉబ్బరము, విరుపట్టినట్లుండుట, యిత్యాదులు, కడుపులో చేరిన ఆహారంవల్లనే కలుగుతవి. అలా అయితే దాన్ని పుల్లపరుస్తుంది. బైసురేటెడ్ మగ్నీషియా, 'Bisurated' Magnesia ఆ ఆమ్లాన్ని పోగొట్టి, బాధను ఆపివేస్తుంది.

మొట్టమొదట ఒక బైసురేటెడ్ మగ్నీషియా 'Bisurated' Magnesia మార్కు తేళ్ళ బిళ్లలపిపా నోళదానిని యింట్లో వుంచుకోవడం మంచిది. కిమిష్టులందరివద్దను, దొరలను.

బైసురేటెడ్ మెగ్నీషియా

నెం. 816. V.

ఫ్యాన్సీ లివర్ రిస్టు వాచి రూ. 15

మరియైన టైమువుతుంది, 10 సం॥రాల గ్యారంటీ క్రోమియంకేసు రూ. 15/- శ్రేష్ఠమైనది. రూ.16/- 15 సం॥రాల గ్యారంటీ గల రోల్డుగోల్డు స్టైలిష్, 6 జాయింట్లు గలది రు. 18/- స్త్రీల మోడల్ రు. 19-8/ డైమాండ్సులతో పేరు రు.29/- శ్రేష్ఠమైనది. రు. 35 పోస్టేజి 0-12-0. కంగారడియూరాలు ఒకేసారి కొనవలెనో పోస్టేజి ఉచితం. ఒక భూతగ్రాహి లమాంకాపు, ఒక ఫౌంటెన్ పెన్, ప్రతి ఆర్డరుతో ఉచితం. ఇన్లేండులో త్రాయుము.

JUBILEE WATCH CO.
Post Box No. 12213. Calcutta. (A. P.)

ప్రేమ లేఖలు

(మూడు భాగములు)

ఇందులో గగుర్పాటుగలిగించు 24 ప్రేమ లేఖలు తలవు. తప్పక చదువవగినవి. ఖరీదు రు 3/-లు. ఒకనెలవరకు తగ్గింపు ధర పోస్టేజిరూ రు 2/- లు.

ఉచితము: దీనితోపాటు, మంచి అందకత్తెల ఫోటోలెట్టు ఒకటి ఉచితముగా పంపబడును. 4(2-69)

KARTAR SINGH ATISH,
2, Lal Chawk, Lahore.

బిస్తూ యొందువల్ల నిలిచిపోయినా "రుతుప్రవర్తిని" ఒక్కదినములో చక్కదనిచి, ఋతుస్రావమును యథాప్రకారం చక్కవరచును. ఖరీదు రు 2/8 పోస్టేజి అ.12. "గర్భనిరోధ" "వర్ధన" శాస్త్రమునకు రు 3 వాత్కాలికం రు 1-8. పోస్టేజి అ.12.

Kaviraj R. CHAKRAVORTY, (A. P. M.)
24, Debendra Ghose Road. Calcutta.

క్రాప్రో ఉపయోగించి అన్ని దగ్గులను నివారించుకొనుడి

40 మాత్రలపెట్టె 1-2-0
శెంపిల్ ప్యాకెట్ 0-1-0

నిర్భయముగా వాడవచ్చును

స్టాకిస్టు, మలేకెమికో బెజవాడ. మద్రాస్ అరుణాచలాచారివీధి త్రివికేక్.

ఆంధ్రపత్రిక

తారణ ఉగాది సంచిక

ఎప్పటివలెనే తారణసంవత్సరమునకు సంవత్సరాది సంచికను సర్వాంగసుందరముగా ప్రకటింపబోవుచున్నాము. సారస్వతాది వివిధ విషయములను గురించి, ఆంధ్రుల సర్వతోముఖమైన ప్రతిభనుచాటుచు వ్రాసిన చక్కనివ్యాసములను, చిత్రములను, ఆంధ్రదేశమునందలి ప్రకృతిసౌభాగ్యమును, చారిత్రకవిశేషములను, క్షేత్రసంపదనుచూపగలిగిన అపూర్వములైన ఛాయాచిత్రములను పంపిమాకు తోడ్పడవలయునని

వ్యాసకర్తలకును,
చిత్రకారులకును
ఇది మా విన్నపము

సంపాదకుడు, ఆంధ్రపత్రిక.

బియ్యం, పిండి మిల్లు యజమానులకు!
యెమెరీ వాడుకదారులందరికి
"అలిరాక్సు" సింతెటిక్ యెమెరీ
"అలిరాక్సు" సరియైన యెమెరీ

తయారుచేయువారు:—E. K. Dickins, Shevaroy Bauxite Mines, Yercaud P.O.

ఇది మొదటి తరగతి యిండియన్ ప్రొడక్టు. బజేకములనుండి దినమతి చేయబడుచున్న ఉత్తమతరగతి యెమెరీకంటె శ్రేష్ఠమయినదిగా కాపున్నను, దానితో సమానమయినదిగ పరిగణింపబడినది. ఇతర యే యిమిటేషన్ యెమెరీకన్నను మిక్కిలి మేలైనది.

"అలిరాక్సు" ఇండియాగవర్నమెంటు సప్లయి డిపార్టుమెంటువారిచే ఆమోదింపబడినది. సదరు డిపార్టుమెంటుకును, ఇండియన్ రైల్వేలకును సైయూనిరాశాలవారికిని సప్లయి చేయబడుచున్నది ఇతర వివరములకు:

M/s. GORDON, WOODROFFE & CO., (MADRAS) Ltd.
P. B. No. 42, : : MADRAS.

Edited Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madras